# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

బుధవారం 18, మార్చి 2026 | 16 పేజీలు






విద్యుత్ కాంతుల్లో భద్రాద్రి శోభ

# దేదీప్యమానంగా.. భద్రగిరి క్షేత్రం

## శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు సన్నాహాలు

- భక్తులతో కళకళలాడుతున్న భద్రాచలం
- సమన్వయంతో ఉత్సవాలు విజయవంతం చేయాలి
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఉండకూడదు
- భద్రత, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి కేంద్రికరించాలి
- జిల్లా కలెక్టర్ అంకిత్

వెలుగులతో నిండిన భద్రాద్రి రూపాన్ని చూసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ముఖ్యంగా భద్రాచలం-సారపాక గోదావరి వంతెన మీదుగా వస్తున్న వాహనదారులకు భద్రగిరి క్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో మెరిసిపోతూ దర్శనమివ్వడంతో,"జై శ్రీరామ్" నామస్మరణతో భక్తులు పరవశించిపోతున్నారు.



భద్రాచలం, ప్రభాతవార్త : వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు భద్రాద్రి సిద్ధమవుతోంది. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాల సందర్భంగా భద్రగిరి క్షేత్రాన్ని విద్యుత్ కాంతులతో అద్భుతంగా అలంకరించారు. మంగళవారం సాయంత్రం వెలిగించిన దీపాల కాంతులతో దేవాలయం మరింత దివ్యంగా మెరిసిపోతోంది.

2వ పేజీలో...



---

- పట్టాదారుకు తెలియకుండానే హక్కులు దోచేశారు
- మ్యుటేషన్లో గందరగోళం
- ఇద్దరికీ ఒకే ఖాతా నెంబర్..ఒకే పాస్‌బుక్ నెంబర్
- ఇదెలా సాధ్యమైందో ప్రభుత్వం చెప్పాలి
- ఆకినేపల్లిలో హద్దులు దాటిన అవినీతి
- విచక్షణ మరచి లంచాలుదండుకున్నారు
- రూ.10కోట్ల విలువైన ఏజన్సీ భూములకు మంగళం
- తక్షణం ఆ ఆర్ఓఆర్ రద్దుచేయాలంటూ బాధితుల ఆందోళన
- కలెక్టర్ ఆర్డర్లు బుట్టదాఖలు
- హైకోర్టుకి చేరబోతున్న వివాదం



అశ్వారావుపేట, ప్రభాతవార్త

దమ్మపేట రెవెన్యూ అవినీతి భాగోతాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. పాపం పండిందో ఏమోగానీ..ఇదివరకెప్పుడో సాగించిన అంతులేని అవినీతి వ్యవహారాలు ఆధారాలతో సహా ఈరోజున వెలుగులోకి రావడం నిజంగా ఆహ్వానించదగ్గ పర్యవసానమనే బావన ఇక్కడి సన్నచిన్నకారు రైతుల్నుంచి బాగా వ్యక్తమవుతున్నది. ఎందుకంటే 1/70 లో గిరిజనేతరుల పట్టాదారు పాస్‌పుస్తకాల హక్కులు ఖచ్చితంగా అనివార్యం. వీళ్ళూ అందరిలా బతకాలి. ఐతే ఈ మండల తహశీల్దార్ కార్యాలయంలో పేట్రేగిపోతున్న అవినీతిలో సామాన్యులకు స్థానం లేకపోవడం బాధాకరం.

### దమ్మపేటలో రూ.కోట్ల రెవెన్యూ రికార్డ్..

# ట్యాంపరింగ్

## తన హద్దులు మీరిన ఆ మహిళా తహశీల్దార్ ఎవరు ?

ప్రభాతవార్త దీనికి సంబంధించిన వరుస కథనాలను అందిస్తున్నప్పుడు కొందరు ఈ విధంగా మాట్లాడతారు.
"ఏంటండీ ఏజన్సీలో గిరిజనేతర రైతులు బతికే పనిలేదా" ఇదీ వీరి ప్రశ్న. ఎందుకు బతకొద్దు బతకాలి. కానీ డబ్బున్న వారికీ.,బడా భూస్వాములకు మాత్రమే అక్రమంగా పనులు జరుగుతున్నప్పుడు..పేదవాడికి కనీస స్థానం లేనప్పుడు ఇదే గిరిజనేతర రైతుల్నించి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతున్నది. మేం కేవలం ఇలాంటి సామాన్య గిరిజనేతర రైతులకు కూడా మరి దొడ్డిదారిన పట్టాదారు పాస్‌పుస్తకాలు ఎందుకివ్వరనే నిలదీస్తూ పరాకాష్ఠకు చేరిన ఓ అవినీతి కథని ప్రజలముందుంచుతున్నాం.

**బరితెగించిన తహశీల్దార్ !**

2వ పేజీలో...

---

# మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

- ఎండలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న రేషన్ డీలర్లు
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7,94,607 రేషన్ కార్డులు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త
దేశంలో రేషన్ సరఫరాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది . రానున్న నెలల్లో మండే ఎండలను దృష్టిలో ఉంచుకొని



2వ పేజీలో...

---

# ఐడిఓసిలో కొత్త పోస్ట్..?

### సెక్యూరిటీ గార్డులుగా శునకాలు!

### కలెక్టరేట్లో గ్రామ సింహాల స్వైర విహారం

కొత్తగూడెం, ప్రభాతవార్త
ఏంటి కలెక్టరేట్‌లో కొత్త పోస్ట్ అంటున్నారు.. ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా.. ఎవరికీ తెలియ కుండా పోస్ట్ ఏర్పాటు చేశారా.. అని ఆలోచిస్తున్నారా... ఐతే ఇది చదవండి... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఐడిఓసి ప్రాంగణంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.



2వ పేజీలో...

---

# అందరూ పని దొంగలే..

- సర్టిఫికెట్ల కోసం వెళితే కొత్త సాకులు
- డిజిటల్‌కి రెన్యువల్ చేసుకోవడంలో బద్ధకం
- డిపిఓ కార్యాలయంలో కూడా నిర్లక్ష్యమే
- సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- జిల్లా కలెక్టర్ అయినా ప్రత్యేక చొరవ చూపాలి.!

కొత్తగూడెం, ప్రభాతవార్త :
జిల్లా పంచాయతీరాజ్ శాఖలో అడుగడుగునా నిర్లక్ష్యమ్లే కనబడుతోంది. ఎవరికివారు పని నుండి తప్పించుకునేందుకు కొత్త సాకులు వెతుకుతున్నారు. పంచాయతీ



6వ పేజీలో...

## దేదీప్యమానంగా భద్రగిరి క్షేత్రం

### మొదటి పేజీ తరువాయి..

ఇదిలా ఉండగా, శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా నూతన కలెక్టర్ అంకిత్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐటిడిఎ పీఓ రాహుల్, అదనపు కలెక్టర్లు, దేవస్థానం ఈఓ దామోదర్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

**సమన్వయంతో ఉత్సవాలు విజయవంతం చేయాలి**

సమావేశంలో కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, శ్రీరామనవమి ఉత్సవాలు జిల్లా ప్రతిష్ఠకు ప్రతిబింబంగా నిలిచేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.

ఆలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రధాన రహదారులు మరియు ఆలయ మార్గాల్లో పిచ్చి మొక్కలను తొలగించడం, భక్తుల రాకపోకలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సౌకర్యం, అన్నదాన కేంద్రాల్లో నాణ్యతపై ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణఉండాలని తెలిపారు.

**భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

ఉత్సవాల సమయంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఏరియా ఆసుపత్రిలో 30 పడకలను సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. దర్శన లైన్ల వద్ద ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని, అత్యవసర పరిస్థితుల కోసం అదనపు అంబులెన్స్ వాహనాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రవాణా శాఖ ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర ప్రణాళిక రూపొం దించాలని, ఆర్టీసీ అదనపు బస్సులు నడపాలని సూచించారు.

విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా కల్పించడంతో పాటు అవసరమైన జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుజిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ఉత్సవాల సమయంలో భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. తలంబ్రాల కార్యక్రమం సందర్భంగా భక్తుల రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెక్టార్ వారీగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. పంచాయతీ అధికారులు అనుమతులు లేని ఫ్లెక్సీలను తొలగించాలని, ఉత్సవాల సమయంలో శాంతిభద్రతల దృష్ట్యా మద్యం దుకాణాలు మూసివేయాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి భక్తులకు సురక్షిత, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం అధికారులు మిథిలా స్టేడియం మరియు మాడవీధుల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.

## దమ్మపేటలో రూ.కోట్ల రెవెన్యూ రికార్డ్ ట్యాంపరింగ్

### మొదటి పేజీ తరువాయి..

గతంలో ఇక్కడ పనిచేసిన ఓ మహిళా తహశీల్దార్ బరితెగించి మరీ రికార్డ్ ట్యాంపరింగ్‌కు పాల్పడినట్లు ప్రభాతవార్తకు పక్కా ఆధారాలు చిక్కాయి. అకినేపల్లి లోని ఓ ఒరిజినల్ పట్టాదారు కుటుంబం ఆమె అవినీతికి నిలువునా బలై రోధిస్తున్నది. తమ కడుపుమీద కొట్టిన ఆ అధికారిణిపై శాపనార్థాలు పెడుతున్నది. ఈ రెవెన్యూ పరిధిలో ఆ కుటుంబానికి 10ఎకరాలకు పైగా సాగుభూమి ఉన్నది. వారికిది తరతరాలుగా సంక్రమించి నట్టిది. దీన్ని వీళ్ళు బయటి వారికెవరికో కవులు కిచ్చిన క్రమంలో ఆ కవులు దారులే భూమ్మీద సేద్యం చేస్తూ తమకు ఆ కవులు బాపతు డబ్బులు ఇస్తున్నారని..కాగా 05.04.208 తేదీన దమ్మపేట తహశీల్దార్ కార్యాలయంలో.. తమ పేరుతో ఉన్న పట్టా మటుమాయమైపోయి ఇతరుల పేరిట పట్టాదార్‌పాస్‌పుస్తకం జారీ అయిపోయిందని బాధిత కుటుంబం లబోదిబోమంటున్నది. 05.04.2018 తేదీన తమపేర్లను తీసేయగా., 08.06.2018 దాకా రెండునెల్లపాటు తమపేర్లే వన్‌బి లో కొనసాగడం ఒక ఎత్తయితే., తమకు రెవెన్యూ రికార్డులో పూర్వనుంచీ ఉన్న ఖాతానెంబర్., అలానే పాస్‌బుక్ నెంబర్.. ఇదే సేమ్ నెంబర్లను అక్రమంగా చొరబడ్డ వారికి కూడా కేటాయిండం తమను ఆశ్చర్యానికి గురిచేస్తున్నదని వారు ప్రభాతవార్తకు వివరించారు. నిజానికి ఒకరి పేరు మరొకరికి మారేప్పుడు అమ్మినవారు విధిగా తహశీల్దార్ కార్యాలయానికి ప్రత్యక్షంగా హాజరు కావాల్సి ఉంటుందని., అలాంటిది కనీసం తమ కాన్సెంట్ అవసరం లేకుండానే తమపేరుతో ఉన్న ఖరీదైన సాగు భూమికి సంబంధించిన యాజమాన్య హక్కులు వేరెవరికో ఎలా బదలాయింప బడతాయో చెప్పాలని బాధితులు నిలదీస్తున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఓ మహిళా తహశీల్దార్ ఈ అవినీతికి పాల్పడ్డారని, 1/70 సవరణ అమలులో ఉన్నప్పుడు ఆమె చట్టాన్ని ఎలా ధిక్కరిస్తారని, ఆమెకు పెద్దఎత్తున లంచాలు ముట్టకపోతే ఈ పనులెలా చేస్తారని ప్రశ్నించారు. తాము దీనిపై పెద్దఎత్తున పోరాటం చేస్తున్నామని, ఆ దొంగ పాస్‌బుక్ రద్దుకు అవసరమైతే ఎంతదూరమైనా వెళతామన్నారు. కాగా అవతలి వ్యక్తుల వాదన కూడా వినేందుకు ప్రభాతవార్త ప్రయత్నిస్తే వారి చిరునామా దొరకలేదు. ఇలాంటి విషయాల్లో రెండువైపుల వాదనలనూ పాఠకులకు వినిపించడం మావిధి. ఐతే ఈ వార్తని చూసిన తర్వాత ఎవరైనా స్పందిస్తే వారి సమస్యని కూడా ప్రచురించడం జరుగుతుంది. ఇదే అంశానికి సంబంధించి మరిన్ని లోతైన కథనాలను అందిస్తాం. ఈ విషయంలోని బాధితులకు కొందరు భరోసా ఇస్తే ఇదే మోజెలోని పాతిక ఎకరాల పోరాటాన్ని ఉపసంహరించుకోగా.. రాష్ట్రంలో దమ్మపేట అక్రమాలు మార్మోగుతున్న పరిస్థితుల్లో తిరిగి దీనిపైనా ఎల్‌టిఆర్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నట్లు ధృవపడని వార్తల ద్వారా తెలుస్తున్నది.

## మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

### మొదటి పేజీ తరువాయి..

మూడు నెలల రేషన్ సరుకులను ఒకేసారి ప్రజలకు సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు స్వాగతించాయి. కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఏప్రిల్,మే,జూన్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఏప్రిల్ నెలలోనే కార్డు దారులకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు అన్ని జిల్లాల పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రెండు రోజుల క్రితం ఆ శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారులు సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డుదారులకు వచ్చే నెలలో మూడు నెలలకు సంబంధించిన బియ్యం, పంచదారను అందించడానికి నిర్ణయించారు. అధికారుల ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ నుండి రేషన్ షాపులకు మూడు నెలలకు సంబంధించిన బియ్యం సరఫరా ప్రారంభించనున్నారు. అధికారుల ఆదేశాలతో బియ్యం పంపిణీకి సంబంధించిన నిల్వలను ఏర్పాటు చేసుకొనే పనిలో ఆ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. అయితే రేషన్ డీలర్లు తమ సమస్యలను పరిష్కరించకపోతే మూడు నెలల బియ్యాన్ని ప్రజలకు సరఫరా చేయలేమని, తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయకుడు రాజు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మంగళవారం పౌరసరఫరాల శాఖ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. గత ఏడాది కూడా వానలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకు సంబంధించి ఒకేసారి బియ్యాన్ని కార్డు దారులకు అందజేసింది. అయితే ఆ సమయంలో రేషన్ డీలర్లు కార్డుదారుల నుండి అనేక సమస్యలను ఎదుర్కొన్నారు.ఏప్రిల్ నెల మొత్తం బియ్యం సరఫరా ఉంటుంది కనుక కార్డుదారులు ఎలాంటి ఆందోళనలు చెందకుండా బియ్యం తీసుకు వెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్లు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం జరిగింది. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్న నేపథ్యంలో కార్డుదారుల నుండి రేషన్ డీలర్లు ఇబ్బందులను, సాంకేతిక సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఉన్నది...

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7,94,607 మంది కార్డుదారులకు బియ్యం పంపిణీ....**

అవిభక్త ఖమ్మం జిల్లాలో మొత్తం రేషన్ దుకాణాలు 1191 కాగా వాటి పరిధిలో మొత్తం రేషన్ కార్డులు 7,94,607 ఉన్నవి. వీరందరికీ ప్రతినెల రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుంది. కాగా వచ్చే నెలలో మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం, పంచదారను ఒకేసారి అందించనుంది. ఖమ్మం జిల్లాలో 748 రేషన్ దుకాణాలు ఉండగా 4,69,862 రేషన్ కార్డులు ఉన్నవి.వీటిలో ఆహార భద్రత కార్డులు 4,42,672 కాగా వీటిలో 12,56,490 మందిఉండగా వారందరికీ ప్రతినెల 6 కేజీల బియ్యం చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది. అదేవిధంగా అంత్యోదయ అన్న యోజన కార్డులు 27,190 ఉండగా వీటి పరిధిలో 71,905 మంది సభ్యులు ఉన్నారు. వీరికి అయితే సభ్యుల పరంగా కాకుండా కార్డుల ప్రకారం ప్రతి కార్డుకి 35 కేజీల బియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తుంది.ఈ మొత్తం కార్డుల పరిధిలో ఇప్పటివరకు ప్రతి నెల 8,490 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వం నిరుపేదలకు ఉచితంగా అందిస్తుంది. అయితే రానున్న మూడు నెలలకు బియ్యం ఉచితంగా అందిస్తున్న నేపథ్యంలో ఒక్కొక్క సభ్యుడికి 18 కేజీల చొప్పున బియ్యాన్ని అందించనున్నారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆహార భద్రత కార్డులు 3, 03, 643 ఉండగా వీటి పరిధిలో 8,96,190 మంది సభ్యులు ఉన్నారు అదేవిధంగా కార్డులు 21,102 ఉండగా వీటి పరిధిలో 62,744 మంది సభ్యులు ఉన్నారు.ఈ కార్డుదారులందరికీ ప్రతినెల 35 కేజీల బియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది . వీరికి రానున్న మూడు నెలలకు గాను 105 కేజీల చొప్పున ఒక్కొక్క కార్డుకి బియ్యాన్ని సరఫరా చేయనున్నారు.

**సమస్యలను పరిష్కరిస్తేనే బియ్యం పంపిణీ**

తమ సమస్యలను పరిష్కరించకపోతే మూడు నెలల బియ్యాన్ని పంపిణీ చేయలేమని రేషన్ డీలర్లు ప్రభుత్వానికి వినతి పత్రాన్ని అందజేశారు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వినతిపత్రంలో సమస్యలను ఈ విధంగా ఏకరువు పెట్టారు 1,సాంకేతిక సమస్యలు రాకుండా అధికారులు ఏర్పాటు చేయాలి. 2,ఎంఎల్ఎస్ పాయింట్లలో గత ఏడాది పంపిణీ చేసిన విధంగా బయోమెట్రిక్ లేకుండా డీలర్లకు బియ్యం, ఇతర సరుకులు పంపిణీ చేయాలి.3, రేషన్ దుకాణాలలో ఏర్పాటుచేసిన ఈపాస్ మిషన్ కు వెయిట్‌మెంట్ లింక్ తొలగించాలి. 4,పోర్టబులిటీ ఆప్షన్ ను నిరంతరాయంగా ఉండాలి. 5,స్టేజి వన్ లారీ తో దుకాణాలకు బియ్యం చేరే విధంగా ఒక నెల సడలింపు ఇవ్వాలి.6, ఎంఎల్ఎస్ పాయింట్ల్లు బియ్యం బస్తాలను తూకాలు వేసి డీలర్లకు సరఫరా చేయాలి.7, మూడు నెలల పంపిణీ కారణంగా రేషన్ డీలర్లకు ఎక్కువ ఖర్చులు ఉంటాయని హ మాలి,లేబర్, ఇతరత్రా ఖర్చులు ఉంటాయి కనుక ఫిబ్రవరి,మార్చి నెల కమిషన్ ను ఈ నెలలోనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఐడిఓసిలో కొత్త పోస్ట్..?

### మొదటి పేజీ తరువాయి..

వీటిని చూసిన వారంతా కలెక్టరేట్లో వీధి కుక్కల కోసం ఏదైనా కొత్త పోస్టు ఏర్పాటు చేశారా... కలెక్టరేట్ లో సెక్యూరిటీ కోసం వీధి కుక్కలను ఏర్పాటు చేశారా.. అంటూ చర్చించుకుంటున్నారు. అయితే ప్రతిరోజు కలెక్టరేట్ కార్యాలయాల ఆవరణలోని వీధి కుక్కలు అక్కడే ఉండి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి ఆటంకంగా మారుతున్నాయి. దీంతో పాటు ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ కు వచ్చే వారికి కూడా ఇబ్బందికరంగా మారాయి. కలెక్టరేట్కొచ్చే వారికోసం ఏర్పాటు చేసిన తాగునీటి వద్ద కుక్కలు కూర్చోవడంతో ఎవరు కూడా ఆ నీటిని తాగేందుకు ఇష్టపడడం లేదు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలోనే ఇలాంటి దౌర్భాగ్యపు పరిస్థితులు నెలకొనడం సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోంది.

**సెక్యూరిటీ గార్డులుగా శునకాలు...!!**

సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు అక్కడికి వచ్చిన ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. కొన్నిచోట్ల కుక్కలు పరస్పరం గొడవపడుతూ ఒక్కసారిగా ప్రజలపైకి దూసుకొచ్చే పరిస్థితులు కనిపించడంతో ప్రజలు అక్కడ నిలబడటానికే భయపడాల్సి వచ్చింది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.అంతేకాకుండా ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ దగ్గర ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకులు, నీటి కూలర్లు ఉన్న ప్రదేశాల వద్ద కూడా వీధి కుక్కలు అక్కడ ఉన్న మంచినీటిని సౌకర్యాలను నాకుతూ,తాకుతూ తిరుగుతుండటం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ప్రజలు తాగేందుకు ఉంచిన నీటి వద్ద కుక్కలు తిరగడం కోలుకోలేని ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని పలువురు పేర్కొంటున్నారు.ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చే కలెక్టరేట్ వంటి ముఖ్య ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలోనే వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతుండటం ప్రజల ప్రాణ భద్రతకు ముప్పుగా మారింది.గతంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కల దాడులతో చిన్నారులు, మహిళలు తీవ్రంగా గాయపడిన ఘటనలు జరిగిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఇక్కడి అధికారులు సమస్యను పట్టించుకోకపోవడం బాధ్యతారాహిత్యంగా ఉందని ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు స్పందించి కుక్కలు స్వైరవిహారం చేయకుండా చూడాలని కోరుతున్నారు. అయితే ఈ విషయమై కలెక్టరేట్ ఏఓ ని వివరణ కోరేందుకు ఫోన్ చేయగా.. ఎలాంటి స్పందన లేదు...

## తల్లిని చేరదీసి...

### మైనర్ కూతురుపై కన్నేసి..

### జరిగిన అన్యాయంపై పోలీసులకు తల్లి కూతురు ఫిర్యాదు

### ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**మధిర మార్చి17 ప్రభాతవార్త**

భర్త నిరాదరణకు గురైన మహిళను ఆమె పిల్లలను చేరదీసి తల్లి లేని సమయంలో కూతురుపై బలాత్కారానికి పాల్పడినట్లు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మధిర పట్టణ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మధిర పట్టణానికి చెందిన మహిళకు వివాహమై ఇరువురు ఆడపిల్లలున్నారు. భర్త నిరాదరణతో కుటుంబ జీవనం కోసం హోటల్లో పని చేసుకుంటున్న వీరిని మధిర మండలం దేశినేనిపాలెం గ్రామానికి చెందిన తంబర్తి బాలకృష్ణ (33) అను వ్యక్తి వీరికి ఉపాధి కల్పిస్తానని తీసుకువచ్చి తనకు పెళ్లి కాలేదని నమ్మించి ఆమెతో పాటు పిల్లలను తన పిల్లలుగా చూసుకుంటానని నమ్మబలికి సహజీవనం సాగిస్తున్నారు. ఇటీవల కొద్ది రోజుల క్రితం సదరు మహిళ పెద్ద కూతురు (13) ఒక్కతే ఇంట్లో ఉన్న సమయంలో ఇంటికి వెళ్లి తలుపులు వేసి అమ్మాయితో అసభ్యంగా వ్యవహరించాడు. దీంతో బాలిక కేకలు వేయడంతో బాలకృష్ణ అక్కడినుండి వెళ్ళిపోయాడు. ఈ విషయం తల్లికి చెప్పడంతో ఆమె బాలకృష్ణను నిలదీయడంతో ముఖం చాటేసిన బాలకృష్ణ ఆ మహిళతో పాటు పిల్లల పట్ల అనుచితంగా వ్యవహరిస్తూ చిత్రహింసలకు గురి చేస్తున్నాడు. ఈ విషయాన్ని స్థానిక పెద్దలకు వివరించి న్యాయం చేయాలని కోరడం జరిగిందని, ఐనప్పటికీ తనకు న్యాయం జరగకపోగా, తన పట్ల తన పిల్లల పట్ల తప్పుడు ప్రచారం చేస్తూ నిందలతో అవమానకరంగా చూస్తున్న విషయమై మంగళవారం ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు నిందితునిపై ఫోక్సో చట్టం తో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ దోమల రమేష్ తెలిపారు.

# కొఠారి కమిషన్ నివేదిక ప్రకారం విద్యకు 30 శాతం నిధులు కేటాయించాలి

**బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు డిమాండ్**

*నేలకొండపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:*
ఈ నెల 20వ తేదీన అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో కొఠారి కమిషన్ నివేదిక ప్రకారం విద్యకు 30 శాతం నిధులు కేటాయించాలని నేలకొండపల్లి మండల బీఎస్పీ ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. అధికారం లోకి వస్తే విద్యారంగంలో మార్పులు తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో ఏడు శాతం మాత్రమే నిధులు కేటాయించిందని అవి కూడా పూర్తి స్థాయిలో విడుదల చేయలేదని అన్నారు. విద్య సమాజాభివృద్ధికి దోహదపడినా తగిన నిధులు కేటాయించడంలో ప్రభుత్వాలు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్న ప్రతి కార్యక్రమంలో పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తామని ప్రగల్బాలు పలుకుతున్నారనీ, కాని క్షేత్రస్థాయిలో సరైన మౌలిక వసతులు లేక ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుంటే తమని ప్రశ్నించటం ప్రారంభిస్తారని తద్వారా తమ ఉనికిని కోల్పోవాల్సి వస్తుందని నాయకులు విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రతి మండలానికి కనీసం ఐదు తెలంగాణ పబ్లిక్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని చెప్పారు. టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఏడాదిలో రెండు లక్షలు ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.




# రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

*కూసుమంచి, మార్చి 17 (ప్రభాతవార్త) :*
రైతులు వ్యవసాయంలో యాజమాన్యపద్ధతులు పాటించాలని మండల ఏవో రామడుగు వాణి రైతులకు సూచించారు. మంగళవారం కూసుమంచి రైతువేదికనందు నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా పాలేరు క్లస్టర్ లోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ



అధికారి రామడుగు వాణి , రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి శరత్ బాబు, పాలేరు డివిజన్ ఉద్యానవన అధికారి అపర్ణ, కూసుమంచి డివిజన్ టెక్నికల్ ఏవో అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులకు ఘనజీవామృతం ద్రవజీవామృతం నీమాస్త్రం దశపర్ణిక వంటి కషాయాలను ఎలా తయారు చేయాలో వివరించడం జరిగింది. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయం కిట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జానీ బాబా, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

# అక్బర్‌ను పరామర్శించిన సిపిఎం నాయకులు

*తల్లాడ, మార్చి 17, ప్రభాతవార్త*
సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు షేక్ అక్బర్ అనారోగ్యంతో బాధపడుతుండగా మంగళవారం మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలోని ఆయన నివాసంలో సిపిఎం నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడినడ, అయినాల రామలింగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, ఇందూజా, సత్యమూర్తి, పోట్రు బాబు తదితరులున్నారు.



# సత్యనారాయణ మరణం వ్యవసాయ రంగానికి తీరనిలోటు

*తల్లాడ, మార్చి 17, ప్రభాతవార్త*
మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో గుండెపోటుతో మృతిచెందిన రిటైర్డ్ ఎంఈఓ మోరంపూడి సత్యనారాయణ మృతదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మాచర్ల భారతి నివాళులర్పించారు. జనవిజ్ఞాన వేదికలను బలోపేతం చేయడంతో సత్యనారాయణ చేసిన కృషిని వారు కొనియాడారు. వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వేణుగోపాల్‌రావు సహకారంతో నూతన వ్యవసాయ క్షేత్రంలో నూతన వంగడాలు తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి ఝాన్సీ, పారుపల్లి దేవేందర్, కళ్యాణపు కృష్ణయ్య, మండలకార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, కొమ్మినేని ఆదినారాయణ, ఇందోజు సత్యమూర్తి బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు.



# ఇ బయ్యారం వద్ద రోడ్డు ప్రమాదం. యువకుడు మృతి

*పినపాక,ప్రభాత వార్త,మార్చ్ 17.*
ఆటో లారీ ఢీకోని యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. ఇ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు నుండి ఇ బయ్యారం వైపు వస్తున్న లారీ, ఇ బయ్యారం నుంచి ఇ బయ్యారం క్రాస్ రోడ్ వైపు వెళ్తున్న ఆటో ఎదురుదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటో లో ఉన్న ఎల్చిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సంజయ్‌కు (17) తీవ్ర గాయాలు అయ్యి మృతి చెందాడు. మృతుని తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సురేష్ తెలిపారు.

# భూదాన్ భూముల ఆక్రమాణదారులపై కేసులు నమోదు ఖమ్మం

*అర్బన్,మార్చి17(ప్రభాత వార్త )*
ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్, ప్రభుత్వ భూములపై అక్రమ వ్యాపారాల కు, ఆక్రమణలకు పాల్పడిన వారి పై ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ నందు కేసులు నమోదు చేశామని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ తెలిపారు. అదే విధముగా ఖమ్మం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ల లోను కేసులు నమోదు చేశారని అట్టి కేసు లోని ముద్దాయిలను కొందరిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండుకు తరలించామని తెలిపారు. నేరాలలో పాల్గొనిన ముద్దాయి లు గ్యాంగ్‌గా ఏర్పడి, వారు ఒపీడీఆర్ సభ్యులము అని వెలుగు మట్ల భూదాన్ భూములను అమ్మకానికి చూపించి మోసం చేశారు. ఈ చర్యల వల్ల అనేక మంది ఇల్లు లేని బాధితులు వీరికి బారి మొత్తము లో డబ్బులు ముట్టినవి ఇట్టి డబ్బులను వివిధ రకాల బ్యాంక్ ల ద్వారా అనధికారిక లావాదేవీలు జరిపారన్నారు. అట్టి కేసులలో దర్యాప్తులో బాగంగా ఆయా బ్యాంక్ అకౌంటులను ఖానాపురం హవేలి పోలీస్ వారు ఫ్రీజ్ చేయుటకు అట్టి బ్యాంక్ వారికి సిఫార్సు చేశారాన్నారు. దీనికి సంబందించి మూడు బ్యాంక్ అకౌంటు లను హోల్డ్ చేశారు. మంగళవారం ఈ కేసులకు సంబందించిన ముద్దాయి ల చేతిలో మోసపోయిన భూధాన్ బాదితులు తొమ్మిది మంది మరియు చిర్రా చంద్రకళ, చిర్రా గీతాంజలి, నకుతాలి పుల్లమ్మ, కందగట్ల పాపయ్య, అను బాదితురలు దగ్గర తల మూడున్నర లక్షలు చొప్పున అనగా పద్నాలుగు లక్షల రూపాయలు ఇట్టి మోసగాళ్ల చేతులో మోసపోయినట్టుగా ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ని కలిసి ధరఖాస్తు ఇచ్చారాన్నారు. వారి వద్ద వున్న రసీదులను పరిశీలించగా అవి భూదాన్ వినోబాబవే వెల్ఫేర్ సొసైటీ పేరుతో, యు .సి .సి .ఆర్ .ఐ (ఎం యల్ ) పార్టీ పేరుతో వాటిపై పి . అరవింద్ పేరుతో ప్రింట్ చేయబడి వున్నవి అయితే ఇట్టి ప్రింట్ చేయబడి వున్న రసీదులు పొలబోయిన ముత్తయ్య దూరదేశపూర్వకం గా అమాయక ప్రజలను మోసం చేయాలనే ఉద్దేశంతో అట్టి పేరు పై రసీదులు ఇచ్చారని అని తెలనైనదన్నారు. అంతేకాక ఇట్టి భూదాన్ భూములలో స్థలాలు ఇస్తామని ఫ్లెక్సీ, ఫోటో గ్రాఫర్ లను వారి కార్యక్రమాలకు ఉపయోగించుకునారు వారి మాటలకు ప్రలోభ పడివారు చెప్పినట్లుగా వారు వ్యవహరించినారు ఇట్టి విషయం పై దర్యాప్తు నిర్వహించబడుతునది అదే విదముగా ఇట్టి భూదాన్ కేసులలో ప్రత్యక బృందాలతో దర్యాప్తు చేపట్టమన్నారు. ఈ విధముగా మోసగించిన డబ్బుతో వారు వారి స్వంత ఖర్చులకు, అవసరాలకు వాడినారన్నారు . అమాయక ప్రజలను ప్రేరేపించి వారిని ఆశ పెట్టి భూదాన్ భూముల్లో గృహ స్థలాలు ఏర్పాటు చేస్తామని చెప్పి బాదితుల వద్ద డబ్బులు వసూలు చేశారని నిర్ధారణ అయిందన్నారు.




# మేకను చంపి ఇద్దరిపై దాడి చేసిన.. నిందితుడు అరెస్ట్.

**మేకలు చేనులోకి వెళ్లాయని అనుమానంతో దాడి.**

**గొడ్డలితో మేకను హతం చేసి, మేకల కాపరిలపై దాడి.**

**ప్రశ్నించగా ఇద్దరిపై దాడి..**

**తల,వీపుపై గాయాలు.కేసు నమోదు.. నిందితుడు అరెస్ట్.**

**రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచిన ఎస్సై కూచిపూడి జగదీష్.**

*తిరుమలాయపాలెం, మార్చి17(ప్రభాత వార్త)*
మండలంలోని బచ్చోడు గ్రామంలో ఈ నెల 6వ తేదీన జరిగిన దాడి ఘటనలో పోలీసులు చర్యలు తీసుకున్నారు. మేకను గొడ్డలితో కొట్టి చంపడంతో పాటు ఇద్దరిపై దాడి చేసిన నిందితుడిని అరెస్ట్



చేశారు. సోమనబోయిన మల్సుర్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. బచ్చోడు పెద్ద చెరువు కట్ట వద్ద మేకలు మేపుతున్న సమయంలో, మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో మేకలు సమీపంలోని కుమ్మరికుంట్ల వెంకన్నకు చెందిన పెసర చేనులోకి వెళ్లాయి. దీంతో ఆగ్రహానికి గురైన వెంకన్న తన చేతిలో ఉన్న గొడ్డలితో ఒక మేకను కొట్టి చంపాడు. అంతేకాక, దీనిపై ప్రశ్నించిన మల్సుర్ మరియు అతనితో ఉన్న పల్లె గురవయ్యపై కర్రతో దాడి చేసి వీపు, తల భాగాల్లో గాయపరిచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడు కుమ్మరికుంట్ల వెంకన్నను బచ్చోడు గ్రామంలో అతని ఇంటి వద్ద అరెస్ట్ చేసి, దాడికి ఉపయోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచారు.

# వేటగాళ్ల అరెస్టుఅడవి పంది మాంసం స్వాధీనం

*పెనుబల్లి, మార్చి 17, ప్రభాతవార్త*
తల్లాడ రేంజ్ పెనుబల్లి మండలంలోని తాళ్లపెంట బిట్ పరిధిలో మంగళవారం కొందరు వేటగాళ్లు అడవి పందిని వేటాడారన్న సమాచారం అందుకున్నారు. తల్లాడ ఎఫ్ఆర్ఓ ఉమా వెంటనే తన సిబ్బందితో తాళ్లపెంట ఊరి బయట చెరువు వద్ద వేటగాళ్ల స్థావరాన్ని గుర్తించి అడవి పంది మాంసాన్ని కోసి విక్రయిస్తున్న వేటగాళ్లపై మెరుపు దాడి చేశారు. అధికారులను చూసి పారిపోతున్న వేటగాళ్లను వెంబడించగా ఒక వ్యక్తి పట్టుబడ్డాడు. మరి కొందరు వేటగాళ్లు పరారయ్యారు. పట్టుబడ్డ వ్యక్తిని అదుపులోకి తీసుకొని సుమారు 60 కేజీ ల అడవి పంది మాంసాన్ని పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకున్నారు. ఆ స్థలంలో ఉన్న రెండు బైకులు, రెండు సెల్ ఫోన్లని కూడా స్వాధీన పరుచుకున్నారు. పట్టుబడ్డ వ్యక్తిని విచారణ చేపట్టి పరారైన వారి వివరాలను రాబట్టి వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని ఆమె తెలిపారు. స్వాధీనం చేసుకున్న అడవి పంది మాంసాన్ని పెనుబల్లి తరలించి పంచనామా చేసి మాంసాన్ని తల్లాడకు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు. తల్లాడ శివారులోని చెరువు వద్ద కరెంటు తీగలు అమర్చి అడవి పందిని వేటాడి ఉంటారని ఎఫ్ ఆర్ ఓ ఉమా అనుమానం వ్యక్తం చేశారు. ఈ దాడిలో తల్లాడ ఎఫ్ ఆర్ వో ఉమా, డిపీఆర్వో సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు నెరవేర్చాలి

– తహాసిల్దార్ కార్యాలయంలో బిజెపి మండల నేతల వినతి





**బూర్గంపాడు ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదని, ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి ‌ ‌ ్మ, పేదలకు గృహ నిర్మాణ పదకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదని బూర్గంపాడు మండల బిజెపి నాయకులు దుయ్యబట్టారు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారని, మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ నిరక్ష ‌ ‌ ‌ ్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. అలాగే వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్దిదారులకు అందడంలేదని, మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదని, అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని కోరుతున్నామని విన్నవించారు. పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్దిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేసి ప్రక్రియను వేగవంతం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నామని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు బీరక సాయిశ్రీను, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుగులోత్ బాలు నాయక్, జిల్లానాయకులు బిజ్జం శ్రీనివాస రెడ్డి, చుక్కపల్లి బాలాజీ, కేశగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువమోర్చ నాయకులు బానోత్ వెంకటేశ్వర్లు, గని బోయిన శ్రీను, బిజ్జం వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకల నరసింహారావు, మండల ప్రధానకార్యదర్శి వెలిశెట్టి రామారావు, జక్కం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ నిర్లక్ష్యంపై కాంట్రాక్ట్ కార్మికుల ఆగ్రహం

**- మెడిసిన్లు లేవు.. డాక్టర్లు లేరు.. అంబులెన్స్ లేదు**

**- ఎలా నడుస్తుంది డిస్పెన్సరీ?**



**సారపాక, ప్రభాతవార్త మార్చి 17:**

సారపాకలో ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరీలో కనీస వైద్య సౌకర్యాలు లేకపోవడంతో కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసీ) ఆవేదన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం సారపాకలోని ఈఎస్ఐ డిస్పెన్సరీ వద్ద కాంట్రాక్ట్ కార్మిక సంఘాల రితిది ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈఎస్ఐ డిస్పెన్సరీలో కార్మికులకు అవసరమైన మెడిసిన్లు అందుబాటులో లేకపోవడం, డాక్టర్లు సక్రమంగా విధులు నిర్వర్తించకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే అంబులెన్స్ సదుపాయం లేకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వేలాది మంది కార్మికులు ఈఎస్ఐ పథకం కింద చందాలు చెల్లిస్తున్నప్పటికీ, వారికి అవసరమైన వైద్య సేవలు అందకపోవడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు అనారోగ్యానికి గురైనప్పుడు చికిత్స కోసం డిస్పెన్సరీకి వస్తే సరైన వైద్యులు లేకపోవడం, మందులు లేకపోవడంతో తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటోందని పేర్కొన్నారు. ఇది కార్మికుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి అని అన్నారు. ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డిస్పెన్సరీలో పూర్తి స్థాయి డాక్టర్లు నియమించడం, అవసరమైన మెడిసిన్లు అందుబాటులో ఉంచడం, అంబులెన్స్ సదుపాయం కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల రితిది నాయకులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## కొత్తచట్టం వద్దు పాత చట్టమే ముద్దు

– ఉపాధి హామీ పథకంలో పాత చట్టాన్ని అమలు చేయాలి



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టం స్థానంలో వికసిత్ భారత్ జి రాంజీ చట్టాన్ని తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసే విధంగా కొత్త చట్టాన్ని తీసుకురావడం అన్యాయమని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య దుయ్యబట్టారు మంగళవారం దుమ్ముగూడెం మండల పరిధిలోని బట్టిగూడెం గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వ్యకాస బృందం పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మర్మం చంద్రయ్య మాట్లాడుతూమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం 2005 రూపొందిందని ఈ చట్టాన్ని తీసుకురావడానికి వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు అనేక పోరాటాల ఫలితంగా తీసుకువచ్చిన చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని సవరించి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా జి రామ్ జి చట్టాన్ని ముందుకు తీసుకు వచ్చిందని విమర్శించారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం 2005 రాకముందు వ్యవసాయ కార్మికులందరూ వలస కూలీలకు వెళ్లడం జరిగేదని ఆ తర్వాత చట్టం వచ్చిన తర్వాత మా ఊరిలో మా గ్రామంలో పని దొరుకుతుందని ఆనందంతో వ్యవసాయ కార్మికులు వంద రోజులు పని చేసేవారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు అటువంటి చట్టాన్ని జిరాంజీ పేరుతో కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిందని కొత్త చట్టాన్ని రద్దు చేసి వెంటనే పాత చట్టాన్ని అమలు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రతిరోజు ఇక్కడ పనిచేస్తున్న వారికి 150 రూపాయల కంటే ఎక్కువ డబ్బులు గిట్టడంలేదని ఆవేదం వ్యక్తం చేశారు గత మూడు నెలల నుండి పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇప్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు మడకం మహేంద్ర నాథ్ కొరస లక్ష్మయ్య జలకం కృష్ణ రాజబాబు సీతమ్మ ముత్యాలక్క నరసమ్మ శాంతమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశం కొరకు మండలస్థాయి ఎంపికలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** తెలంగాణ క్రీడా పాఠశాలల 4వ తరగతి ప్రవేశాల కొరకు బూర్గం పహాడ్ మండల స్థాయి ఎంపికలు ఈ నెల 20వ తేదీన బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం లో హకింపేట స్పోర్ట్స్ స్కూల్ కు బూర్గంపహాడ్ మండల స్థాయి లో అర్హులైన విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు మండల విద్యాధికారి యందుసింహారాజు మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తిగల విద్యార్థులు టీజీ ఎస్ఎస్ తెలంగాణ గౌడ్ డాట్ ఇన్ వైబ్ సైట్ లో ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోనివారు కూడా రిజిస్టర్ చేసుకొని ఈనెల 20వ తేదీన ఉ దయం 8.30గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలురు బూర్గంపహాడ్ లో హాజరు కావాలని సూచించారు. వయస్సు సెప్టెంబర్ 1, 2017నుండి ఆగస్టు 31, 2018వున్న వారు, 3వ తరగతి చదువుచున్నవారు అర్హులు.




## కొత్త విద్యుత్ సబ్ స్టేషన్‌కు భూమి పూజ



**భద్రాచలం ప్రభాతవార్త:** ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహూల్ ఐఏఎస్ చేతుల మీదుగా మంగళవారం ఐటీడీఏ కాంపౌండ్‌లో నూతనంగా నిర్మిస్తున్నటువంటి సబ్ స్టేషన్‌కు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరెండెంట్ ఇంజనీర్ జి.మహేందర్, డివిజనల్ ఇంజనీర్ కె.జీవన్ కుమార్, డివిజనల్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ బి. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ నరసింహారావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఐటిడిఏ వేణు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ మధు, అసిస్టెంట్ ఇంజనీర్ రాజారావు, అసిస్టెంట్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ మహేష్, అసిస్టెంట్ ఇంజనీర్ ఐటీడీఏ హరిత, సబ్ ఇంజనీర్ హరి రామ కృష్ణ, ఫోర్ మెన్ కోకిరాల సత్యనారాయణ, వెంకటరాజు, మూర్తి, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ జగ్గయ్య, రాజేశ్వరరావు, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీను, రవి, ఏడుకొండలు, ఉదయ్, పెద్దిరాజు, రామకృష్ణ, లైన్మెన్ త్రినాథ్ రెడ్డి, అసిస్టెంట్ లైన్మెన్ శ్రీను, కలీం, జగదీష్, కాంట్రాక్టర్ నాగేశ్వరరావు, ఐటీడీఏ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 52.1 కేజీల ఎండు గంజాయి పట్టివేత

**భద్రాచలం, క్రైమ్ ప్రభాతవార్త:** మంగళవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా



ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్, ఈఎస్ కే.తిరుపతి ఆదేశాల మేరకు ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ సిహెచ్.శ్రీహరి రావు, సిబ్బంది కలిసి భద్రాచలం ఇసుక ర్యాంపు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక కార్(నెంబర్ లేదు)ను ఆపి తనిఖీ చేయగా దానిలో 52.1 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి ని ఏ1)మిథున్ రాయ్ ఒడిశా రాష్టంలోని మల్కాన్ గిరి నుండి జహీరాబాద్‌కు తరలిస్తూ పట్టుబడ్డాడు. అనంతరం విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని, 1 కార్ , 1 సెల్ ఫోన్, ముద్దాయిని, ముద్దాయి వద్ద గల రూ.5000 లను ( వీటి మొత్తం విలువ రూ.41 లక్షలు) భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించడం జరిగింది. ఈ తనిఖీలలో కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, విజయ్, హనుమంతరావు, వీరబాబులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అంబులెన్స్‌లు తనిఖీ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం



పి హెచ్ సి వద్ద ఉన్న 108 102 ప్రభుత్వ అంబులెన్స్ లను భద్రాచలం డివిజన్ కోఆర్డినేటర్ మనోహర్ మంగళవారం వాహనాలు తనిఖీ చేశారు ఈ సందర్భంగా వాహనాల కండిషన్ వాహనంలో వైద్య పరికరాల పనితీరును ఆయన పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఈ ఎం టి వెంకట్ పైలెట్లు కళ్యాణ్ అనిల్ పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందించిన ఐటీడీఏ అధికారులు...

**- ఆశ్రమ హాస్టల్లో సందర్శించిన ఏటిడిఏ చంద్రమోహన్**

**- వార్డెన్‌కు అనుకూలంగా కలెక్టర్‌కు నివేదిక**

**ఇవ్వనున్నట్లు అధికారిపై ఆరోపణలు**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలో ఉన్న ఆశ్రమ



హాస్టల్ పై గత రెండు రోజులుగా వరుస కథనాల కుఎట్టకేలకు ఐటిడిఏ అధికారులు స్పందించారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న ఆశ్రమ గిరిజన హాస్టల్ ని ఏటిడిఏ చంద్రమోహన్మీడియాకు సమాచారం ఇవ్వకుండా గుట్టు చప్పుడు కాకుండా సందర్శించినారు విద్యార్థుల నుండి నేరుగా వివరాలను వీడియో రికార్డ్ చేసి అదేవిధంగాహాస్టల్లో జరుగుతున్న ఘటనలపై పరిశీలించిమమ అనిపించుకొని బయటపడినట్లు తెలుస్తుంది ఈ హాస్టల్లోజరుగుతున్న ఘటనలపై జిల్లాలోని గత రెండు మూడు రోజుల నుండి పలు పత్రిక మీడియా ఛానల్లోస్వయంగా విద్యార్థుల మాటల్లోనే బట్టబయలుచేసిన విషయం అందరికీ తెలిసిందే అలాంటి ఘటనలు జరిగిన హాస్టళ్లకు తనికి కి వచ్చిన అధికారులు మీడియా సమక్షంలో వివరాలు అడిగి తెలుసుకోవాలి అలాంటిదిమీడియా కు సమాచారం ఇవ్వకపోవడంపై ఆ అధికారిపై పలు అనుమానాలకు తావిస్తుందిఅలా వచ్చి ఇలా వెళ్లినట్లుగా అధికారి సందర్శించిన తీరు చూస్తే చెప్పనక్కర్లేదు అనుకుంటా .హాస్టల్లో గత 15 రోజుల క్రితం జరిగిన ఘటన ను నిర్వాహకులు కప్పిపుచ్చి స్వయాన కలెక్టర్ సందర్శించిన విద్యార్థులు నోరు విప్పలేదు అంటే విద్యార్థులను నిర్వాహకులు తీవ్ర స్థాయిలో బెదిరించడంతో జరిగిన ఘటనను వెలుగులోనికి రానివ్వకుండా కాపాడుకోగలిగారు అలాంటిది...ఐ టి డి ఏ అధికారుల కు విద్యార్థులు చెప్తారు అనుకోవటం పొరపాటే. అధికారులు వస్తున్నారు అని ముందుగానే సమాచారం ఇవ్వడంతో



విద్యార్థులకు ముందుగానేవచ్చిన అధికారులకు ఏమి చెప్పాలో వివరించినట్లు సమాచారం వచ్చిన అధికారి కూడా. మీడియాకు సమాచారం ఇవ్వకపోవడంచూస్తే వచ్చిన అధికారి సైతం తమకు అనుకూలంగా పైఅధికారులకు నివేదిక ఇచ్చేలా మియా మీయాలు ముట్ట చెప్పినట్లు ఆరోపణలు వస్తున్నాయి పెద్దలు చెప్పినట్లుగా వడ్డించే వాడు మనవాడు అయితే....... బంతిలో ఎక్కడ కూర్చున్న అందవలసినవి అన్ని అందుతాయి అన్న మాట నిజం అన్నట్లుగా ....ఆ అధికారి మండలంలో కొందరు నాయకులతో మాట్లాడిన మాటల తీరును చూస్తే మండల ప్రజల మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయి ఎప్పుడో 15 రోజుల క్రితం జరిగిన చిన్న ఘటన ని మీడియా పెద్దది చేసి చూపుతుంది అంటూ వార్డెన్ కు అనుకూలంగా మాట్లాడిన మాటలు చూస్తే కచ్చితంగా మీయ మియాలు ముట్టే ఉంటాయి అంటూ మండలంలో పలువురు బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు వార్డెన్ పై చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తాము అంటూ మండలంలోని పలు రాజకీయ నాయకులు చర్చిస్తున్నట్లు సమాచారం చంద్రుగొండ హాస్టల్లో జరిగిన ఘటనతో పాటు గత కొద్ది సంవత్సరాల క్రితం ఇదే హాస్టల్లో చదువుకున్న ఒక అమ్మాయి మృతి చెందిన ఘట్టన్నాను అధికారులు బయటికి రానివ్వకుండా కప్పి పూచ్చారు అంటూ వాట్సప్ గ్రూపులో పెట్టిన పోస్ట్ మంగళవారం చెక్కర్లు కొట్టింది ....... ఈ హాస్టల్లో ఇలాంటి ఘటనలు ఇవేనా మరి ఇంకా ఏమైనా ఉన్నాయా ఇప్పటికైనా ఇంటి దొంగ నుపట్టుకోవాలి అంటే కలెక్టర్ కదలవలసిన అవసరం ఎంతైనా ఉంది ....ఆశ్రమ హాస్టల్ తనిఖీ చేయడానికి వచ్చిన ఏ టి డి ఏ చంద్రమోహన్ ను ప్రభాత వార్త వివరణ కోరగా గత రెండు రోజుల నుండి వస్తున్న వార్తలలో భాగంగా మంగళవారం ఆశ్రమ హాస్టల్ ను సందర్శించడం జరిగిందన్నారు విద్యార్థులతో విడివిడిగా మాట్లాడి వీడియోని రికార్డ్ చేసి జిల్లా కలెక్టర్కు నివేదిక అందిస్తామని తెలిపారు.

# పనుల్లేవ్... నిధులు నొక్కేశారు

**- మునగ సాగులో అక్రమ బిల్లులు**

**- అవెన్యూ ప్లాంటేషన్లలో అదనపు మస్టర్లు**

**- పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి ఉద్యోగులు కుమ్మక్కు**

**- సామాజిక తనిఖీ ప్రజావేదికలో వెల్లడైన స్వాహా పర్వం**

జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 17:




ఎటువంటి ఆధారం లేక రెక్కల కష్టంతో బతికే నిరుపేదలకు పని కల్పించి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఆ కుటుంబాల పాలిట గొప్ప వరం. కానీ పథకం నిబంధనల్లోని లొసుగులను ఆసరా చేసుకుని పథకంలో పనిచేసే అన్ని స్థాయిల్లోని ఉద్యోగులు కొందరు పేదోళ్ల పైసలను కాజేసేందుకు వారి సొంత పథకాన్ని అమలు చేశారు. ఎంతో కాలంగా పనిచేస్తున్న కొందరు గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి ఉద్యోగులు పథకం నిబంధనల్లోని అక్రమ మార్గాలపై పట్టు సాధించి అవినీతి రచన చేశారు. ఇందులో భాగంగానే కొన్నిచోట్ల వారికి అనుకూలమైన కూలీలతో ప్రత్యేకంగా ముఠాలను ఏర్పాటు చేసుకొని వారితో కుమ్మక్కై, పనులు చేయకుండానే వారికి మస్టర్లు వేసి, అక్రమంగా బిల్లులు చేసి నిధులు నొక్కేశారు. క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీ నిర్వహించడంలో నిధులు స్వాహా పర్వం ప్రజావేదిక సాక్షి గా బహిర్గతమైంది. ఏప్రిల్ నెల 1వ తేదీ 2024 నుంచి మార్చి నెల 31వ తేదీ 2025 వరకు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 6 కోట్ల 55 లక్షల నిధులతో 552 పనులను చేపట్టారు. ఈ పనులపై సామాజిక తనిఖీ బృందం పరిశీలన చేసి నివేదిక తయారు చేసింది. ఈనెల 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సభల్లో తనిఖీ బృందం సభ్యులు తమ నివేదికను ప్రజలకు చదివి వినిపించారు. పలుచోట్ల అసలు పనులు చేయకుండానే నిధులు ఖర్చు చేసినట్లు ప్రాథమికంగా వెల్లడైంది. అనంతరం జూలూరుపాడు రైతు వేదికలో మండల స్థాయి సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్డీవో అడిషనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రవికుమార్ ముఖ్య పరిశీలకులుగా హాజరయ్యారు. గ్రామ పంచాయతీల వారీగా గ్రామస్థాయిలో నిర్వహించిన తుది ఆడిట్ నివేదికను స్టేట్ రిసోర్స్ పర్సన్ (ఎస్ఆర్పీ) సుశీల గైక్వాడ్, డిఆర్పీలు చదివి వినిపించడంతో ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు వెలుగు చూశాయి. దీంతో పనుల్లో ఉపాధి హామీ ఉద్యోగులు అక్రమాలకు పాల్పడినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. పనులు జరగకపోయినా బిల్లుల చెల్లింపు, కూలీలు పనులు చేయకపోయినా మస్టర్లు వేసి నిధులు చెల్లింపులు చేసినట్లు వెల్లడైంది. బేతాళపాడు, మాచినేనిపేట, వినోబానగర్ పలు గ్రామ పంచాయతీల్లో మునగ, కొబ్బరి, జామ సాగులో పెద్ద స్థాయిలో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. అసలు మొక్కలు లేకుండానే బిల్లులు చెల్లించడం, కూలీలకు అదనంగా మస్టర్లు వేయడం వంటి విషయాలు కూడా బహిర్గతం కావడంతో అక్రమాల పర్వం చర్చనీయాంశమైంది. అంతేగాక అవెన్యూ ప్లాంటేషన్లల్లో మొక్కలు లేకపోయినా నీళ్లు పోసి, పెంచినట్లు రికార్డులు సృష్టించి ఉపాధి సిబ్బంది బిల్లులు స్వాహా చేశారని నివేదికలో తేలింది. మండలంలో పలు గ్రామాల్లో జరిగిన ఉపాధి పనుల్లో కొందరు పంచాయతీ కార్యదర్శులతో పాటు ఉపాధి ఉద్యోగులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడ్డారు. సామాజిక తనిఖీలో వెలుగు చూసిన అక్రమాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సంబంధిత ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఏపీడీ ఈ సందర్భంగా హెచ్చరించారు. నిధులు స్వాహా విషయంపై ఉద్యోగులకు నోటీసులు జారీచేసి అక్రమాలు రుజువైతే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తాళ్లూరి రవి, ఏపీబి రమణ, ఏవివో సునీల్, ఏఎంవి అనూష, జెక్యూసీ అభిలాష్, ఎంపీఓ తులసిరాం, ఎస్ఆర్పీ సుశీల గైక్వాడ్, ఏపీఓ రామారావు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులైన రైతులు రైతు భరోసా ప్రయోజనాన్ని పొందాలి..

**- మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు**

**ములకలపల్లి, మార్చి 17 ప్రభాతవార్త :**



మండలంలోని అర్హులైన రైతులు యాసంగి (202526) సీజన్‌కు సంబంధించిన 'రైతు భరోస్తా పథకం ప్రయోజనం పొందేందుకు మార్చి 25లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన వారు, ఇప్పటివరకు వివరాలు నమోదు చేసుకోని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. 28 ఫిబ్రవరి 2026 నాటికి పట్టాదార్ పాస్ బుక్ పొందిన రైతులు మరియు బ్యాంకు వివరాలు నమోదు చేయని వారు దరఖాస్తుకు అర్హులని తెలిపారు. ఇప్పటికే రైతు భరోసా నగదు పొందుతున్న వారు తమ బ్యాంకు ఖాతా వివరాలను మార్చుకోవాలనుకుంటే కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అయితే క్రమం తప్పకుండా సాయం పొందుతున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకునే రైతులు రైతు భరోసా అప్లికేషన్ ఫారం, పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ మొదటి పేజీ జిరాక్స్ మరియు మొబైల్ నంబర్ వెంట తీసుకురావాలని సూచించారు. సమీపంలోని రైతు వేదిక వద్ద వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈ ఓ )ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మార్చి 25, 2026 చివరి తేదీగా నిర్ణయించబడినందున, గడువులోపు నమోదు చేసుకుని ప్రభుత్వ ఆర్థిక సాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# రాములవారి దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొన్న డాక్టర్ మట్ట...

**సత్తుపల్లి మార్చి 17 ప్రభాతవార్త:**

వేంసూరు మండలం, చౌడవరం తండా గ్రామం లో శ్రీ రాముల వారి దేవాలయ వార్షికోత్సవం కార్యక్రమంలో రాష్ట్రకాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ డాక్టర్ దయానంద్ విజయకుమార్ కు మర్యాదపూర్వకంగా స్వాగతం పలకగా ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ప్రారంభించగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. చౌడవరం తండా గ్రామం లో కాంగ్రెస్ నాయకులు భూక్యా నాగులు మనవడు పుట్టినరోజు వేడుక



కార్యక్రమం లో డాక్టర్ బట్ట దయానంద్ విజయకుమార్ పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు సోమిరెడ్డి, చౌడవరం సర్పంచ్ రాము, కాంగ్రెస్ నాయకులు నాగులు, గ్రామస్తులు, భక్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# జవహర్ నవోదయలో సీటు సాధించిన శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ విద్యార్థి

**కల్లూరు, మార్చి 17, ప్రభాతవార్త:** కంద్ర ప్రభుత్వ విద్యా సంస్థ జవహర్ నవోదయ విద్యా సమితి ప్రతిష్టాత్మకంగా మంగళవారం ప్రకటించిన దేశవ్యాప్తంగా నిర్వహించిన 6వ తరగతి ప్రవేశ పరీక్షలో ఖమ్మం జిల్లా పాలేరు నవోదయ పాఠశాలలో శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ విద్యార్థి రంగం బంజర గ్రామానికి చెందిన



ధర్మ సోతు మోక్షి త్ నాయక్ సీటు సాధించాడు. ఈ సందర్భంగా సీటు సాధించిన విద్యార్థికి, తల్లిదండ్రులకు శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ వారు. హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# సింగరేణిలో నల్లబ్యాడ్జీలతో నిరసన

- సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం
- మిర్యాల రంగ్య అధికారులకు వినతి పత్రం అందించిన గుర్తింపు సంఘం
- కార్యాచరణ వాల్ పోస్టర్ విడుదల

**కొత్తగూడెం, మార్చి 17 ప్రభాతవార్త:**

సింగరేణిలో కార్మిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో కార్పొరేట్ ఏరియాలోని అన్ని డిపార్ట్మెంట్లలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య మాట్లాడుతూ... సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా యాజమాన్యం కాలయాపన చేస్తోందన్నారు. సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఆందోళన కార్యక్రమాలకు పిలుపిచ్చినట్లు చెప్పారు. కొన్ని సమస్యలను యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించినప్పటికీ ఇంత వరకు వాటి అమలుకు సర్క్యులర్ జారీ చేయకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ప్రధానంగా మారుపేర్లు, విజిలెన్స్ కేసుల సమస్య, సొంత ఇంటి పథకం, పెర్క్స్ పై ఇన్కం టాక్స్ సమస్య, డిస్మిస్ కార్మికులకు అవకాశం కల్పించాలని కోరారు. యాజమాన్యం సమస్యలను



పరిష్కరించకుండా నిరక్ష ్యం చేస్తోందని అన్నారు. భవిష్యత్ కార్యచరణపై వాల్పోస్టర్ విడుదల చేశారు. ఈనెల 18 నుండి 30 వరకు గోలేటి నుండి కొత్తగూడెం వరకు బస్ జాతా ప్రారంభం అవుతుందని, 30న సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను, ఏప్రిల్లో ఖి జరిగే సమ్మెను విజయవంతం చేయాలని పిలుపనిచ్చారు. జరగబోయే ఆందోళన కార్యక్రమాల్లో కార్మికులు అంధిక సంఖ్యలో పాల్గొని సంస్థ మనుగడ కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, ఉపాధ్యక్షులు క్రిస్టోఫర్ సహాయ కార్యదర్శి రాము, పిట్ కార్యదర్శులు నరేష్, సుధీర్, అనంత లక్ష్మి ్మ, సూర్యప్రభ, జీవి రమేష్, శ్యాం, శ్రీనివాస్, నాయకులు ప్రశాంత్, నాగయ్య, సరిత, ప్రవీణ్, వేమనాచారి, లక్ష ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




# మోకాలి కీలు మార్పిడి శాస్త్ర చికిత్సను విజయవంతం...

- డాక్టర్ శైలేష్, డాక్టర్ రామ్ ప్రసాద్‌లకు ప్రత్యేక ప్రశంసలు
- పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన ఐటీడీఏ పీవో

**పాల్వంచ, మార్చి 17 ప్రభాతవార్త:**

పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్, సిబ్బంది సేవలను ఐటీడీఏ పీవో బి.రాహుల్ ప్రశంసించారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో మోకాలు మార్పిడి శాస్త్ర చికిత్స పొందిన ఐ .కవిత పేషంట్ ను ఆయన పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి, చికిత్స విధానంపై పేషెంట్ మరియు వారి బంధువులు తో వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఇటువంటి అరుదైన మోకాలి మార్పిడి శాస్త్ర చికిత్సను కేవలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో చేయడం హర్షనియమని మోకాలి మార్పిడి శాస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ శైలేష్ కుమార్, డాక్టర్ రామ్ ప్రసాద్ ను చిరు సత్కారం తో అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గల వివిధ వార్డులలోనీ రోగులను వద్దకు స్వయంగా వెళ్లి ఆస్పత్రి సేవల గురించి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న ల్యాబ్, వార్డులు ఓపీ, ఫార్మసీ. బ్లడ్ స్టోరేజ్ సెంటర్, మెడికల్ వార్డు, పి ఓ డబ్ల్యు వార్డులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోనీ డాక్టర్లు మరియు సిబ్బంది సేవలను అభినందించారు. ఆస్పత్రి ఆవరణలోని ప్రదేశాలను మరియు మెరుగైన చికిత్స అందిస్తున్న సేవలపై పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ ఎం ఓ డాక్టర్ సోమరాజు దొర ఐటీడీఏ పీవోకు వివరించారు.



# విద్యుత్ కార్మికుల సమస్యలపై సమ్మె నోటీసు

- టీవీఏఈజేఏసీ కార్యాచరణ ప్రకటింపు

**పాల్వంచ టౌన్,మర్చి 17, ప్రభాతవార్త :**

తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవీఏఈజేఏసీ) ఆధ్వర్యంలో విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిసన్,అన్‌మ్యాన్డ్, పీస్‌రేట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాజమాన్యాలకు సమ్మె నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా టీజీ జెన్‌కో ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ హరీష్‌కు రాష్ట్ర కార్యవర్గం సమ్మె నోటీసు అందజేయగా,టీజీ ట్రాన్స్ కో,టీజీ ఎస్పీడీసీఎల్, టీజీ ఎన్‌పీడీసీఎల్ సంస్థల ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్లకు కూడా నోటీసులు ఇచ్చారు.విద్యుత్ సంస్థలను నమ్ముకుని 20-25 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం,యాజమాన్యాలు చొరవ చూపాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ ఛైర్మన్ ఎస్.సతీష్ రెడ్డి,కన్వీనర్లు ఎస్. సాయిలు,సింగిరెడ్డి చంద్రారెడ్డి,కోఛైర్మన్ ఎస్. శ్రీధర్ గౌడ్,వైస్ ఛైర్మన్లు సంతోష్ నాయక్,చింత ఎల్లయ్య,జాయింట్ సెక్రటరీలు ఆలిఖాన్, వెంకన్న,కోశాధికారి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు.ఈ మేరకు మార్చి 26,30 తేదీల్లో



అన్ని డివిజన్ కార్యాలయాల ఎదుట ధర్నాలు,ఏప్రిల్ 2న సర్కిల్ కార్యాలయాల వద్ద ధర్నా, వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే ఏప్రిల్ 4న పాల్వంచ కేటీపీఎస్ వద్ద ధర్నా,ఏప్రిల్ 7న వరంగల్‌లో "ఛలో వరంగల్" పేరిట మహా ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఇప్పటికీ సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఏప్రిల్ 8 ఉదయం 9 గంటల నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్లనున్నట్లు టీవీఏఈజేఏసీ నాయకులు స్పష్టం చేశారు.ప్రకటించిన కార్యాచరణను విజయవంతం చేయడానికి అన్ని స్థాయి కార్యవర్గ సభ్యులు,కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# అందరూ పని దొంగలే...

- సర్టిఫికెట్ల కోసం వెళితే కొత్త సాకులు
- డిజిటల్‌కి రెన్యువల్ చేసుకోవడంలో బద్ధకం
- డిపిఓ కార్యాలయంలో కూడా నిర్లక్ష్యమే
- సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- జిల్లా కలెక్టర్ అయినా ప్రత్యేక చొరవ చూపాలి.!

**కొత్తగూడెం మార్చి 17 ప్రభాతవార్త :**

జిల్లా పంచాయతీరాజ్ శాఖలో అడుగడుగునా నిరక్ష ్యమ్లే కనబడుతోంది. ఎవరికివారు పని నుండి తప్పించుకునేందుకు కొత్త సాకులు వెతుకుతున్నారు. పంచాయతీ కార్యాలయాలకు వెళ్లి తమకు అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వాలని దరఖాస్తు చేసుకుంటే సదర్ పంచాయతీ కార్యదర్శి తమకు ఇంకా ఆదేశాలు రాలేదని అధికారులు సూచనలు చేస్తే తప్పకుండా ఇస్తామని రోజుల తరబడి తిప్పించుకుంటున్నారు. మరలా వెళ్లి పదేపదే అడిగితే తమకు ఇంకా డిజిటల్ కి ఇవ్వలేదని తమ కంటే ముందు ఇక్కడ విధులు నిర్వహించిన వారు డిజిటల్ కి పాస్వర్డ్ ఇవ్వకపోవడంతో తాము ఆలస్యం చేస్తున్నామంటూ సమాధానాలు ఇస్తున్నారు. ఇది విన్నవారు నిజమేనేమో అందుకే ఆలస్యం అవుతుందని అనుకుంటున్నారే కానీ అసలు నిజం తెలియడం లేదు. అడుగడుగునా నిరక్ష ్యమ్లే కనబడుతూ సకాలంలో సర్టిఫికెట్లు రాకపోవడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా పంచాయతీ అధికారులకు ఈ విషయాన్ని విన్నవిస్తే వారు మరో సమాధానం ఇవ్వడంతో అసలు నిజమేంటో తెలియక పలువురు సతమతమవుతున్నారు. ఎవరికివారు ఏదో ఒక సమాధానం చెప్పుకుంటూ దాటవేస్తున్నారు తప్ప సమస్యను పరిష్కరించడం లేదంటూ జిల్లా వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో ఈ సమస్య నెలకొంది అంటూ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

## - సర్టిఫికెట్ల కోసం వెళితే కొత్త శాఖలు...

పంచాయతీల్లో ప్రజలకు అవసరమైన జనన మరణ ధ్రువీకరణ పత్రాలు, అదేవిధంగా కొత్త ఇంటి నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు విద్యుత్ మీటర్లకు ఎన్ఓసి, మ్యారేజ్ సర్టిఫికెట్, ఇంటి నంబర్ల కేటాయింపు కోసం అనుమతులు, భర్త చనిపోతే అతని పేరు మీద ఉన్న పెన్షన్ను భార్యకు బదిలీ చేస్తూ ధృవీకరించడం ఇలా చాలా రకాలుగా పంచాయతీ కార్యదర్శి నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుంది. పంచాయతీ కార్యదర్శి వద్దకు వెళ్లి ఏ సర్టిఫికెట్ కావాలో దానికి సంబంధించిన దరఖాస్తులు చేసుకుంటే వెంటనే తమ వద్ద డిజిటల్ కి లేదని తాము ఇది చేయలేం అంటూ కొత్త షాపులో వెతుకుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు జిల్లా వ్యాప్తంగా ఇంచుమించు అన్ని పంచాయతీల్లో గడ వారం పది రోజులుగా ఎలాంటి సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఆలస్యం చేస్తున్నట్లు తెలుస్తోంది పాఠశాలలో చదివే విద్యార్థులు తమ ఆధార్ కార్డులను రెన్యువల్ చేసుకోవాలన్న ప్రస్తుతం ఉన్న ఇంటి అడ్రస్ కు మార్చుకోవాలని ఖచ్చితంగా జరన ధ్రువీకరణ పత్రం అడుగుతున్నారు అయితే పంచాయతీ తరపున మంజూరు చేయాల్సిన జనన ధ్రువీకరణ పత్రాలను ఇవ్వడంలో కూడా జాప్యం చేస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఏదో ఒక విధంగా పంచాయతీ కార్యాలయానికి వచ్చిన వారిని మభ్యపెట్టి అక్కడ నుంచి పంపించేస్తున్నారే కానీ వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదంటూ ప్రజలు వాపోతున్నారు.

## - డిజిటల్ కి రెన్యువల్ చేసుకోవడంలో బద్ధకం...

పంచాయతీ కార్యదర్శులు తమకు కేటాయించిన డిజిటల్ కి కచ్చితంగా ప్రతి ఏడాది రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది పంచాయతీ తరపున 1700 చెల్లించి ఈ రెండు వేలు చేసుకోవాలి అయితే చాలామంది కార్యదర్శులు కి రెన్యువల్ చేయించుకోవడంలో కూడా బద్ధకంగా ప్రవర్తిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో పనిచేసే బదిలీపై వెళ్లిన కార్యదర్శుల స్థానంలో కొత్తగా వచ్చిన వారికి డిజిటల్ కి ఇవ్వాలన్న బదిలీపై వెళ్లినవారు డిపిఓ కార్యాలయంలో డిజిటల్ ఇన్ హ్యాండ్ అవుట్ చేసి వెళ్ళాలి. అయితే ప్రతి ఏడాది ఈ డిజిటల్ కి ని రెన్యువల్ చేసుకోకపోతే అది వర్తించదు. అయితే గతంలో రెన్యువల్ చేసుకోలేని వారు ఈ మార్చి నెలలో కాలపరిమితి అయిపోతుండడంతో ఏప్రిల్ నుండి కొత్తగా రెన్యువల్ చేసుకుంటే ఏడాది మొత్తం వర్తిస్తుందిలే అనుకొని తమ డిజిటల్ కీలను చేసుకోవడం లేదంటూ జిల్లా ప్రజలు వాపోతున్నారు. తమకు సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే మాత్రం కచ్చితంగా త్వరితగతిన అందజేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ డిజిటల్ కి లేదని ఆన్లైన్ ఆలస్యంగా జరుగుతోందని వారం రోజుల్లో పని పూర్తి అవుతుంది అంటూ ఏదో ఒకటి చెప్తూ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఆయా పంచాయతీల ప్రజలు కార్యదర్శులు తీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు.

## - డిపిఓ కార్యాలయంలో కూడా నిర్లక్ష్యమే

జిల్లా పంచాయతీ కార్యాలయంలో జిల్లాలోని అన్ని పంచాయతీల కార్యదర్శిలకు సంబంధించిన డిజిటల్ కి వివరాలు ఉంటాయి . అయితే ఈ డిజిటల్ కీను రెన్యువల్ చేసుకొని వారి వివరాలు కూడా ఉంటాయి సమంత అధికారులు వెంటనే ఆయా పంచాయతీల కార్యదర్శిలకు సమాచారం అందించి రెన్యువల్ చేసుకోవాలని ఆదేశించాలి కానీ ఎవరికి వారు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తుండడంతో కొంతమంది పంచాయతీ కార్యదర్శులు తమ విధుల్లో బద్ధకంగా ప్రవర్తిస్తున్నట్లు తెలుస్తోంది కార్యాలయానికి వచ్చామా వెళ్ళామా అన్నట్లుగా ఉన్నారని పంచాయతీకి సంబంధించిన డబ్బులతోనే రెన్యువల్ చేసుకోవాల్సి ఉన్నా కానీ తమ జేబులో నుంచి ఖర్చు పెడుతున్నట్లు బాధపడుతున్నారని, మరి కొంతమంది కార్యదర్శులు అయితే సర్టిఫికెట్కో రేట్ చొప్పున వసూలు చేసుకుని తమ జేబులు నింపుకుంటున్నారని ఆరోపణలు కూడా లేకపోలేదు. జిల్లా పంచాయతీ కార్యాలయం అధికారులు కచ్చితంగా ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని రెన్యువల్ ఎవరైతే చేసుకోలేదు వారి కీ లను వెంటనే రెన్యువల్ చేసుకుని లాగా ఆదేశాలు జారి చేయాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు.

## - జిల్లా కలెక్టర్ అయినా ప్రత్యేక చొరవ చూపాలి...

జిల్లాలో పంచాయతీ కార్యదర్శులు సకాలంలో ప్రజలకు కావలసిన సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్ చొరచూపాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు ఏదో ఒక సాకులు చెబుతూ అమాయక ప్రజలను మభ్యపెడుతున్నారని ఇదేమిటి అని అడిగితే వారి ధోరణి మరీ విడ్డూరంగా ఉంటుందని జిల్లా పంచాయతీ కార్యాలయంలో కూడా నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారు అంటూ ప్రజలు ఆరవేదన వ్యక్తం చేస్తున్నారు కలెక్టర్ సమగ్రంగా విచారణ జరిపించి విధుల పట్ల నిరక్ష ్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలని డిజిటల్ కి రెన్యువల్ చేసుకోలేని వారు కచ్చితంగా రెన్యువల్ చేసుకుని లాగా కఠినమైన నిబంధనలను విధించాలని ప్రజల కోరుకుంటున్నారు. ఈ విషయంపై ఇంచార్జి జిల్లా పంచాయతీ అధికారి వివరణ కోరగా.. ఇప్పటికే ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశామని, సర్టిఫికెట్ల జారీ విషయంలో నిరక్ష ్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని సూచించామన్నారు.

## ప్రభుత్వానికి అన్ని మతాలు సమానమే

**- మధిరలో ప్రభుత్వ ఇఫ్తార్ విందులో చైర్పర్సన్ సుజాత, ఏఎంసీ చైర్మన్ బండారు**

మధిర మార్చి 17 ప్రభాతవార్త :



సర్వ మతాల కలయిక కు ప్రతీక మన దేశమని ప్రభుత్వానికి అన్ని మతాల ప్రజలు సమానమని ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు,మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసింది. మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు చైర్పర్సన్ మున్సిపల్ కౌన్సిలర్లు గ్రామ పంచాయతీల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా సిపిఐ జిల్లా నాయకులు బెజవాడ రవిబాబు ముస్లిం మత పెద్దలు వివిధ మసీదులకు చెందిన రంజాన్ ఉపవాసాన్ని ఆచరిస్తున్న వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలు దీక్ష విరమణ సందర్భంగా ప్రత్యేక నమాజులో పాల్గొన్నారు. అనంతరం దీక్ష విరమణ ప్రక్రియలో భాగంగా ఇఫ్తార్ను



ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ తో పాటు నాయకులు మాట్లాడుతూ, ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షలు భక్తి భావాన్ని ఖురాన్ ద్వారా తోటి వారిని అసమానతలు లేకుండా గౌరవించడం ఆదరించడం ప్రేమించడం తోపాటు తాను సంపాదించిన దానిలో కొంత భాగాన్ని దానధర్మాలుగా చేయాలన్న పవిత్ర ఆశయాన్ని ఈ కాలంలో ఆచరించడం జరుగుతుందన్నారు. ప్రతి మతం భగవంతుని ఆచరించే మార్గం వేరైనా అంతిమ ఆశయ లక్ష్యం ఒకటే అని అన్నారు. రాష్ట్రంలో ముస్లింలకు రిజర్వేషన్లను అమలు చేసి వారి కి ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాల్లో అవకాశాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ దే అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను అన్ని మతాలకు వర్తించేలా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి చేస్తున్న కృషికి మరింత భగవంతుని ఆశీర్వాదం కల్పించేలా పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ప్రతి ముస్లిం అల్లాను ప్రార్థించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, మాగం ప్రసాద్ తూమాటి నవీన్ రెడ్డి కౌన్సిలర్లు బొల్లేద్దు విజయ కుమారి, రసీదున్,రేవతి రమణ నాయక్ సర్పంచ్ బట్టా అంజన బాబు,మైనార్టీ కౌన్సిలర్ షేక్ రషీదున్ దావతే ఇఫ్తార్ కమిటీ సభ్యులు ..షేక్ జహంగీర్, మొహమ్మద్ ఫయాజ్, నూర్ మొహమ్మద్, షేక్ బాజీ,షేక్ షన్ను, సయ్యద్ రషీద్, షేక్ రబ్బానీ, షేక్ గౌసుద్దీన్, జాకిర్ హుస్సేన్, మహమ్మద్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## సాటి వారికి సహాయం చేయడం రంజాన్ పండుగ పరమార్థం

**- ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో రూ.16 లక్షల తోఫా పంపిణీ**

మధిర మార్చి 17 ప్రభాతవార్త :

తోటి వారికి సాటివారికి ఆపన హస్తం అందించడం ద్వారానే పవిత్ర రంజాన్ పండుగ పరమార్థం సిద్ధిస్తుందని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోలానా షేక్ ముజాహిద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని 3200 ముస్లిం కుటుంబాలకురంజాన్ తోఫా బియ్యం, గోధుమ పిండి,సేమియా, పంచదార,జీడిపప్పు, కిస్మిస్, ఖర్జూరం, నెయ్యి, బిర్యానీ మసాలా,బన్ కేక్,తదితర నిత్యవసర సరుకులతో కూడిన కిట్టును మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత చేతుల మీదుగా అందజేశారు. పట్టణంలోని షాదీ ఖానా లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు సంఘం నాయకులు మాట్లాడుతూ పేదలకు సహాయం చేయడం ద్వారానే పండుగ పరమార్థం సిద్ధిస్తుందని అన్నారు. మైనార్టీలుగా ఉన్న పేద ముస్లిం కుటుంబాల ను గుర్తించి గడిచిన మూడేళ్లుగా అవసరమైన సహాయ సహకారాలను అందించడం



జరుగుతుందని తెలిపారు. ముస్లింలు పవిత్రంగా ఆచరించే రంజాన్ ఉపవాసాల సందర్భంగా అన్ని కుటుంబాల్లో సంతోషం తో కూడిన పండగ వాతావరణం నెలకొనాలన్న లక్ష్యంతో తోఫా ను అందించడం జరుగుతుందని సంఘం నాయకులు తెలిపారు. ప్రతి ముస్లిం తాను సంపాదించిన దానిలో కొంత దానం చేయాలన్న పవిత్ర ఖురాన్ నిర్దేశ ఆదేశాలను ఆచరించడం ఎంతో సంతృప్తినిస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమ శిక్షణకు, దాతృత్వానికి ఒక అద్భుతమైన మార్గమని, ఉపవాస దీక్షలు మనిషిలో ఆధ్యాత్మిక చింతనను, సహనాన్ని రెట్టింపు చేస్తాయని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముస్లింలకు రంజాన్ తుఫాను అందించడం గొప్ప సంకల్ప కార్యమని సంఘం నాయకులను ఆమె అభినందించారు.

## పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం కుటుంబాలకు తోఫాలను దుస్తులు పంపిణీ

బోనకల్, ప్రభాతవార్త :

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన తోఫాలను జానకిపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ ఉస్మాన్ పాషా ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం ఐక్య సంఘం మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన రంజాన్ తోఫాలు నాణ్యమైనవి గా ఉన్నాయని, మండల వ్యాప్తంగా ముస్లిం సోదర సోదరీమణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంతో పోల్చుకుంటే నాణ్యమైనవిగా ,ముఖ్యంగా మన నియోజకవర్గంలో ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క అధిక సంఖ్యలో మంజూరు చేసినందున గ్రామాలలో ఎక్కడ ఇబ్బంది లేకుండా అన్ని కుటుంబాలకు పంపిణీ జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి మండల ముస్లిం సమాజం పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రంజాన్ తోఫా లను పూర్తిస్థాయిలో పంపిణీ జరుగుటకు, రేపు మండల కేంద్రంలో రైతు వేదిక ప్రాంగణం నందు సాయంత్రం ఆరు గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు కార్యక్రమం పూర్తి స్తాయిలో విజయవంతం అగుటకు మండల తాహసిల్దార్ గుర్రం సుధీర్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు



పైడిపల్లి కిషోర్ , కర్నాటి కోటి , పిల్లలమర్రి నాగేశ్వరరావు , మండల కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షులు షేక్ షాజహాన్ పర్యవేక్షిస్తు , సహకరిస్తున్నారని అన్నారు. రేపు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిర్వహించే ఇఫ్తార్ విందుకు అన్ని శాఖల మండల అధికారులు, అన్ని పార్టీల మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు , పాత్రికేయులు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మక్కా ఈ మజీద్ కమిటీ ఉపాధ్యక్షులు షేక్ రఫీ, కార్యదర్శి షేక్ సిపాయి బాబా, షేక్ వలియాస తదితరులు పాల్గొన్నారు.






## తెదేపా సీనియర్ నాయకుడు గంజి నారాయణ మృతి

**- నివాళులర్పించిన వాసిరెడ్డి తాతా మధు లింగాల సూరం శెట్టి**

మధిర మార్చి 17 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ నాయకుల్లో ఒకరైన మధిర పట్టణానికి చెందిన గంజి నారాయణ (99) సోమవారం రాత్రి మృతి చెందారు. మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన ఈయన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తుది వరకు పార్టీ లో చురుకైన పాత్ర నిర్వహించి నియోజకవర్గం లో గుర్తింపు పొందారు. గడచిన కొంతకాలంగా అనారోగ్యానికి గురైన ఆయన ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈయనకు భార్య కుమారుడు ఉన్నారు. పలువురు సంతాపం :గంజి నారాయణ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంశెట్టి కిషోర్ పాటిపండ్ల సత్యంబాబు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు చెందిన నాయకులు ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించి కుటుంబానికి సంతాపాన్ని ప్రకటించారు. సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి మాట్లాడుతూ గంజి నారాయణ నిస్వార్థ రాజకీయ ప్రస్థానం తెలుగుదేశం పార్టీకి నియోజకవర్గంలో గట్టి పునాదులను వేసిందన్నారు. క్రియాశీలక కార్యకర్తగా ఆయన సేవలు చిరస్మరణీయమని ఆయన లేని లోటు పార్టీకి తీరనిదన్నారు. మంగళవారం ఆయన అంతిమ వీడ్కోలు కార్యక్రమానికి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారు హాజరయ్యారు. మాజీ ఎంపీ నామ సంతాపంగంజి నారాయణ మృతి చెందిన వార్త తెలుసుకున్న మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఫోన్ ద్వారా వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం ప్రకటించారు.

## రైతు సోదరులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్ల పంపిణీ

**- ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు**

**బోనకల్, ప్రభాతవార్త :** మండల కేంద్రం రైతు వేదిక నందు తెలంగాణ



ప్రభుత్వం రైతు సోదరులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా యాంత్రికరణ పరికరాలను మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు చేతుల మీదుగా అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం రైతు సోదరులకు అవసరమైన యాంత్రికరణ పరికరాలను రైతు సోదరుల అవసరాల మేరకు అందజేస్తుందని ఈ అవకాశాన్ని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరినారు ఈ పథకానికి నిధులు కేటాయిస్తున్నటువంటి ఆర్థిక శాఖ మంత్రివర్యులు మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క కి ఆయన కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు బోనకల్ గ్రామ సర్పంచ్ భానోత్ జ్యోతి ఉప సర్పంచ్ బానోతు కొండ వ్యవసాయ శాఖ ఏడి బోనకల్ మండల ఏవో మరియు ఏఈవోలు బోనకల్ మండల రైతు సోదరులు మొదలైన వారు పాల్గొన్నారు.

# డిప్యూటేషన్‌పై వెళ్లిన అందరిని తీసుకు రావాలని...

## - వీకేసీఎం గని మేనేజర్‌ని కలిసిన రజాక్..

**రుద్రంపూర్, మార్చి 17 ప్రభాతవార్త:**
డిప్యూటేషన్ మీద జేవీఆర్ ఓసీపి లో పనిచేస్తున్న అందరిని తీసుకు రావాలని ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా వీకేసీఎం పిట్ సెక్రటరీ గోపు కుమార స్వామి పిట్ కమిటీ సభ్యులు తో కలిసి మేనేజర్ మురళి ని కలిసారు. మ్యాన్పవర్, ఉత్పత్తి ఉత్పాదకత, ట్రాన్స్పోర్ట్, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పై చర్చించడం ,వేసవి కాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరటం జరిగినది. దీనికి మేనేజర్ దానికి సానుకూలంగా స్పందిస్తూ పై



అధికారులకి తెలియజేస్తూ పరిస్క రించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న ఐఎన్టీయూసి నాయకులు పోషం శ్రీనివాస్, భీముడు, కలవలాశ్రీనివాస్, రామారావు, దుర్గాసింగ్, లక్ష్మణ్ రాజు, రహీం, అక్బర్ పాషా, ఈశ్వర్ , దిలీప్ కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జి సంజయ్ తది తరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉద్రిక్తం చేస్తాం....

## - అన్ని డిపార్ట్మెంట్స్‌లలో నల్ల బడ్జిలతో నిరసన
## - అధికారులకు మెమొరాండం అందచేసిన ఎఐటియుసి నాయకులు

**కొత్తగూడెం, మార్చి 17 ప్రభాతవార్త:**
సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందని గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. మంగళవారం ఉదయం కార్పొరేట్ ఏరియాలో అన్ని డిపార్ట్మెంట్స్ నందు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపి మెమొరాండం అందచేశారు. సింగరేణి యాజమాన్యం కొన్ని సమస్యలను స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో అంగీకరించి ఇంత వరకు వాటిపై అమలు కోసం యాజమాన్యం సర్క్యులర్ లు జారీ చేయలేదని ఎఐటియుసి నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా మారుపేర్ల విజిలెన్స్ కేసుల సమస్య, సొంత ఇంటి పథకం, పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ సమస్య, డిస్మిస్ కార్మికుల కు ఒక అవకాశం కల్పించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకుండా నిరక్ష ్యం చేస్తుందని కనుక భవిష్యత్తు కార్యాచరణ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు, ఏఐటియుసి ఈ నెల 18 నుండి 30 వరకు గోలేటి టూ



కొత్తగూడెం బస్ జాతా ప్రారంభం కానుందని, 30న సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించనున్నాం అని ఎఐటియుసి నాయకులు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను, ఏప్రిల్ లో జరగబోయే సమ్మె విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. జరగబోయే ఆందోళన కార్యక్రమంలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని సింగరేణి సంస్థ మనుగడను కాపాడాలని ఎఐటియుసి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి రాము, పిట్ కార్యదర్శిలు నరేష్, సుధీర్, అనంతలక్ష్మి, సూర్యప్రభ, జీవి రమేష్,శ్యాం, శ్రీనివాస్ ,ఎఐటియుసి నాయకులు ప్రశాంత్, నాగయ్యా, సరిత, ప్రవీణ్, వేమనాచారి, లక్ష్మయ్యా తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై ప్రతిఒక్కరికి అవగాహనా అవసరం

## - ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి...
## - జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి ్మ

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 17 ప్రభాతవార్త:**




ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి ్మ అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో ఎయిడ్స్ నిర్మూలనపై జిల్లా స్థాయిలో జరిగిన పోస్టర్ మేళ పోటీలను ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధి ఏ రకంగా వ్యాపిస్తుంది, ఏ రకంగా వ్యాపించదు, అదేవిధంగా వ్యాపించకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలను కూలంకషంగా తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులు జీవితం పట్ల సానుకూల దృక్పథంతో ఉండి చెడు అలవాట్లకు దూరంగా ఉన్నప్పుడు ఇటువంటివి సాధ్యమవుతాయని, జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష ్యం



కోసం కృషి చేస్తూ గెలుపోటములను సమానంగా స్వీకరించాలని విద్యార్థులకు ఉద్బోదించారు. అనంతరం జిల్లా నలుమూల నుండి వచ్చిన 84 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోస్టర్ మేళ కార్యక్రమంలో పాల్గొని పోస్టర్లను తయారు చేసి ప్రదర్శించారు. ఉమ్మడి జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు మేనేజర్ సత్య కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో ఎయిడ్స్ కేసులు అక్కడక్కడ నమోదు అవుతున్నాయని వీటి గురించి తెలుసుకొని నిర్మూలనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పోస్టర్ మేళాలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీలో మొదటి బహుమతి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలంకు చెందిన ఏ.సాగరిక, ద్వితీయ బహుమతి చర్ల జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన ఎం. షర్మిల, తృతీయ బహుమతిని పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాబు క్యాంప్ నకు చెందిన ఏ. ప్రీతం గెలుపొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజ శేఖర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్కే సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తినే ఆహారంలో కల్తీలు ఉంటే సహించం

## - జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్ హెచ్చరికలు...
## - డిప్యూటీ డీఎంహెచ్ఓ కార్యాలయంలో వంటకారులకు శిక్షణ...
## - పాల్గొన్న డిఎమ్హెచ్ఓ తుకారాం రాథోడ్...

**కొత్తగూడెం, మార్చి 17 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలపై వీధి ఆహార విక్రేతలు, రెస్టారెంట్ యజమానులు, వంటకారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పాల్వంచలోని డిప్యూటీ డీఎంహెచ్ఓ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ హాజరై ఆహార భద్రత, పరిశుభ్రత పాటించడం ప్రజారోగ్య పరిరక్షణలో ఎంతో ముఖ్యమని తెలిపారు. ఆహార పదార్థాలను శుభ్రంగా తయారు చేయడం, వంట ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, తాగునీటిని శుద్ధిగా వినియోగించడం, ఆహార పదార్థాలను సరైన విధంగా నిల్వ చేయడం, ఆహార తయారీలో పాల్గొనే వారి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ హైజీన్ ట్రైనర్



నందిని పాల్గొని ఆహార భద్రతా ప్రమాణాలు, పరిశుభ్రత చర్యలు, ఆహార కలుషితాన్ని నివారించే విధానాలపై వివరంగా శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రెస్టారెంట్ యజమానులు, వంటకారులు, వీధి ఆహార విక్రేతలు పాల్గొని శిక్షణ పొందారు. ప్రజలకు సురక్షితమైన, పరిశుభ్రమైన ఆహారం అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# మెడికల్ బోర్డు సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

## - కార్మికుల ఆదాయపు పన్నును యాజమాన్యమే రీయింబర్స్ చేయాలి
## - హక్కుల సాధన కోసం ఏప్రిల్ సమ్మెను విజయవంతం చేయండి
## - ఏఐటీయూసీ కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి



**కొత్తగూడెం, మార్చి 17 ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న మెడికల్ బోర్డు, సొంత ఇల్లు, ఐటీ రీయింబర్స్‌మెంట్ వంటి కీలక సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏప్రిల్ నెలలో సమ్మెకు వెళ్తామని ఏఐటీయూసీ కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి హెచ్చరించారు. వీకే వర్క్‌షాప్‌లో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన అనంతరం పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికులు రక్తాన్ని ధారపోసి సంస్థను లాభాల్లోకి తెస్తుంటే, యాజమాన్యం వారి సంక్షేమాన్ని విస్మరించడం తగదన్నారు. జూలై 2025 నుండి పెండింగ్‌లో ఉన్న మెడికల్ బోర్డులను వెంటనే సమీక్షి ంచి, వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారుల తరహాలోనే కార్మికుల పర్క్స (పెర్క్స) పై పడే ఆదాయపు పన్నును సంస్థే రీయింబర్స్ చేయాలని, సొంత ఇంటి పథకాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు. పేరు మార్పులు, క్యాడర్ స్కీమ్ సవరణల వంటి సమస్యలను పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని, ఇందులో భాగంగా ఈనెల 17 నుండి 31 వరకు గోలేటి నుండి సత్తుపల్లి వరకు ఖబస్ జాతఖ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ ఆఫీస్ బేరర్లు సందేబోయిన శ్రీనివాస్, గుమ్మడి వీరయ్య, పిట్ కార్యదర్శి మధు కృష్ణ, కమిటీ సభ్యులు గుమ్మడి మురళి, రాజ కుమారస్వామి, కరుణాకర్, అశోక్, కిరణ్ కుమార్, దుర్గాప్రసాద్, కల్యాణ్, పీఆర్సీ రెడ్డి, సలిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇఫ్తార్ విందు...

**రుద్రంపూర్, మార్చి 17 ప్రభాతవార్త:**



విభిన్న మతాలు సంస్కృతులలో విరాజిల్లుతున్న భారత దేశంలో ఒకరి పండుగలను మరొకరు పాలుపంచుకోవడం వల్ల మానవుల మధ్య సత్ సంబంధాలు ప్రేమానురాగాలు బలపడతాయి అని కార్పోరేట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సూర్య నారాయణ, సివిల్ ఇంజనీరింగ్ రాం ప్రసాద్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కార్పోరేట్ సివిల్ డిపార్ట్మెంట్ కొత్తగూడెంలో గులాం రబ్బానీ అధ్యక్షతన జరిగిన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ . క్రాంతి, జెటిఓ సాంబశివరావు , శ్రీనివాస్, కార్పోరేటర్ కె.శ్రీనివాస్ రమేష్ ఎఐటియుసి, సోమేష్, మదు ఐన్టీయుసి, సూర్య నారాయణ టిబిజేకేయస్. రుక్మదర్, కిరణ్, నజముద్దీన్, యాసిన్,ఇనయతుల్లాహ్ యూసుఫ్, రెహ్మాన్ అలీ పాల్గొన్నారు.

## హెచ్.పి.వి. వ్యాక్సిన్ సర్వైకల్ క్యాన్సర్ నివారణకు నమ్మకమైన వ్యాక్సిన్

**- డా.డి.రామారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి**

**ఖమ్మం వైద్య విభాగం, మార్చి17(ప్రభాతవార్త):**





క్యాన్సర్ నివారణకు నమ్మకమైన వ్యాక్సిన్ హెచ్.పి.వి.వ్యాక్సిన్ సర్వైకల్ అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. డి. రామారావు అన్నారు. మంగళవారం ఖమ్మం ప్రభుత్వ జనరల్ క్యాన్సర్ నివారణకు నమ్మకమైన వ్యాక్సిన్హాస్పిటల్ లోని ఆరోగ్య మహిళా సెంటర్ వద్ద హెచ్.పి.వి. వ్యాక్సిన్ కార్యక్రమాన్ని 1415 సంవత్సరాల బాలికల కోసం ఏర్పాటుచేయగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు పర్యవేక్షణ చేశారు .హెచ్.పి.వి. వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్, ఇతర సంబంధిత క్యాన్సర్లను నివారించడానికి అత్యంత ప్రభావవంతమైన టీకా. ఇది 1415 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ కారక వైరస్ ల నుండి రక్షణ కల్పిస్తుందన్నారు.జిల్లాలోని 1415 సంవత్సరాల వయసు గల బాలికలు అందరూ తమ తల్లి లేదా తండ్రి వెంట స్కూల్ ఐడెంటి కార్డ్ ( వయసు నిర్ధారణ కొరకు) తప్పక తీసుకుని వచ్చి వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు .చాలా విలువైన ఈ వ్యాక్సిన్ ను బాలికలలో సర్వైకల్ ( గర్భాశయ ) క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ముందస్తుగా నివారించడానికి ఈ వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టాము . ఈరోజు వ్యాక్సిన్ తీసుకున్న బాలికలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డా. డి. రామారావు , ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. నరేందర్, ఆర్.ఎం.ఓ. డా.రాంబాబు హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందజేశారు . అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు తెలంగాణా డయగ్నాస్టిక్ హబ్ ను సందర్శించి అక్కడి సేవలను పరిశీలించారు. పరీక్షలు చేయించుకోడానికి వచ్చిన పేషంట్లతో మాట్లాడారు.




## పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**గాంధీచౌక్,మార్చి 17,(ప్రభాతవార్త):**



కొణిజర్లకు చెందిన నిరుపేద మైనారిటీ విద్యార్థి ఉన్నత విద్యకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూత గా నిలవడం అభినందనీయమని ఖజానా శాఖ ఉపసంచాలకులు వై. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఖజానా శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో షేక్ ఉస్మాన్ కు పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా అందించిన ఇరవైవేలరూపాయల చెక్కును అందజేసి అభినందించారు. కొణిజర్లకు చెందిన నిరుపేద మైనారిటీ వర్గానికి చెందిన షేక్ హసన్, అబ్బాస్బీ దంపతుల కుమారుడు ఉస్మాన్ మధ్యప్రదేశ్ లో ఫోరెన్సిక్ డిగ్రీ చదువుతుండగా, ఆర్థిక చేయూత కై పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించారు.కుటుంబ ఆర్థిక పరిస్థితులు నేపధ్యంలో ఆర్థిక చేయూత కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ అంగీకరించి, ఆమేరకు ఈరోజు చేయూత గా చెక్కు అందజేసింది.ఖజానా శాఖ కార్యాలయంలో ఉప కోశాధికారులు బినాగేంద్రకుమారి, యం వేలాద్రి, బి శారద, వై మంజుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య, విశ్రాంత యంపిఓ డిల్లక్ష్మయ్య పాల్గొన్నారు.

## కరాటే ఓవరాల్ ఛాంపియన్ షిప్‌గా త్రివేణి

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 17, ప్రభాతవార్త:**



రెండు తెలుగు రాష్ట్రాల షోటోకాన్ కరాటే ఛాంపియన్షిప్ 2026 పోటీలను స్థానిక ఎంబి గార్డెన్స్ ఖమ్మం లో, వినోద్ కరాటే అకాడమీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యార్థిని విద్యార్థులు పలు విభాగాలలో బహుమతులను గెలుచుకున్నారు, త్రివేణి కరాటే మాస్టర్ వీరన్న బెస్ట్ రిఫరీ అవార్డును గెలుచుకున్నారు అలాగే త్రివేణి పాఠశాల ఓవరాల్ ఛాంపియన్షిప్ ను గెలుచుకుంది. త్రివేణి పిల్లలు ఈ అవార్డులు గెలుచుకోవడం పట్ల పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేస్తూ ముున్ముందు జాతీయస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రదర్శన చేయాలని ఆకాంక్షి ంచారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ త్రివేణి పిల్లలు చదువులు ఆటపాటల్లోనే కాకుండా ఇలాంటి స్వీయ రక్షణ విద్యల్లో కూడా ముందుంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ వినోద్ పాల్గొని పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో వినోద్ మాట్లాడుతూ కరాటే స్వీయ రక్షణకు అలాగే శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. బహుమతి ప్రదానోత్సవం లో పాఠశాల కరాటే మాస్టర్ వీరన్న వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా పాల్గొని విజేతలైన విద్యార్థులను అభినందించారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 17, ప్రభాతవార్త:**





స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం ముందస్తు రంజాన్ పర్వదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాఠశాల చిన్నారులు తమ మిత్రులకు ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఒకరికొకరు ఖర్జూరాలు,పండ్లు, సేమియాలు అందించి తమ ఆత్మీయ అనుబంధాన్ని చాటారు. మతసామరస్యానికి ప్రతీకగా పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థులు రంజాన్ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రపంచమంతటా మతసామరస్యాన్ని చాటుతూ రంజాన్ వేడుకలను నిర్వహించి తోటి మానవుల పట్ల తమ ఆదరాభిమానాలను ప్రదర్శించే పండుగ రంజాన్ పర్వదినం అని పేర్కొన్నారు. కఠోర ఉపవాసాన్ని ఆచరించి చివరి రోజు ఈద్‌ఉల్‌ఫితర్ పర్వదినాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. ఓర్పు,సహనం, త్యాగనిరతి,పరోపకారం,దానధర్మ భావనలు రంజాన్ పర్వదినం మనకి అందరికీ సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం, మార్చి 17 ప్రభాతవార్త:** భద్రాచలం పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఐటీసీ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై సంక్షి ప్తంగా వివరించారు.

## రంజాన్ ఉపవాస పర్వదినం సందర్భంగా 21వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**ఖమ్మం టౌన్, మార్చి 17, ప్రభాతవార్త:**



ఉస్మాన్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు మరియు మున్సిపల్ వర్కర్లకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అలాగే మదర్సా మజిద్ లకి ఇఫ్తార్ కొరకు ఆర్థిక సహాయం కూడా అందిచడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు , కార్పొరేటర్ మక్బుల్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా దుస్తులను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ఆధ్వర్యంలో తీలిళీ ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాల కాలంలో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. ప్రతి పేద ముస్లిం కుటుంబానికి రంజాన్ తోఫా అందించడంతో పాటు"షాదీ ముబారక్" పథకం ద్వారా పేద కుటుంబాల బాలికల వివాహాలకు ఆర్థిక సహాయం అందించిందని పేర్కొన్నారు. మసీదుల నిర్మాణం, అభివృద్ధికి నిధులు కేటాయించడం, ఇమామ్‌లు మరియు ముయజ్జిన్‌లకు గౌరవ వేతనాలు పెంచి ఇవ్వడం ద్వారా మైనారిటీల పట్ల ప్రభుత్వానికి ఉన్న కట్టుబాటు స్పష్టమైందని చెప్పారు. మైనారిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేసిందని వివరించారు.అలాగే ఉర్దూ భాష అభివృద్ధికి చర్యలు తీసుకోవడం, హజ్ యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, స్వయం ఉపాధి కోసం రుణాలు, సబ్సిడీలు అందించడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టి మైనారిటీల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడిందని తెలిపారు.అంతేకాకుండా మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారు తమ సొంత ఖర్చులతో ప్రతి మసీదు పరిధిలోని పేద ముస్లిం కుటుంబాలకు సేమియా కిట్లను పంపిణీ చేయడం ద్వారా ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రస్తుతం కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నగర ప్రచార కార్యదర్శి షకీనా, డా. ఖిజర్, యూత్ నాయకులు వెంకట్, మహిళా విభాగం లక్ష్మి ్మ, సల్మా, రహిమా, ఫాతిమా, రెహానా తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు



పినపాక, ప్రభాతవార్త, మార్చి 17:

మండల పరిధిలోని జానంపేట గ్రామంలో సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం కొనసాగించడం పై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు ముఖ్య అతిథిగా హాజరై సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. పంటలపై రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించడంతో భూమి సహజ సారాన్ని కాపాడుకోవచ్చని, సేంద్రియ పద్ధతులు రైతులకు దీర్ఘకాలంలో లాభదాయకమని తెలిపారు. సేంద్రియ వ్యవసాయంతో పండించే పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండటంతో పాటు, ఆరోగ్యానికి సైతం మేలు జరుగుతుందని ఆయన అన్నారు. రైతులు సహజ వనరులను వినియోగిస్తూ తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే అవకాశాలు ఉన్నాయని సూచించారు. ఇప్పటికే సేంద్రియ వ్యవసాయం చేపడుతున్న రైతులను అభినందిస్తూ శాలువాలతో వారిని సన్మానించారు. వారి అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేలా ప్రోత్సహించారు. గ్రామంలో రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మండల అధికారి వెంకటేశ్వర్లు, ఏఈవోలు, స్థానిక సర్పంచ్ ఉమా మహేశ్వరి, మల్లారం సర్పంచ్ ఇర్పా సాంబశివరావు, అమరారం సర్పంచ్ ప్రసాద్ పాల్గొన్నారు.




## సేవా రత్న నేషనల్ అవార్డ్ అందుకున్న "తోకల రమేష్"

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 17:



మండలంలోని మల్లెల మడుగు గ్రామ నివాసి, సారపాక ఐటిసి పేపర్ మిల్ ఉద్యోగి, ప్రముఖ కోలాటం మాస్టర్ తోకల రమేష్ మార్చి 15 వ తేదీ ఆదివారం తిరుపతి లోని జి.ఎస్.కె.ఆర్. భవన్ లో జరిగిన దక్షి ణ భారత బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా సేవారత్న జాతీయ అవార్డు ను అందుకున్నారు. బహుజన జాతీయవాది కాన్షీరామ్ జయంతి సందర్భంగా తిరుపతిలో 18వ జాతీయ స్థాయి సాహితీ వేత్తల సదస్సు, అవార్డుల ప్రదానోత్సవ సభను బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. దాదాపు గత దశాబ్ద కాలంగా తోకల రమేష్ చేస్తున్న ప్రాచీన జానపద కోలాట ప్రదర్శనలు, ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు, మహిళా సాధికారిత కోసం ఉచిత కోలాట శిక్షణ తరగతులు, నేటి సమాజ హితం కోసం ఆయన చేస్తున్న ప్రజా అవగాహన కార్యక్రమాలు, యువత గంజాయి, డ్రగ్స్ లకు అలవాటు పడుతున్న నేపథ్యంలో వాటి నివారణ కోసం సదస్సులు వాటిపై తనదైన శైలిలో రచనలు, మహిళలకు, బాలికలకు భరోసా లాంటి కార్యక్రమాలను నిర్వహించడం లాంటి అతని గొప్ప సామాజిక ఆధ్యాత్మిక కళా రంగాల సేవలను గుర్తించి ఈ సేవా రత్న నేషనల్ అవార్డు అందించడం జరిగిందని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తెలిపారు. బహుజన సాహితీ వేత్తలను గుర్తించడమే బి.ఎస్.ఎ. లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి తదితర రాష్ట్రాల డెలిగేట్స్ తో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధులు, పలువురు ప్రముఖులతో పాటు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటీ మెంబర్ దరువు ఎల్లన్న, తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ విష్ణు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కనుకుట్ల విజయ కుమార్, ప్రముఖ అంబేద్కరిస్ట్ ఉద్యమ నాయకులు మామిడిపల్లి బాపన్న, ప్రముఖ రచయిత, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్.డి.వెంకమ్మ, కేరళ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కళారాణి, తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి రాజేషన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ఎన్. వర ప్రసాద్ లతో పాటు వివిధ రాష్ట్రాల, జిల్లాల బాధ్యులు, జాతీయ అవార్డుల సెలెక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. తోకల రమేష్ కు ఈ అవార్డు రావడం పట్ల గ్రామస్తులు, ఐ టి సి సారపాక పరిశ్రమ గుర్తింపు సంఘం అధ్యక్షులు శ్రీ కనకమేడల హరి ప్రసాద్, ఐఎన్టియుసి ప్రెసిడెంట్ గోనె రామారావు మరియు వివిధ సంఘాల నాయకులు తోటి ఉద్యోగులు అభినందించారు.

## యువ చైతన్యం అవసరం

**- విద్యార్థుల్లో పార్లమెంటరీ వ్యవస్థను రక్షించుకోవాలి**

**- జిల్లా ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ వేముల కామేశ్వరరావు**



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16:

నేటి పార్లమెంటరీ వ్యవస్థ కొనసాగాలంటే యువత పూర్తి అవగాహనతో ఉన్నప్పుడే సాధ్యమవుతుందని, యువత పార్లమెంటరీ ఎన్నిక విధానానికి దూరంగా ఉంటే ప్రజాస్వామ్యం మనుగడకి ప్రమాదకరంగా ఉంటుందని, యువ చైతన్యం అవసరం జిల్లా ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ వేముల కామేశ్వరరావు అన్నారు. ఆయన మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2026 జిల్లాస్థాయి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా నేటి యువత అనేక రకాల ఆకర్షణలకు లోనై అనేక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండడం లేదని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తూ భారత పార్లమెంటరీ వ్యవస్థను బలపరచటంలో కీలకమైన పాత్ర వహించాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు ప్రిన్సిపల్ దొడ్డి భద్రయ్య మాట్లాడుతూ జిల్లాస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరుకు రావటం చాలా గర్వకారణం అని ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ముఖ్యంగా మణుగూరు ప్రాంతంలో రాజకీయ చైతన్యం అధికంగా కలిగిన ప్రాంతంగా ఉందని ఈ ప్రాంతంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులు కూడా భవిష్యత్ పార్లమెంటరీ విధానాన్ని అర్థం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పార్లమెంటరీ వ్యవస్థను రక్షించుకోవాలని చైతన్యం చూస్తుంటే భవిష్యత్తులో ఇటువంటి అనేక రకాల కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించడానికి నిరంతరం ప్రయత్నం చేస్తామని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ పొక్కిలి భాస్కరరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సత్య భాస్కర్, సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు మెంబర్ మానస, కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్ రమేష్ బాబు, డాక్టర్ అశోక్ శివ కుమార్, డాక్టర్ సాంబమూర్తి, నాగిరెడ్డి, కారం శిరీష, సువర్ణ, బుర్గుల సతీష్, శ్రీకళ, నవీన్, స్నేహ అధ్యాపకేతర సిబ్బంది నరసింహారావు, కవిరాజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా పీకేఓసీ డీప్ సైడ్ బ్లాక్ సింగరేణికే కేటాయించాలి

**- ఈ నెల 18న శ్రీరాంపూర్‌లో సేవ్ సింగరేణి జాత ప్రారంభం**

**- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య**



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 17:

మణుగూరు ఏరియా పీకేఓసీ డీప్ సైడ్ బ్లాక్ సింగరేణికే కేటాయించాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామనిసింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య అన్నారు. ఆయన మంగళవారం సింగరేణి కాలరి స్ వర్కర్స్ యూనియన్( ఏఐటీయూసీ) గుర్తింపు కార్మిక సంఘం కేంద్ర కమిటీ పిలుపుమేరకు మణుగూరు ఏరియా లోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ల వద్ద అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థను రక్షించేందుకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సేవ్ సింగరేణి జాతను 18వ తేదీన శ్రీరాంపూర్ లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సింగరేణిలోకార్మికుల సమస్యలు ఇక్కడి అక్కడే పేరుకుపోయి ఉన్నాయని అన్నారు. బాధ్యతగల గుర్తింపు కార్మిక సంఘం గా స్ట్రక్చర్ కమిటీ సమావేశాలలో అనేక సమస్యలు ప్రస్తావించగా యాజమాన్యం ఒప్పుకొని అంగీకరించి అమలు జరపడం లేదని అన్నారు. దాదాపు 11 నెలల నుండి మెడికల్ అన్ఫిట్ నిలిచిపోయిందని, అన్ఫిట్ అయిన డిపెండెంట్ లు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోయిందని దాని ఫలితంగా సంస్థ ఇబ్బంది కర పరిస్థితులను ఎదుర్కొంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి చెల్లించాల్సిన బకాయిలు 51 వేల కోట్లు వెంటనే చెల్లించాలని అన్నారు. సంస్థ ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతున్న మేనేజ్మెంట్ గత సంవత్సరం లాభాలకు లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. కొత్త బొగ్గు బావులు ఓపెన్ చేసిసింగరేణి సంస్థను రక్షి ంచాలని తద్వారా సింగరేణిలో ఉపాధి పొందుతున్న కార్మికులకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అలాగే సింగరేణి ప్రాంతంనకు చెందిన బొగ్గు బ్లాక్ లన్ని సింగరేణికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిస్మిస్ అయిన కార్మికులందరికీ పునర్ నియామకం చేసి మస్టర్ల నిబంధనను తొలగించాలని అన్నారు. కార్మికులకు సంబంధించిన అన్ని క్యాడర్ స్కీమ్ సమీక్షి ంచి సవరించాలని అన్నారు. కార్మికుల కు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య సదుపాయం హైదరాబాద్ లో కల్పించాలని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని అన్నారు. సుటబుల్ ఎంప్లాయిమెంట్ కింద మైనింగ్, ఈ అండ్ ఎం సూపర్వైజర్ కి, టెక్నీషియన్స్ కి అగ్రిమెంట్ ప్రకారం సూటబుల్ జాబ్ ఇవ్వాలని ఎస్ 1 సర్క్యులర్ రద్దు చేయాలని, అలియాస్, మారుపేరులతో ఉన్న డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ కంపెనీ చెల్లించాలని, కార్మికుడికి సొంత ఇంటి పథకం అమలు చేయాలని, ఎన్ సి డబ్ల్యూ ఏ ట్రాన్స్ఫర్ పాలసీని రద్దు చేయాలని, ఓపెన్ క్యాపిటల్ దంపర్లు దోజర్లు, అండర్ గ్రౌండ్లలో హెచ్ డి ఎల్, ఎస్ డి ఎల్, రక్షణ పరికరాలను కొత్తవి కొనుగోలు చేయాలని, పై చదువులు చదువుకునే కార్మికులకు ఎన్ఓసి ఇవ్వాలని, ఉత్పత్తి ఉత్పాదన పెంచేందుకై కార్మికులకు ఇన్సెంటివ్ స్కీం అమలు చేయాలని అన్నారు, సింగరేణి సంస్థకు చెందిన టెండర్లలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి, యాజమాన్యం స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఒప్పందం చేసుకొని అమలు చేయని డిమాండ్ల సాధన కోసం, సింగరేణిని రాజకీయ జోక్యం నుండి కాపాడుకొని సంస్థ రక్షణకై మనుగడ కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సేవ్ సింగరేణి జాత మార్చి 18న ప్రారంభమై సింగరేణిలోని 12 డివిజన్లో నుండి అన్ని బావులలో కార్మికులను చైతన్యపరచి ఈ నెల 30వ తేదీన కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. కార్మికులందరూ ఈ యొక్క సేవ్ సింగరేణి జాతాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మేనేజ్మెంట్ స్పందించని పక్షంలో అన్ని సంఘాలను కలుపుకొని సింగరేణి సంస్థ రక్షణ కొరకై సమ్మెకు పిలుపునిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మేకల ఈశ్వర్ రావు, వైస్ ప్రెసిడెంట్, ఎం.వి.రాం నర్సయ్య, ఆఫీస్ బేరర్ లు ఆవుల నాగరాజు, ఆధర్ల సురేందర్, గోలి గంగాధర్ రావు, బి సురేందర్ రావు, శనిగరం కుమారస్వామి, ఆడెపు రాజశేఖర్, పీట్ సెక్రటరీలు ఆంతోటి రవికుమార్, గుంపెన శ్రీనివాసరావు, సాయి ప్రకాష్ చారి, బి రవి, జానకి ప్రసాద్, రాజేందర్, మిట్టపల్లి వెంకటేశ్వర్లు, దరిపల్లి వెంకటేశ్వర్లు, ఇమాముద్దీన్, కిషోర్ బాబు, తెన్నేటి నారాయణ, వైరి వెంకటేశ్వర్లు, దండు విజయ్ పాపారావు, నాగుల సతీష్ హుస్సేన్, కళ్యాణం రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీల వెంటనే అమలు చేయాలి

**- మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో బిజెపి నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 17:

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు మండల బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో డీ టీ రామారావుకు వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు , మండల అధ్యక్షులు పట్టా బిక్షపతి , జిల్లా సీనియర్ నాయకులు దాట్ల రామకృష్ణ రాజు , కుంజ రామకృష్ణ , కామసాని వీర మధుసూదన్, మణుగూరు మండల కార్యదర్శి రావులపల్లి వెంకటేశ్వర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారం కోసం గనులపై ధర్నాలు

- సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలించాలి
- ఏప్రిల్‌లో తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయండి
- డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య

ఇల్లెందు అర్బన్,మార్చి 17, ప్రభాతవార్త :







ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆద్వర్యంలో మంగళవారం ఉదయం ఇల్లందు ఏరియా జెకెఓసి, కెఓసి, ఎస్ అండ్‌పీసీ ,ఏరియా హస్పిటల్, ఏరియా వర్క్ షాప్, ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ లవద్ద పెండింగ్ సమస్యలు పరిష్కారించాలని కార్మికులు ధర్నాలు నిర్వహించి సంబదిత అధికారులకు వినతీపత్రాలు అందజేశారు. ఏరియా వర్క్ షాప్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు పాల్గొని ప్రసంగించారు జెకెఓసి లో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ పాల్గొన్నారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక వర్గం ఐఖ్య పోరాటాలతో తిరిగి సాధించుకున్న మెడికల్ బోర్డు నిర్వహణను గత సంవత్సరం ఏసీబీ కేసు నమోదైందని సాకుగా చూపుతూ నిలిపివేయడం తీవ్రంగా ఖండనీయమని ఆయన పేర్కొన్నారు.సుమారు పది నెలలుగా అనారోగ్య కారణాలతో డ్యూటీలు చేయలేక మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులను పిలవకపోవడం, పైగా వారిపై నిబంధనల పేరుతో చర్యలు తీసుకోవడం దుర్మార్గ చర్య అని అన్నారు. గుర్తింపు సంఘంగా ఈ సమస్యను ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పుడు పాత పద్ధతిలో మెడికల్ బోర్డును కొనసాగిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆచరణలో అమలు చేయడంలో యాజమాన్యం విఫలమైందని తెలిపారు.ప్రస్తుతం మెడికల్ అన్ఫిట్ అయిన కార్మికుల డిపెండెంట్లు ట్రైనింగ్‌కు సిద్ధంగా ఉన్నవారు సింగరేణి వ్యాప్తంగా సుమారు 300 మంది ఉన్నారని, వారి కుటుంబాలను ఆర్థికంగా మరియు మానసికంగా యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తోందని వారు తెలిపారు.ఎఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం ఒప్పుకున్న ఒప్పందాలను అమలు చేయకపోవడం, సింగరేణిలో రాజకీయ జోక్యం పెరగడం, కమిటీల పేరుతో కాలయాపన చేయడం జరుగుతోందని విమర్శించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త గనులు ప్రారంభం కాకపోవడం, పాత గనులు మూతపడటం, అలాగే ప్రభుత్వం నుండి రావాల్సిన ..50 వేల కోట్ల బకాయిలు రాకపోవడం వల్ల సింగరేణి ఆర్థిక పరిస్థితి దిగజారుతోందని పేర్కొన్నారు. ప్రారంభించాల్సిన బొగ్గు గనులను ప్రారంభించకుండా కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉందని సాకుతో యాజమాన్యం చేతులెత్తేయడం సమంజసం కాదని రాజ్‌కుమార్ అన్నారు.అలాగే సింగరేణి వ్యాప్తంగా జెఎంఈటిలు గా పనిచేస్తున్న వారికి ఓవర్‌మెన్ ప్రమోషన్లు కల్పించాలని, ఎస్ పీసీ, పిఓఏ, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్స్ తదితర విభాగాలలో ఖాళీలను అంతర్గత ఉద్యోగులతోనే భర్తీ చేయాలని, అన్ని క్యాడర్ స్కీములను సవరించాలని డిమాండ్ చేశారు. సాధారణ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు మరియు హైపవర్ కమిటీ నిర్ణయించిన జీతాలు అమలు చేయాలని కోరారు.సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం కారణంగా జరిగిన కుంభకోణాలు, అవినీతి టెండర్లు, ఉత్పత్తి అవకతవకలపై విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్లానింగ్ లోపాల వల్ల జరిగిన కోట్లాది రూపాయల నష్టంపై మరియు నైనీ బ్లాక్ విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.కార్మిక సమస్యల పరిష్కారం కోసం మార్చి 18న శ్రీరాంపూర్ ఏరియా నుండి ప్రారంభమయ్యే సేవ్ సింగరేణి జాతా ద్వారా అన్ని ఏరియాలలో కార్మికులను చైతన్యపరుస్తూ మార్చి 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద జరిగే జాతా ముగింపు సభను జయప్రదం చేయాలని వారు కోరారు. అదే విధంగా ఏప్రిల్ నెలలో తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చెసారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ సహయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు,బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బానొత్ బాలాజీ, ఫిట్ కార్యదర్శులు మాలోత్ హరిసింగ్, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, దాట్ల వేంకటేశ్వర్లు,నూనె శ్రీనివాస్, వి జయరాజ్, రంజిత్ కుమార్ ,వెంకట్ రెడ్డి ,పి యుగేందర్,మంగపతి రావు, గుగ్గిల్ల శ్రీనివాస్, చంద్ర ప్రకాష్, చిక్కా శ్రీనివాస్, చాంద్ పాష, వీరస్వామి, రేవంత్,బొల్లెద్దుల శ్రీనివాస్, సర్వర్, విష్ణువర్ధన్, సిస్టర్ అనిత, సిందు, శ్వేతా, జరినా, పద్మ, స్వరూప, సోని తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ప్లేయింగ్ లెవెన్ క్రీడాకారులు అజ్మీర వంశీకి ఘన సన్మానం

**ఇల్లందు అర్బన్, మార్చ్ 17, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన పురపాలక ఎన్నికల్లో ఇల్లందు మున్సిపాలిటీ మూడో వార్డు నుండి అత్యధిక మెజారిటీతో ఘనవిజయం సాధించిన కౌన్సిలర్ అజ్మీర వంశీకి ప్లేయింగ్ లెవెన్ సభ్యులు, తోటి క్రీడాకారులు ఆదరణతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులు మాట్లాడుతూ, అజ్మీర వంశీ సాధించిన విజయం యువతకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. క్రీడల ద్వారా వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, ఆరోగ్యవంతమైన జీవన విధానం సాధ్యమవుతుందని, అందుకు యువత ముందుండాలని సూచించారు.ఈ సందర్భంగా అజ్మీర వంశీ మాట్లాడుతూ, తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సేవకే తన విజయం అంకితం అని అన్నారు. యువత అనవసర కార్యకలాపాలకు దూరంగా ఉండి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, గ్రామం మరియు పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా, క్రీడాకారులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, అవసరమైతే ఎమ్మెల్యే కోరం కనకయ్యతో చర్చించి తక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. క్రీడా వసతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని కూడా ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్లేయింగ్ లెవెన్ సభ్యులు, పలువురు క్రీడాకారులు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన..

- సేవల నాణ్యతపై సమగ్ర సమీక్ష
- రెండు రోజుల్లో మార్పు లేకపోతే గుర్తింపు రద్దు
- ఏకలవ్య పాఠశాల ఏజెన్సీకి కలెక్టర్ హెచ్చరిక

**గుండాల, మార్చి 17 ప్రభాతవార్త :** మండలంలో ప్రభుత్వ సేవల నాణ్యతను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా విద్య, వైద్యం, పశుసంవర్ధక, పరిపాలన రంగాలకు సంబంధించిన పలు సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సమయానికి నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. మండలం లోని ముత్తాపురం గ్రామంలోని ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులు, ఆర్ఓ వాటర్ ప్లాంట్, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, కంప్యూటర్ ల్యాబ్ తదితర సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, పాలు సరఫరా, పరీక్షల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.పరిశీలనలో పాఠశాలలో పరిశుభ్రత లోపాలు, కిచెన్ షెడ్‌లో అస్వచ్ఛత, వంట ప్రాంగణంలో నిరక్ష ్య నిర్వహణ, సిబ్బంది కొరత, కంప్యూటర్ ల్యాబ్‌లో దుమ్ము పేరుకుపోవడం, మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడం వంటి అంశాలను గమనించి కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించిన కలెక్టర్, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, "రెండు రోజుల్లో పాఠశాలలో ఉన్న అన్ని లోపాలను పూర్తిగా సరిచేయాలి. లేనిపక్షంలో ఏజెన్సీ గుర్తింపును రద్దు చేసి బ్లాక్‌లిస్ట్‌లో చేర్చే చర్యలు తీసుకుంటాం" అని కఠినంగా హెచ్చరించారు. ఉదయం వండిన ఆహారాన్ని సాయంత్రం వరకు నిల్వ ఉంచకుండా, ప్రతి భోజనం తాజాగానే వండించి నాణ్యతతో అందించాలని స్పష్టం చేశారు.అనంతరం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న 108 అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి వారు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రధానంగా వచ్చే కేసులు, అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలిస్తున్న ఆసుపత్రులపై ఆరా తీశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల గది, ఇంజెక్షన్ రూమ్, స్టోర్ రూమ్,





రక్త పరీక్షల గది తదితర విభాగాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లను సమగ్రంగా తనిఖీ చేశారు. డెంగ్యూ పరీక్ష కిట్ల లభ్యతపై విచారించి, అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.మందుల పంపిణీ గదిలో సిబ్బంది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, కారణాలను ప్రశ్నించారు. మందుల నిల్వ గదిని పరిశీలించి గడువు తేదీలను తనిఖీ చేశారు. మందుల నిల్వ గదిలో ఎయిర్ కండిషనింగ్ సదుపాయం కల్పించడం తో పాటు ఫార్మసిస్ట్‌ను నియమించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజలకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి. అత్యవసర సేవల్లో ఎలాంటి నిరక్ష ్ల ఉండకూడదు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని వడదెబ్బకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలి" అని తెలిపారు.గుండాల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షి ంచారు. నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా నిర్దిష్ట గడువులో కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న ఆర్ఓ ప్లాంట్ రెండు సంవత్సరాలుగా పనిచేయకపోవడాన్ని గమనించి, ఇప్పటికే మంజూరైన కొత్త ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.కిచెన్ షెడ్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. వంటకు మినరల్ వాటర్ వినియోగించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలపై వివరాలు తెలుసుకుని, హిందీ పరీక్షకు శుభాకాంక్షలు తెలియజేశారు. డైనింగ్ హాల్ మంజూరుకు సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించి త్వరలోనే అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు.పర్యటనలో భాగంగా ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మందుల నిల్వలు, రికార్డులు, సిబ్బంది హాజరు, పశువులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై సమీక్షి ంచారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలు పశువులపై ఆధారపడి జీవిస్తున్నందున, పశువులకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, టీకాలు సమయానికి వేయించడం, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధక సేవలను బలోపేతం చేసి పశుపాలకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది క్రమం తప్పకుండా పర్యటిస్తూ పశువుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షి ంచాలని ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ ఖాసీమ్, మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ ఖాన్, ఎంపీడీవో బాలరాజు, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ నితిన్ సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ సుధీర్, కస్తూరిబా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రావణ సంధ్య, బోధన సిబ్బంది, వైద్య సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంక్షోభంలో కూరుకుపోతున్న వ్యవసాయ రంగం

అశ్వారావుపేట రూరల్, మార్చి 17 ప్రభాతవార్త:
పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, ఫలితంగా రైతులు తమ భూములను కోల్పోయి కూలీలుగా మారుతున్నారని అఖిల భారత



ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐపికెఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం అశ్వారావుపేటలోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రభాకర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా పాలకులు స్వదేశీ వ్యవసాయ విధానాలను విస్మరించి, సామ్రాజ్యవాద, స్వదేశీ గుత్త పెట్టుబడిదారుల లాభాల కోసమే పనిచేస్తున్నారని విమర్శించారు. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్ పోటీని తట్టుకోలేక రైతాంగం దివాలా తీస్తోందన్నారు. ఈనెల 21న అశ్వారావుపేట సత్యసాయి కళ్యాణ మండప ంలో జరిగే ఏఐపీకేఎంఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాడిస లక్ష్మణరావు, వాసం బుచ్చిరాజు, కుంజా అర్జున్, కంగాల మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణ

అశ్వారావుపేట అర్బన్, మార్చి 17 ప్రభాతవార్త:
అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని మోడల్‌కాలనీలో గల



అంగన్‌వాడీ కేంద్రానికి దాత కుర్చీలు వితరణగా అందజేశారు. గ్రామానికి చెందిన నిమ్మగడ్డ మోహన్ చౌదరి కేంద్రానికి ఉపయోగ పడే విధంగా ఏర్పాటు చేసిన కుర్చీలను మంగళవారం కేంద్రంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నార్లపాటి మహేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జాఫియా, అంగన్‌వాడీ టీచర్ సౌదా, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థికి ఘన సన్మానం

దమ్మపేట, మార్చి 17 ప్రభాతవార్త:
మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్కారం పూర్వ విద్యార్థి కొవల ముత్యాలరావు జేఎన్టీయూ హైదరాబాద్ నందు పోస్టు గ్రాడ్యుయేషన్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి ,తద్వారా ఇస్రో తిరువనంతపురం నందు జూనియర్ రీసెర్చ్ స్కాలర్ గా ఎంపికయ్యారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో ) తిరువనంతపురంలో గల విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం (వి ఎస్ ఎస్ సి) నందు జూనియర్ రీసెర్చ్ స్కాలర్ (జే ఆర్ ఎఫ్)గా ఎంపికైన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్కారం పూర్వవిద్యార్థి కొవల ముత్యాలరావును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మంగళవారం అభినందనలతో ఘనంగా సన్మానించారు.



## ప్రక తి వ్యవసాయ మిషన్‌పై ప్రారంభం

అశ్వారావుపేట రూరల్, మార్చి 17 ప్రభాతవార్త:
వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ప్రక తి వ్యవసాయ మిషన్‌పై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈక్రమంలో మంగళవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ప్రత్యేక కారదర్శి సురేంద్రమోహన్ ఐఏఎస్, వ్యవసాయ



డైరెక్టర్ గోపి ఐఏఎస్ ఈ కార్యక్రమం లో పాల్గొని జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మిషన్ అమలు కొరకు ముందుకు వచ్చిన అనంతారం, నందిపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు. నారాయణపురం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ రైతులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రవి కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు రవీంద్రరావు, సూరిబాబు, షకీరా భాను,మల్లయిగూడెం రైతు దార ప్రసాద్, నాబార్డ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, నందిపాడు, అనంతారం ప్రకృతి వ్యవసాయ రైతు సోదరులు పాల్గొన్నారు.

## ముస్లిం లకు ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ నాయకులు

వైరా టౌన్ మార్చి 17 (ప్రభాతవార్త)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికార పూర్వకంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం సోదరులకు భోజనాలను అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణుస్లింలా పవిత్ర మాసం రంజాన్ అని, రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు నెల రోజుల



పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో, నిష్ఠగా ఉపవాస దీక్ష చేస్తారని అన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెల అయిన పవిత్ర రంజాన్ మాసంలో రోజువారీ ఉపవాసాన్ని ముగించడానికి, సూర్యాస్తమయం తర్వాత మగ్రిబ్ ప్రార్థన అనంతరం తీసుకునే పండ్లు, ఫలహారం భోజనమే ఇఫ్తార్ అని తెలిపారు.రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జిలదావత్‌ఇఇఫ్తార్'ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విందులో అధికారుల తో పాటు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని,ఉపవాస దీక్షనువిర మింపజేశారు.ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి కట్ల రంగా రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బొళ్ళ గంగారావు, వీరం శెట్టి సీతారా ములు, ముళ్ళపాటి సీతారాములు, శీలం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.




## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న తాటి

దమ్మ పేట రూరల్ మార్చి 17 ప్రభాతవార్త :
మండల పరిధిలోని గొర్రెగుట్ట గ్రామంలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి 11 వార్షికోత్సవ వేడుకలో అశ్వారావుపేట



నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి రూ :5000/ వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. పూజా కార్యక్రమానంతరం ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో చైర్మన్ అడపా రామకృష్ణ, ఓబులేని సత్యం, పుండరీకాక్ష, దనేకుల కృష్ణారావు, పైడి లక్ష్మణ్, వాడే వీరస్వామి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆరఎఫ్ దరఖాస్తులు అందజేసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మార్చి 17 ప్రభాతవార్త:
రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో సచివాలయంలో అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన అనారోగ్య బాధితులు ముఖ్యమంత్రి సహాయ



నిధి సిఎంఆరఎఫ్ కోసం అర్జీచేసున్న దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అందజేశారు. మంగళవారం హైదరాబాద్‌లో వెళ్ళిన ఆయన అశ్వారావుపేట నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన మొత్తం 65 దరఖాస్తులను ఎమ్మెల్యే స్వయంగా సేకరించి, బాధితులకు అత్యవసర వైద్య సహాయం అందేలా చర్యలు చేపట్టారు. తీవ్రమైన అనారోగ్యాలతో బాధపడుతూ ఖరీదైన చికిత్స అవసరమైన వారికి ఈ నిధి ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో వైద్య ఖర్చులు అధికంగా ఉండటం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంగా నిలుస్తోందన్నారు.

## కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో నేటి నుండి ఉగాది జాతర మహోత్సవ ములు

కామేపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 20వ,తేదీ వరకు ఉగాది జాతర మహోత్సవములు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి కొండ కింది వేణుగోపాలచార్యులు మంగళవారం తెలిపారు.ఆలయం వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మహోత్సవములు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.18న మామిడి తోరణాలు అలంకరణ,విఘ్నేశ్వరుని పూజ,19న అభిషేకాలు, కుంకుమ పూజ, వాహన పూజ, 20న జాతర, పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తుందన్నారు.జాతర మహోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించడం జరిగిందని తెలిపారు.జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్టు తెలిపారు.భక్తులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని మహోత్సవములను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో పూజారి బాచి మంచి పుల్లయ్య శర్మ,జూనియర్ అసిస్టెంట్ బి.వరప్రసాద్, సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా భూదేవి శ్రీదేవి శ్రీనివాసుల కళ్యాణం

### కనురాల తిలకించిన భక్తులు కళ్యాణం

### కమనీయం మహాలక్ష్మి అమ్మవారి ఊరేగింపు

*వైరా టౌన్ మార్చి 17 (ప్రభాతవార్త)*

వైరా లోని హనుమాన్ బజార్ లో ఉన్న శ్రీ మహాలక్ష్మీ ్మ అమ్మవారి దేవాలయంలో 23 వార్షికోత్సవం మూడు రోజులు పాటు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం 9 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. వేదమంత్రాలు భాజా భజంత్రీలు నడుమ కళ్యాణోత్సవం మహాలక్షి ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన మండపంలో ఉత్సవాలను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్ర ప్రకారం పూజ నిర్వహించి కళ్యాణ ఉత్సవం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో స్వామివారికి నంబూరు రామారావు శ్రీదేవి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామివారి విగ్రహాలను వారి అందించారు అనంతరం అర్చకులు బ్రహ్మశ్రీ రంగు భట్ల రాజశేఖర్ శర్మ, ఆలయ అర్చకులు తిరునగరి రాము శ్రీనివాస కళ్యాణం నిర్వహించి భక్తులకు సకల శుభాలు కలగాలని కళ్యాణ వేడుక విశేషాలను భక్తులకు వివరించారు. ఈ కళ్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీదేవిభూదేవి శ్రీనివాసుల కళ్యాణం తిలకించి పునీతులయ్యారు. అత్యంత వైభవపేతంగా జరిగిన కళ్యాణ వేడుకల్లో 20 జంటలు పీటల మీద కూర్చుని కళ్యాణ నిర్వహించారు అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ తిరుపతి శివకుమారి శ్రీనివాసరావు దంపతులు ఓర్సు శీను తదితరులు పాల్గొన్నారు. మహా ఊరేగింపు శ్రీ మహాలక్షి ్మ అమ్మవారి ఊరేగింపు మేళతాళాలతో మంగళ వాయిద్యములతో కోలాట ఆటపాటలతో వైరా పట్టణ పురవీధుల్లో భారీ లైటింగ్ లు మధ్య ఆలయ అభివృద్ధి కమిటీ మరియు ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నవోదయకు ఒలంపియాడ్ పరీక్షల్లో బాలభారతి విద్యార్థుల ప్రతిభ

*తల్లాడ, మార్చి 17, ప్రభాతవార్త*

జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో బాలభారతి విద్యాలయంకు చెందిన రమణ రాజి ఆరవ తరగతిలో ప్రవేశానికి ఉత్తీర్ణత సాధించింది. అలాగే ఐదవ తరగతి విద్యార్థులకు నవోదయ మరియు సైనిక్ పరీక్షలకు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడంతో విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ తెలిపారు. అలాగే ఎడ్యురా నైట్ ఒలంపియాడ్ ఫైనల్ పరీక్షల్లో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థులు కోటగిరి వేదార్యన్, సుంకర సాయి హర్షిత్ ఉత్తీర్ణత సాధించి సిల్వర్ మెడల్స్ మరియు నగదు బహుమతి సాధించారని కరస్పాంటెంట్ కోటగిరి తెలిపారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే పోటీ పరీక్షలో విజయం సాధించడం పట్ల ఎంఈఓ ఎన్. దామెదర ప్రసాద్, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.







## రైతులు వాతావరణానికి అనుకూలంగా పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలి

### ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ విస్తరణ అధికారి డాక్టర్ యాకాద్రి రైతులకు సూచించారు

*వైరా టౌన్ మార్చి 17 (ప్రభాతవార్త)*





వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళా రైతు సదస్సును ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ విస్తరణ అధికారి డాక్టర్ ఎం యాకాద్రి, అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కిసాన్ మేళ రైతు సదస్సులో వారు మాట్లాడుతూ రైతులు అపరాలు కంది పెసర పత్తి మొక్కజొన్న పంటలు పామ్ ఆయిల్ సాగుపై అవగాహన పెంచుకోవాలని కోరారు. శాస్త్రవేత్తల సలహాలతో పంటలు సాగు చేయాలని కోరారు. వాతావరణానికి అనుకూలంగా సాగు చేసే పంటలు అధిక దిగుబడులు నిస్తుందని తెలిపారు. కిసాన్ మేళాలో రైతులకు వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ను యూనివర్సిటీ విస్తరణ అధికారి డాక్టర్ ఎం యాదాద్రి ప్రారంభించారు. ఎగ్జిబిషన్లో పలు కంపెనీల కు చెందిన విత్తనాలు ఎరువులు పురుగుమందులు పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి పుల్లయ్య, ప్రోగ్రాం నిర్వాహకులు డాక్టర్ దేవి, శాస్త్రవేత్తలు ప్రశాంతి, పని శ్రీ చైతన్య, పావని, యాదగిరి, మధుసూదన్, కరుణ శ్రీ, కెవికె శాస్త్రవేత్తలు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సాగర్ నీరు విడుదల చేసి ఎండుతున్న పంటలను కాపాడండి

*తల్లాడ, మార్చి 17, ప్రభాతవార్త*

నిరంతరాయంగా సాగర్ నీరు విడుదల చేసి ఎండుతున్న పంటలను కాపాడాలని రైతు సంఘం తల్లాడ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్ఎస్పి కార్యాలయం వద్ద ఏఈకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వారబంధీ అని చెప్పి ఇప్పటికీ 12 రోజులు గడిచినా నీళ్ళు విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోయి నష్టం జరిగిందని వెంటనే నీరు విడుదల చేసి పంటలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు మోహన్, కళ్యాణపు కృష్ణయ్య, అయినాల రామలింగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, కట్టా దరగయ్య, మన్నేపల్లి అర్జున్‌రావు, ఐలూరి రామిరెడ్డి, కొమ్మినేని రాంబాబు, బూమా శ్రీనివాసరావు, గుండ్ల నాగయ్య, ఉప్పెర్ల నర్సిరెడ్డి, దామారపు బుజ్జి, చల్లా నాగేశ్వరరావు, పులి వెంకట నర్సయ్య, సోదా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.






## కోమట్ల గూడెం పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

*కారేపల్లి మార్చి17ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం సింగరేణి మండలం కోమట్ల గూడెం గ్రామపంచాయతీలో సర్పంచి ఎర్రి పోతుల జయసుధ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి బానోతు ఉషారాణి పర్యవేక్షణలో పారిశుధ్య పనులు ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ



గ్రామ పంచాయతీల సంక్షేమం కోసం ప్రభుత్వ నిర్వహిస్తున్న కార్యాచరణ ప్రణాళికను విజయవంతమయ్యేలా ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ప్రధానంగా పరిసరాల పరిశుభ్రత లో ప్రజలు పంచాయతీ సిబ్బందికి సహకరించాలన్నారు. గ్రామాల్లో ప్రజలు తమ ఇంటి నుండి వాడుకనీరు రహదారుల పైకి రాకుండా ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇళ్ల పరిసరాల్లో ఖాళీ స్థలాలు ఉంటే వాటిలో చెత్తాచెదారాన్ని సంబంధిత యజమానులే తొలగించాలన్నారు. లేకపోతే ఖాళీ స్థలాలను గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకొని ఫినిషింగ్ ఏర్పాటు చేస్తుందన్నారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా బోర్ల మరమ్మత్తులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. వేసవికాలంలో ప్రజలు నీటి ఎద్దడి ఎదుర్కోకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

### అంగన్వాడి కేంద్రం కి విద్యుత్ సరఫరా

### పరిసరాలు పరిశుభ్రతగా ఉండాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ

*వైరా టౌన్ 17 మార్చి (ప్రభాత వార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ మీటర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, మంగళవారం వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్షి ్మ కి విద్యుత్ శాఖ డీఈ రమేష్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం అభివృద్ధికి కౌన్సిలర్ వరలక్షి ్మ కృషి చేస్తున్నారు. ఇటీవల ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా వార్డులో పర్యటించిన జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ దృష్టికి కౌన్సిలర్ వరలక్షి ్మ అంగన్వాడి కేంద్ర సమస్యలను వివరించారు. అందులో భాగంగా మంగళవారం అధికారులు అంగన్వాడి కేంద్రానికి కావలసిన విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లకు సంబంధించిన వస్తువులను తీసుకురావడం జరిగిందని ఆమె అన్నారు, అంగన్వాడి కేంద్రం శుభ్రత అవసరమని పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని చైర్ పర్సన్ చంద్రకళ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణా, ఉంద్రు శ్యామ్ బాబు ,మాజీ కౌన్సిలర్ గూగులోత్ లక్షీ ్మబాయి, పొదిలి హరినాథ్, తేజ వత్ నాగేశ్వరావు, గుగులోత్ విజయ్, తాడి రాజు, పృద్వి, ఖాజా, లైన్ ఇన్స్పెక్టర్ జార్జి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలోఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీల నిరసన..

## - హెచ్ఓడిలకి మెమోరాండం ఇచ్చిన ఏఐటీయూసీ...

**సత్తుపల్లి మార్చి 17 ప్రభాతవార్త:**



సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జే వి ఆర్ ఓ సి, కిష్టారం ఓసి , సమంత సి హెచ్ పి ల వద్ద ఏఐటియుసి కేంద్ర నాయకత్వం పిలుపుమేరకు మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి హెచ్ ఓ డి లు రాజేశ్వరరావు, బుడగం రామకృష్ణ, సోమశేఖర్లకులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగినది. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని గుర్తింపు సంఘం అయినా ఎఐటియుసి తో స్ట్రక్చర్ సమావేశంలో ఒప్పుకున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని . జె.వి.ఆర్ ఓసినందు ఎఐటియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ దారా భీమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏరియా బ్రాంచ్ కార్యదర్శి



సముద్రాల సుధాకర్ మాట్లాడుతూ గత రెండేళ్లుగా పెండింగ్లో ఉన్న అనేక సమస్యలు గత ఎనిమిది నెలలుగా పెండింగ్లో ఉన్న మెడికల్ బోర్డు పునరుద్ధరణ, కార్మికుల సొంతింటి పథకం మారుపేరు ల సమస్య కొత్త గనుల ఏర్పాటు మొదలగు సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆది నాయకత్వం సూచనతో సేవ్ సింగరేణి జాత ఈనెల 18 తారీకు నుండి సింగరేణిలోని అన్ని ఏరియాలో పర్యటించి ఈనెల 30 తారీకు హెడ్ ఆఫీస్ చేరుకుని మహా ధర్నా జరపనున్నట్లు తెలిపారు .ఈ మహత్తర కార్యక్రమాన్ని ఏఐటీయూసీ అన్ని కమిటీల నాయకులు కార్యకర్తలు సింగరేణిలో పనిచేస్తున్న కార్మిక సోదరులందరిని కలుపుకొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసింది గా కార్మికలోకానికిపిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శులు సూర్యప్రకాష్, భరణి, సుశీల్ ,పిట్ కార్యదర్శులు నరసింహారావు, ప్రసాద్ ,కిషోర్, ముఖ్య నాయకులుబాలసుబ్రమణ్యం ఉపేంద్ర చారి, భారోతు శ్రీనివాస్, నరేందర్, రాంబాబు, జయరాజ్, సుధాకర్ ,బుగ్గ సుధాకర్, పాష, భాస్కర్ లాల్, షమంత్ శంకర్ ,వినయ్ ,వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ నాగేశ్వరావు మొదలగు వారు పాల్గొన్నారు.




# శ్రీలక్ష్మి గణపతి దేవాలయంలో వసంత నవరాత్రి మహోత్సవాలు

**సత్తుపల్లి మార్చి 17 ప్రభాతవార్త:**



సత్తుపల్లి పెద్దవంతన వద్ద ఏం చేసి ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం నందు చైత్ర శుద్ధ పాడ్యమి నుండి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వసంత నవరాత్రి మహోత్సవములు నిర్వహించ ఉన్నట్లు దేవాలయ నిర్వాహకులు బ్రహ్మశ్రీ తేరాల సుబ్రహ్మణ్యం శాస్త్రి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు స్వామివారికి అభిషేకములు శ్రీ లక్షీ ్మ గణపతిరాజశ్యామల అమ్మవారి హోమములు లలితా హోమములు నిర్వహించ ఉన్నట్లు తెలిపారు. వసంత నవరాత్రులు చాలా విశేషం అని ఈ కార్యక్రమములలో పాల్గొన్న భక్తులకు ఎటువంటి కోరికలైనా సరే లలిత అమ్మవారుతప్పక నెరవేరుస్తానని వివరించారు. కావున భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని దేవాలయ నిర్వాహకులు బ్రహ్మశ్రీ తేరాల సుబ్రహ్మణ్య శాస్త్రి ఆలయ కమిటీ తెలియజేస్తున్నారు.

# నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు...

**సత్తుపల్లి మార్చి 17 ప్రభాతవార్త:**

ప్రముఖ సాహిత్యకారుడు నందిని సిధారెడ్డి రాసిన అనిమేష కవితా సంపుటికి కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు లభించడం పట్ల సృజన సాహితీ సమాఖ్య హర్షంవ్యక్తంచేసింది.తెలంగాణ రాష్ట్రానికి చెందిన సిధారెడ్డి ఉభయ తెలుగు రాష్ట్రాలలోసాహిత్యకారునిగా పేరు గడించారని,ఆయనకు లభించిన అవార్డు తెలుగు వారికి దక్కిన గౌరవంగా సృజన నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిధారెడ్డితో సృజనకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ అనేక సదస్సులలో ఆయనతో కలసి పాల్గొనే అవకాశం లభించిందని అన్నారు.సృజన నిర్వాహకులు రామకృష్ణ, గట్టే వాసు,ఆడమ్స్,మధుసూదన రాజు, పసుపులేటి నాగేశ్వరరావు సిధారెడ్డికి అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.



# సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా "కూకలకుంట రవి"...

**సత్తుపల్లి మార్చి 17 ప్రభాతవార్త :**



సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూకలకుంట రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో స్థానిక బార్ అసోసియేషన్ లకు ఈనెల 26 తేదీ నాడు ఎన్నికలు జరపమని షెడ్యూల్ విడుదల చేసింది. ఈ మేరకు ఈనెల తొమ్మిదో తేదీ నుండి 11వ తేదీ వరకు ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కొనసాగింది. 16వ తేదీ నామినేషన్ ల ఉపసంహరణ అనంతరం ఈ దిగువ తెలిపిన వారిని ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని ఎన్నికల అధికారి ఎస్ లక్ష ్మణరావు మంగళవారం తెలియజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూకలకుంట రవి, జనరల్ సెక్రెటరీగా సాదు కృష్ణయ్య, జాయింట్ సెక్రెటరీగా వంక దార రామకృష్ణ, కోశాధికారిగా కొప్పుల కేశవరెడ్డి, లైబ్రరీ సెక్రటరీగా నల్లగట్ల విజయకుమార్, స్పోర్ట్స్ గేమ్స్ జెవి నరేంద్ర, మహిళ ప్రతినిధిగా ఎస్.కె జీనత్ హోన్నిష, ఈసీ మెంబర్లుగా జి శ్రీనివాసరావు ,మోదుగు నరేష్, లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన ఈ కమిటీ ఏప్రిల్ ఒకటి నుండి 2027 వరకు కొనసాగుతుందని, ఉపాధ్యక్షుడు ఎన్నిక ఈనెల 26వ తేదీన జరుగుతుందని ఎన్నికల అధికారి లక్ష ్మణరావు తెలిపారు.

# రెండు రాష్ట్రాల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన డాక్టర్ మట్ట మున్సిపల్ చైర్పర్సన్..

**సత్తుపల్లి మార్చి 17 ప్రభాతవార్త:**



సత్తుపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాల కు సంబంధించి క్రికెట్ టోర్నమెంట్ ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ భాష మంగళవారం ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో రెండు రాష్ట్రాల్లో ఆరు జిల్లాల నుండి ఫోటోగ్రాఫర్లు 15 టీములుమాత్రమే ఈ టోర్నమెంట్ లో పాల్గొంటున్నారు.ఈ టోర్నమెంట్ వేంసూర్ రోడ్ లో రేజర్ల గ్రామ సమీపంలో సింగరేణి గ్రౌండ్ నందు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా,రిబ్బన్ కట్ చేసి క్రికెట్ మ్యాచ్ ని ప్రారంభించినారు. మొదటిగా ఖమ్మం టీం కారేపల్లి టీం రెండు మ్యాచ్లకి టాస్ వేయగా టాస్ గెలిసి ఖమ్మం వారు ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకట్ కనకారావు, తిరుపతిరావు, గౌరవాధ్యక్షులు హరేంద్రనాథ్, సతీష్, రఘు, సత్తుపల్లి మండల నాయకులు భాష మూర్తి ,రాంబాబు, గౌరవ సభ్యులు సుమాంజలి రాము, ప్రభాస్, నరేష్ ,బాలు, స్వామి, కన్నబాబు, యేసు, నాగేశ్వరరావు ,హరీష్ ,పరిమి వెంకటేశ్వరరావు ,మారేష్, మురళి, కల్కి వెంకటేశ్వరరావు ,మొదలైన ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదే చెన్నారావు, భరత్ , తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో వైద్య శిబిరం విజయవంతం....

## - శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ మట్ట ,చైర్పర్సన్..

**సత్తుపల్లి మార్చి 17 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఈనెల 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు99 రోజులు ప్రణాళికలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీలో మంగళవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ భాష, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం లో మున్సిపాలిటీలోని పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకుని వారికి కావలసిన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ



చైర్మన్ దోమ ఆనంద్ బాబు, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ చందు నాయక్ ,మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, గంగారం వైద్యాధికారి డాక్టర్ రామిశెట్టి అవినాష్, కౌన్సిలర్లు మహమ్మద్ నసీమా, బండారు శరత్ చంద్ర, జగన్నాథం శీను, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, అధికారులు ఆనాధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభించిన పేరువంచ సర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి

**కల్లూరు, మార్చి 17, ప్రభాతవార్త:** కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామపంచాయతీలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు. ఉచిత వైద్య ప్రదాత డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో గ్రామ సర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా సిసి రోడ్లు నిర్మాణం శరవేగంగా జరుగుతుంది. ఈ



కార్యక్రమంలో పంచాయతీరాజ్ జేఈ బి. రాజా, గ్రామ సెక్రటరీ రాజు, కేసర మోహన్ రెడ్డి, పరిమి భరత్, జోనబోయిన గోపాలరావు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులు సేవా భావంతో పనిచేయాలి

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి**

*నేలకొండపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:*

విద్యార్థి దశ నుంచే విద్యార్థులు సేవా భావాన్ని అలవరచుకోవాలని, సేవాభవం లక్ష ్యంగా పనిచేయాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో గువ్వలగూడెం గ్రామం నందు ఏర్పాటు చేసిన




ప్రత్యేక శిభిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ కాకతీయ యూనివర్శిటీ జాతీయ సేవా పథకం విభాగం ఆదేశాల మేరకు ఈనెల 17వ తేది నుండి 23వ తేది వరకు ఈ ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిభిరం జరగనున్నట్లు చెప్పారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక శిభిరం జరగనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారని ఆమె చెప్పారు. గ్రామంలో వారం రోజులపాటు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో గ్రామస్తులు భాగస్వామ్యమై ఈ శిభిరాన్ని విజయంవంతం చేయాలని ఆమె కోరారు. గువ్వలగూడెం గ్రామ సర్పంచ్ రావెళ్ల జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. వెంకటేశ్వర రెడ్డి, కళాశాల అధ్యాపకులు, గువ్వలగూడెం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించాలి

*నేలకొండపల్లి, మార్చి 17 ప్రభాతవార్త*

మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించడం ద్వారానే సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందని లక్ష్మీ ్మ తెలంగాణ సాహితీ కన్వీనర్ పారేపల్లి ఝాన్సీ వెల్లడించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఎంతో ఉందని ఆమె చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి లోని భక్త రామదాసు ఆడిటోరియం నందు భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు విజయవంతంగా నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీసెస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య, క్యాంప్ చైర్మన్ మచ్చ రేణుక, వైస్ చైర్మన్ పాలవాయి శ్రీదేవి, నేలకొండపల్లి మండల ఏవో యం.రాధ, ఏపీవో సునీత, ప్రభుత్వ డిగ్రీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, సేంద్రియ వ్యవసాయ ప్రచారకురాలు వసుంధర, స్థానిక గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ మద్దినేని మహేశ్వర రావు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, మాజీ అధ్యక్షులు గెల్లా జగన్ మోహన్ రావు, ఏటుకూరు వెంకట రామారావు, మచ్చ రఘుపతిరావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, వల్లంచెట్ల భాస్కరరావు, యలమద్ది లెనిన్, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాదు, సర్వీస్ సొసైటీ సభ్యులు నంచర్ల దేవి ప్రసాదు, దేవరశెట్టి లక్ష ్మణరావు, షేక్. ఖాసింసాహెబ్, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## జామే మసీదుకు ఏసీ వితరణ

*కారేపల్లి మార్చి 17 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కారేపల్లి గ్రామం నందు గజామే మస్జిద్ కు ఏసీ ని మంగళవారం వితరణగా కుటుంబ సభ్యులు అందజేశారు. కారేపల్లి



గ్రామానికి చెందిన దివంగత రైల్వే ఎంప్లాయ్ షేక్ సర్దార్ జ్ఞాపకార్థం సుమారు 60 వేల రూపాయల విలువగల ఏసి రిఫ్రిజిరేటర్ మస్జిద్ కొరకు కుమారులు షేక్ సద్దాం. ఆజం కుటుంబ సభ్యులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జామే మస్జిద్ అధ్యక్షులు షేక్ మునీరుద్దీన్ పటేల్. ఉపాధ్యక్షులు షేక్ షఫీ . షేక్అబ్దుల్ మతిన్. యాకుబ్ పాషా. షేక్ జహీర్.షేక్ జావీద్ . మొహమ్మద్ రెహమాన్ ఫిరోజ్ (బూది) షేక్ రియాజ్. షేక్ జాఫర్ మహబూబ్ పాషా . షేక్ యాకుబ్.ఇస్మాయిల్ అతీ క్ తదితరులు పాల్గొన్నారు

## నవోదయ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ

**కనబరిచిన శ్రీ సాయి వివేక భారతి స్కూల్ విద్యార్థులు**

**అభినందించిన కరస్పాండెంట్ కొమ్మినేని వెంకటేశ్వర్లు**

*కామేపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:*





కామేపల్లి మండలం కొత్త లింగాల శ్రీ సాయి వివేక భారతి స్కూల్ విద్యార్థులునవోదయ పరీక్ష ఫలితాలలో రాష్ట్ర స్థాయి లో ర్యాంకులు సాధించి ఆదర్శంగా నిలి చారు.ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. గోవింద్రాల బంజర (జయరాం తండా) కు చెందిన లకావత్ గణేష్ రాష్ట్రస్థాయిలో ఆరో ర్యాంకు సాధించాడు.కొత్త లింగాల కు చెందిన పాలె జస్విక శ్రేయ 68వ,ర్యాం కు సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, హెచ్ఎం రాజ్యలక్ష్మి ్మ మంగళవారం మాట్లా డుతూ తమ పాఠశాల ఇద్దరు విద్యార్థు లు నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచి సీటు సాధించడం అభి నందనీయ మన్నారు.విద్యార్థులను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దిన పాఠశాల ఉపాధ్యా యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ప ట్టుదలతో చదివితే సాధించలేనిది ఈ సమాజంలో ఏదీ లేదని తమ పాఠశాల విద్యార్థులు నిరూపించారని అన్నారు.

## వ్యవసాయ సాగులో డ్రోన్ల వినియోగం పై రైతులు అవగాహన అలవర్చుకోవాలి

**ప్రకృతి వ్యవసాయం లాభదాయకం**

**కామేపల్లి ఏవో తారా దేవి**

*కామేపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:*

వ్యవసాయ సాగులో డ్రోన్ల వినియోగం పై రైతులు అవగాహన అలవర్చుకోవాలనిమండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి కోరారు.ప్రకృతి వ్యవసాయం లాభదా యకమన్నారు.కామేపల్లి రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయం,వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం రైతు నేస్తం కార్యక్రమం ద్వారా జరిగింది. అనంతరం ప్రకృతి వ్యవ సాయం కు సంబంధించిన కిట్స్ పంపిణీ చేసిన సందర్భంగా ఏవో తారా దేవి మాట్లాడారు.పింజరమడుగు గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు నూతలపాటి సత్యనారాయణ గత 20 సంవత్సరా లుగాచేస్తున్న ప్రకృతి సేద్యంలో అనుభవం ను రైతులకు వివరించారు.అదే విధంగా పంటలకు వాడే కషాయాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పి.వేదిత,జి.దీపక్ రెడ్డి, జి.ఉష, బి. జగదీశ్వర్,బి.భాస్కర్,ప్రకృతి సేద్యం సీఆర్పీలు జలగం నాగమణి, గుగులోత్ జీవిత,రైతులు దీవెల రంగయ్య,కొంగర రంగా రావు,అంతోటి అచ్చయ్య,కోర్ర రాము లు, బోయినపల్లి అశోక్ రెడ్డి,నాగిరెడ్డి, జరపల రామారావు, కన్నమాల రాజు, గుగులోతు నరేష్ పాల్గొన్నా రు.






## పశువులకు వ్యాధినిరోధక టీకాలు తప్పక వేయించాలి

**జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి బీ పురంధర్**

*కూసుమంచి, మార్చి 17 (ప్రభాతవార్త) :*

గ్రామాలలో రైతులంతా, పశువులను పెంచే వారంతా ప్రభుత్వం అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తమ పశువులకు వేయించాలని జిల్లా అధికారి డాక్టర్ బీ పురంధర్ అన్నారు. మంగళవారం మండలంలోని గట్టుసింగారం గ్రామంలో నిర్వహించిన టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ మేడేపల్లి విజయ, ఉపసర్పంచ్ శీలం జానయ్య ఆధ్వర్యంలో



ప్రారంభించి, టీకాల కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకాలను రైతులు పశువులకు సకాలంలో వేయించాలని కోరారు. పశువులకు ముందస్తుగా టీకాలు వేయడంతో రోగాల బారిన పడే అవకాశం ఉండదని అన్నారు. టీకాలు వేసే సిబ్బంది త్వరితగతిన క్యాంపు ముగించుకుని వారివారి ఉద్యోగ కేంద్రాలలో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ క్యాంపులో 29తెల్లజాతి పశువులకు, 558నల్ల జాతి పశువులకు టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి నీలకాంత్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి పశువైద్యశాల వైద్యాధికారి నీలకాంత్, కే స్వరూప (జక్కేపల్లి జేవీవో), పీ శ్రీనివాసరావు (పాలేరు ఎల్ఎస్ఏ), ఎండీ హమీద్ పాషా (ఈశ్వరమధారం ఎల్ఎస్ఏ) సీహెచ్. మాధవ్ (సీవోఎస్) ఇతర పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రలు పీ. గోపి (పెరికాసింగారం జీఎంసీ), బీ. భాస్కర్ రెడ్డి (మల్లాయిగూడెం జీఎంసీ) కే.లక్ష్మా రెడ్డి(నాయకన్ గూడెం జీఎంసీ) పాల్గొన్నారు.

## గురుకుల ఉద్యోగుల ఔదార్యం..

**సెక్యూరిటీ సిబ్బంది కుటుంబానికి రూ.లక్షా అరవై ఐదు వేలు అందజేత**

*కూసుమంచి, మార్చి 17 (ప్రభాతవార్త) :*

జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో పనిచేసే సిబ్బంది తమ ఔదార్యం చాటారు. కూసుమంచి మండలంలోని మహాత్మా జ్యోతీబాపూలే బీసీ గురుకుల పాఠశాల(బాలుర)లో సెక్యూరిటీ సిబ్బందిగా పనిచేసి ఇటీవల ఆకస్మిక మరణం పొందిన ఎల్లిమల బుచ్చయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించి తమ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీఓ రాంబాబు, డీసీఓ సుష్మ, ప్రిన్సిపాల్ మల్లయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గురుకుల ఉద్యోగులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది కలిసి మానవతా దృక్పథంతో రూ.1,65,000 మొత్తాన్ని సేకరించారు. మంగళవారం ఆర్‌సిఓ రాంబాబు, డీసిఓ సుష్మ, పాఠశాలను సందర్శించి, సేకరించిన మొత్తాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సహాయం బాధిత కుటుంబానికి ఎంతో ఉపశమనం కలిగిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సహకారంలో పాల్గొన్న అందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# పనుల్లేవ్... నిధులు నొక్కేశారు

**మునగ సాగులో అక్రమ బిల్లులు**

**అవెన్యూ ప్లాంటేషన్లలో అదనపు మస్టర్లు**

**పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి ఉద్యోగులు కుమ్మక్కు**

**సామాజిక తనిఖీ ప్రజావేదికలో వెల్లడైన స్వాహా పర్వం**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 17:** ఎటువంటి ఆధారం లేక రెక్కల కష్టంతో బతికే నిరుపేదలకు పని కల్పించి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఆ కుటుంబాల పాలిట గొప్ప వరం. కానీ పథకం నిబంధనల్లోని లొసుగులను ఆసరా చేసుకుని పథకంలో పనిచేసే అన్ని స్థాయిల్లోని ఉద్యోగులు కొందరు పేదోళ్ల పైసలను కాజేసేందుకు వారి సొంత పథకాన్ని అమలు చేశారు. ఎంతో కాలంగా పనిచేస్తున్న కొందరు గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి ఉద్యోగులు పథకం నిబంధనల్లోని అక్రమ మార్గాలపై పట్టు సాధించి అవినీతి రచన చేశారు. ఇందులో భాగంగానే కొన్నిచోట్ల వారికి అనుకూలమైన కూలీలతో ప్రత్యేకంగా ముఠాలను ఏర్పాటు చేసుకొని వారితో కుమ్మక్కై, పనులు చేయకుండానే వారికి మస్టర్లు వేసి, అక్రమంగా బిల్లులు చేసి నిధులు నొక్కేశారు. క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీ నిర్వహించడంలో నిధులు స్వాహా పర్వం ప్రజావేదిక సాక్షి గా బహిర్గ తమైంది. ఏప్రిల్ నెల 1వ తేదీ 2024 నుంచి మార్చి నెల 31వ తేదీ 2025 వరకు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 6 కోట్ల 55 లక్షల నిధులతో 552 పనులను చేపట్టారు. ఈ పనులపై సామాజిక తనిఖీ బృందం పరిశీలన చేసి నివేదిక తయారు చేసింది. ఈనెల 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు




నిర్వహించారు. ఈ సభల్లో తనిఖీ బృందం సభ్యులు తమ నివేదికను ప్రజలకు చదివి వినిపించారు. పలుచోట్ల అసలు పనులు చేయకుండానే నిధులు ఖర్చు చేసినట్లు ప్రాథమికంగా వెల్లడైంది. అనంతరం జూలూరుపాడు రైతు వేదికలో మండల స్థాయి సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్డీవో అడిషనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రవికుమార్ ముఖ్య పరిశీలకులుగా హాజరయ్యారు. గ్రామ పంచాయతీల వారీగా గ్రామస్థాయిలో నిర్వహించిన తుది ఆడిట్ నివేదికను స్టేట్ రిసోర్స్ పర్సన్ (ఎస్ఆర్పీ) సుశీల గైక్వాడ్, డిఆర్పీలు చదివి వినిపించడంతో ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు వెలుగు చూశాయి. దీంతో పనుల్లో ఉపాధి హామీ ఉద్యోగులు అక్రమాలకు పాల్పడినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. పనులు జరగక పోయినా బిల్లుల చెల్లింపు, కూలీలు పనులు చేయకపోయినా మస్టర్లు వేసి నిధులు చెల్లింపులు చేసినట్లు వెల్లడైంది. బేతాళపాడు, మాచినేనిపేట, వినోబానగర్ పలు గ్రామ పంచాయతీల్లో మునగ, కొబ్బరి, జామ సాగులో పెద్ద స్థాయిలో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. అసలు మొక్కలు లేకుండానే బిల్లులు చెల్లించడం, కూలీలకు అదనంగా మస్టర్లు వేయడం వంటి విషయాలు కూడా బహిర్గతం కావడంతో అక్రమాల పర్వం చర్చనీయాంశమైంది. అంతేగాక అవెన్యూ ప్లాంటేషన్లల్లో మొక్కలు లేకపోయినా నీళ్ల పోసి, పెంచినట్లు రికార్డులు సృష్టించి ఉపాధి సిబ్బంది బిల్లులు స్వాహా చేశారని నివేదికలో తేలింది. మండలంలో పలు గ్రామాల్లో జరిగిన ఉపాధి పనుల్లో కొందరు పంచాయతీ కార్యదర్శులతో పాటు ఉపాధి ఉద్యోగులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడ్డారు. సామాజిక తనిఖీలో వెలుగు చూసిన అక్రమాలపై అగ్రహం వ్యక్తం చేస్తూ, సంబంధిత ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఏపీడీ ఈ సందర్భంగా హెచ్చరించారు. నిధులు స్వాహా విషయంపై ఉద్యోగులకు నోటీసులు జారీచేసి అక్రమాలు రుజువైతే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తాళ్లూరి రవి, ఏపీబి రమణ, ఏవివో సునీల్, ఏఎంవి అనూష, జెక్యూసీ అభిలాష్, ఎంపీఓ తులసిరాం, ఎస్ఆర్పీ సుశీల గైక్వాడ్, ఏపీఓ రామారావు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పులిగుండాల ప్రాజెక్టు నీటి విడుదలకు మంత్రి తుమ్మల ఆదేశం

**పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన**

**తక్షణ స్పందనతో రంగంలోకి దిగిన మంత్రి..**

**రెవెన్యూ-ఫారెస్ట్ ,ఇరిగేషన్ శాఖల సమన్వయంతో అడ్డంకుల నివారణకు ఆదేశాలు..**

**యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసిన మంత్రి**

ప్రభాతవార్తప్రతినిధి, ఖమ్మం



పెనుబల్లి మండలం లోని పులిగుండాల ప్రాజెక్టు పరిధిలోని బ్రహ్మలకుంట గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయన్న రైతుల ఆవేదనపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే స్పందించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన మంత్రి, ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలలో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించి సుమారు 1000 ఎకరాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ మేరకు మంత్రి తుమ్మల ప్రాజెక్టు పరిస్థితులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నీటి విడుదలలో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను గుర్తించి, రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖల సమన్వయంతో వాటిని అత్యవసరంగా పరిష్కరించాలని స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీ.ఎఫ్.ఓ సిద్దార్థతో మంత్రి నేరుగా ఫోన్‌లో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే పరిష్కరించాలని సూచించారు. సాగునీటి విడుదలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని, రైతుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే నీటిపారుదల శాఖ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేస్తూ, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి నీటి విడుదలను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పరిస్థితి అత్యవసరంగా ఉన్నందున ఫీల్డ్ స్థాయిలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల పంటలను ఎండిపోకుండా కాపాడటం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రతి రైతుకు సాగునీరు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పులిగుండాల ప్రాజెక్టు నుంచి నీటి విడుదలతో ఆయకట్టు పరిధిలోని వేలాది ఎకరాలకు ప్రాణాధారం లభించనుందని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల నేపథ్యంలో అధికారులు వేగంగా స్పందించి నీటి విడుదల ప్రక్రియను ప్రారంభిస్తారని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ శాఖల్లో.. వేళ్లూనుతున్న అవినీతి..?

**ఉద్యోగమంటే ప్రజలకు సేవలందించడమేనా ...!**

**లంచాల మత్తులో ప్రజల్ని పీక్కుతిడమా...?**

**లేనిది ఉన్నట్లు సృష్టించి ప్రభుత్వాకే కుచ్చు టోపీ..?**

**కొణిజర్ల మండలాన్ని అక్రమాలకు అడ్డాగా మార్చిన కొందరు అధికారులు ..?**

**ఆధారాలతో అడ్డంగా దొరికినా భయమేలే..!**

**ఉన్నతాధికారులకూ షరామాములే..?**

**అక్రమార్కులపై శూన్యమంత చెర్యలుండవు...**

**కొణిజర్ల, ప్రభాతవార్త :** ప్రభుత్వమన్నా,ప్రభుత్వోద్యోగులన్నా.. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి,ఉత్తమ పేరు ప్రఖ్యాతులు సాధించుకుంటూ, సమాజ ప్రగతికి కృషి చేసే బలమైన గొప్ప వారదులే ఉద్యోగులు, వారి సేవలు అమూల్యం..అన్న మాటకు అదే ప్రభుత్వ శాఖల్లో కొందరు ఉద్యోగులు, యమ దర్జాగా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ,లంచాల మత్తులో మునిగి తేలుతూ, అటు ప్రభుత్వ జీతం పొందుతూనే.. మరో ప్రక్క లేనిది ఉన్నట్లు సృష్టించి మరీ అదే ప్రభుత్వానికి కుచ్చుటోపి పెడుతూ ఏకంగా ప్రభుత్వ ఖజానానూ సైతం కొల్లగొట్టడమే కాకుండా.. అభం శుభం తెలియని ప్రజల్ని సైతం కొందరు ప్రభుత్వ అధికారులు రాబందుల్లా పీకు తింటున్న దౌర్భాగ్యపు లంచావినీతి, అక్రమాల చీకటి ముసుగు నానాటికీ ప్రజల్ని పట్టి పీడిస్తూ వేళ్లూనుతున్న దుస్థితి నేటి సమాజంలో దాపరించింది. అదే అవినీతి చీకటి దారిలోనే కొణిజర్ల మండలానికి చెంది పలు శాఖల అధికారులు నడుస్తూ,అడ్డు అదుపు లేకుండా యమ దర్జాగా అవినీతి అక్రమాలు దందాను జంకు బెంకు లేకుండా కొలువులు సాగిస్తూ అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్గా మండలాన్ని మారుస్తున్నారని ప్రజలే బహిరంగంగా విమర్శిస్తూ చెప్పుకోవడం పరిపాటిగా మారింది. ఇదిలా ఉండగా మండలంలో గత నెలలో ఐకేపీ అధికారులు ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు జరిగి



అవినీతిపై వార్త పత్రికా ముఖంగా బట్టబయలైనా, సంబంధిత ఉన్నతాధికారులు ఎంక్వయిరీ చేసి ఐకేపీలో అవినీతి జరిగింది వాస్తవమే అని నిజాన్ని నిగ్గు తేల్చిన, జిల్లా అధికారులకు నివేదిక సమర్పించినా కూడా నేటికీ అట్టి అవినీతి అధికారులపై శూన్యమంత చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. కాగా ఇదే కొణిజర్ల మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గత 2024 25 సంవత్సరానికి గాను చేసిన 10 కోట్ల, 68లక్షల, 50వేల 728 రూపాయల,పనులకు సంబంధించి, ఈనెల ఆరో తారీకు నుండి 16వ తారీకు వరకు, సోషల్ ఆడిట్ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి సామాజిక తనిఖీ నిర్వహించి,17వ విడత సోషల్ ఆడిట్ ప్రజా వేదికగా నిర్వహించగా పలు గ్రామాల్లో అధికారులు అక్రమాలకు తెలుగులోకి తెచ్చారు. ఇందులో భాగంగా అట్టి కూలీలు పథకంలోనూ కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు కుమ్మక్కై మస్టర్ కాపీలు దిద్దడం, కూలీలతో పని చేయించకుండానే చేయించినట్లు రుజువు పత్రాలు సృష్టించి, చేసిన పనికి పదేపదే చేసినట్లు రికార్డులు తయారు చేసి, ప్రభుత్వాన్ని సైతం తప్పుదోవ పట్టించి, బురిడీ కొట్టి సొమ్ము కాజేయటమే కాకుండా, కూలీల పొట్ట కొట్టి అందినకాకి దోచుకున్నారని, సంబంధిత సోషల్ ఆడిట్ అధికారులే నిజాల్ని నిగ్గు తేల్చి సుమారు 80వేల రూపాయలు రికవరీకి ఆదేశాలు జారీ చేసినారు.ఇట్టి ఉపాధి పనులకు సంబంధించి మండల పరిధిలో కొండవనమాల పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ , ఇతర అధికారులు కలిసి లక్షల్లో అక్రమాలకు పాల్పడ్డారని, వీరిని వెంటనే విధుల నుండి తప్పించి, దోచుకున్న ప్రభుత్వ, ప్రజల సొమ్మును రికవరీ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కోరుతూ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం విశేషం. కాగా స్పందించిన కలెక్టర్ వెంటనే సంబందిత అధికారులపై ఎంక్వయిరీ కి ఆదేశించడం జరిగింది. ఇలా మండలంలో పలు శాఖల్లో కొందరి అధికారులు చేస్తున్న అవినీతి ఆధారాలతో సహా బట్టబయలైనా, ఏ ఒక్కరి పైన కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడం శోచనీయం. కాగా అందుకు గల ప్రధాన కారణం అక్రమార్కులకు సైతం ప్రభుత్వ అధికారులు, నాయకులు అండదండలు మెండుగా ఉండబట్టే చర్యలు తీసుకోకపోవడంతో,ఇలా అడ్డు అదుపు లేకుండా అవినీతి లంచావతారమెత్తి పేదల బతుకులపై రాబందుల్లా పీక్కొని తింటున్నారని ప్రజలు ప్రజల విమర్శిస్తున్నారు. అందుకు బలమైన సాక్షామే ఖమ్మం జిల్లాలో పలు మండలాల్లో కొందరు అధికారులు అవినీతికి పాల్పడుతూ అనిషా, ఏసీబీకి అడ్డంగా పట్టుబడిన దాఖలాలు అనేకం. ఏది ఏమైనా ప్రభుత్వ అధికారులకు,పాలకులకు ప్రజలే పునాది,వెన్నుముక. ప్రజలు కట్టే టాక్స్ ల ద్వారానే ప్రభుత్వానికి ఆదాయం, అందులో పని చేసే ఉద్యోగులకు ప్రజల కట్టే పన్నుల ద్వారానే జీతాలు తీసుకొని బ్రతుకుతున్నామన్న సత్యాన్ని తెలిసి కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సి న, ఉద్యోగుల్లో కొందరు ఎంచక్కా అవినీతికి పాల్పడడం, అందిన కాడికి ప్రజల్ని దోచుకోవడం ఎంత వరకు సమంజసమని ఉద్యోగులు ఆత్మ విమర్శ చేసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది. ఇట్టి కొణిజర్ల మండలంలో పలు శాఖల్లో వేళ్లూనుకున్న అవినీతి అక్రమాల విషయమై సంబందించిన ఉన్నతాధికారులతో క్షేత్ర స్థాయిలో ఎంక్వయిరీ జరిపించి,దోచుకున్న ప్రజాధనాన్ని రికవరీ చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని,విధులు నుండి తొలగించి,అవినీతిని అరికట్టి ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడి, ప్రజల్లో జవాబుదారీ తనాన్ని నింపి, వారి మధ్య ప్రభుత్వ పారదర్శకను నిరూపించి,ప్రజా ప్రభుత్వ ఔన్నత్యాన్ని చాటలని, పలువురు ప్రజలు ప్రజాస్వామిక వ్యాధులు మేధావులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బాధిత రైతుల డిమాండ్ కు అధికారులు నో

**భూముల రేటు విషయంలో కొలిక్కిరాని వ్యవహారం**

**రైల్వే లైన్ భూసేకరణ జేసీ తో సమావేశం**

**విఫలంకొలిక్కిరాని పరిహారం చెల్లింపు**

**ఎకరానికి రూ. 91లక్షలు, గజానికి రూ.20 వేలు కోరిన బాధితులు**

**ఎకరానికి రూ.18 లక్షలు, గజానికి రూ. 6300 ఇస్తామన్న అధికారులు**

*కారేపల్లి మార్చి 17 ప్రభాతవార్త*

డోర్నకల్ భద్రాచలం రోడ్ రైల్వే లైన్ డబ్బింగ్ పనుల కోసం రైతుల నుండి సేకరించనున్న భూములకు సంబంధించి నష్టపరిహారం చెల్లింపులో బాధిత రైతుల రేటు డిమాండ్కు అధికారులు ఒప్పుకోకపోవడంతో జెసి తో జరిగిన సమావేశం విఫలమైంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.డోర్నకల్ భద్రాచలం రోడ్ రైల్వే లైన్ డబ్లింగ్ పనుల కోసం భూసేకరణ చేసిన భూములకు రేటు విషయంలో చర్చించేందుకు ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి సింగరేణి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్వాసితులు అడిగిన రేటును నిర్ణయించేందుకు అధికారులు అంగీకరించకపోవడం చర్చలు కొలిక్కి రాలేదు. ఎన్నో సంవత్సరాలుగా ఈ భూములపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని రైతులు తెలుపుతూవ్యవసాయ భూమికి ఎకరానికి 91 లక్షల చొప్పున, ఇళ్ల స్థలాలకు గజానికి 20వేల రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని బాధితులు అధికారులను కోరారు. ఆ రేటు సాధ్యపడధని అధికారులు తేల్చివేస్తూ వ్యవసాయ భూమికి ఎకరానికి 18 లక్షల రూపాయలు, ఇళ్ల స్థలాలకు గజానికి రూ. 6300 చెల్లిస్తామని స్పష్టం చేశారు. నిర్మించిన ఇళ్ల విషయంలో మున్నీర్ అనే బాధితుడి ఇంటికి ఆర్ అండ్ బి అధికారుల ఎస్టిమేషన్ అదనంగా కల్పించే పరిహారంతో రూ.46 లక్షలు వస్తాయని ఉదాహరిస్తూ అధికారులు ప్రకటించారు.ఏజెన్సీ ప్రాంతాల భూసేకరణలో చెల్లించిన రేట్లనే చెల్లిస్తామని అధికారులు పేర్కొనడంతో దానికి నిర్వాసితులు అంగీకరించలేదు. నాన్ ఏజెన్సీ విషయంలో అక్కడి భూముల ధరలను పరిగణలోకి తీసుకొని మానవతా దృక్పథంతో న్యాయం చేయాలని బాధితులు కోరారు. మరోసారి ఏర్పాటు చేసే సమావేశం నాటికి ఆలోచించుకొని నిర్ణయం తెలపాలని అధికారులు పేర్కొన్నారు. రైతులు, ఇళ్ళు కోల్పోయిన వారు కోరిన విధంగా పరిహారాన్ని చెల్లించి న్యాయం చేయాలని కోరుతూ సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ ఆధ్వర్యంలో జేసీ శ్రీనివాసరెడ్డి కి నిర్వాసితులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సమావేశంలో సింగరేణి తహసిల్దార్ రమేష్, రైల్వే జేఈ శ్రీకాంత్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జగదీష్ , జీపీవో బంపర్ పాల్గొన్నారు.



## నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

**కార్యాచరణ పనులలో నిరక్ష్యం వహించవద్దుఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్**

*కారేపల్లి మార్చి 17 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలలో నూరు శాతం ఇంటి పనులు వసూలు చేయాలని 99 రోజుల కార్యాచరణ పనులు అమలులో నిరక్ష్యం వహించవద్దని ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో ఇంటి పన్నులు వసూలు ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సింగరేణి మండల పరిధిలోని 41 గ్రామ పంచాయతీల కు సంబంధించి ఇంటి పన్నుల వసూళ్ల రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూ గ్రామపంచా యతీలకు ప్రధాన ఆదాయ వనరులైన ఇంటి వ్యాపార పన్నులు వసూలు విషయంలో నిరక్ష్యం వహించవద్దని అన్నారు.సింగరేణి మండల వ్యాప్తంగా 62 లక్షల 69 వేల 490 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 45 లక్షల 90 వేల 775 రూపాయలు వసూల్ అయినట్లు తెలిపారు. మిగతా 16 లక్షల 78, వేల 715 రూపాయలు బకాయిలు మార్చి నెల ముగింపు లోపు ఇంటి పన్ను బకాయిలు పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు.42!! పన్నులు వసూలు చేసిన పంచాయతీలు వేగవంతం చేసి పూర్తి టార్గెట్ ను చేరుకోవాలని అన్నారు. మండలంలో బోటి తండా రావోజితండా గ్రామపంచాయతీలు నూరు శాతం ఇంటి పనులు వసూలు చేశాయన్నారు. నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీలు వారసంతలు, లైసెన్సులు, ఇంటి నిర్మాణాల అనుమతులు, తదితర వాటిపై ఏటా ప్రణాళిక ప్రకారం వంద శాతం పన్నులు వసూలు చేయాల్సి ఉంటుందన్నారు వచ్చిన నగదును ఎస్టీవో కార్యాలయంలో జమ చేసి గ్రామ పంచాయతీ అవసరాలు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ, గ్రామసభల ఏర్పాటుకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అని తెలిపారు.ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న పూర్తిస్థాయిలో పన్ను వసుళ్లపై శ్రద్ధ వహించాల్సి ఉంటుందన్నారు. వేసవికాలంలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.



## ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు

*కారేపల్లి, మార్చి 17 ప్రభాతవార్త*

సింగరేణి మండల పరిధిలోని కోటమైసమ్మ దేవాలయం బ్రహ్మోత్సవాలు మార్చి 20వ తేదీ నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, ఈఓ కె.వేణుగోపాలాచార్యులు తెలిపారు. బ్రహ్మోత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగనున్నట్లు వెల్లడించారు.20 032026 శుక్రవారం ప్రారంభమై 22032026 ఆదివారం వరకు జరుగుతాయని తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి కొత్తలంక కైలాసశర్మ ఆధ్వర్యంలో అభిషేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగణంలో పలువురు వాహన పూజలు జరిపించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.పై కార్యక్రమములు కొత్తగూడెం వాస్తవ్యులు కృష్ణయజుర్వేద పండితులు బహ్మశ్రీ కొడమంచిలి ఫణికుమార్ శర్మ బృందముచే నిర్వహించబడును అన్నారు.పై కార్యక్రమములలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.



## ముచ్చర్ల లో మంచినీటి పైప్ లైన్ కు మరమ్మతులు

*కామేపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో మంచినీటి పైప్ లైన్ కు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో మంగళవారం మరమ్మతులు నిర్వహించారు.వేసవికా లం దృష్ట్యా ప్రజలు తాగునీటికి ఇబ్బం దులు పడకుండా మరమ్మతులు నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పి.అనురాధ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





## ఈసీఆర్ అమలులో కామేపల్లి మండలాన్ని అగ్రగామిగా నిలుపుతాం

**విద్యార్థులు,ఉపాధ్యాయులకు మాడ్యూల్ ఎంతగానో ఉపయోగం**

**ఎంఈఓ జి.వెంకట్ మాడ్యూల్ రూపకర్త తోటమళ్ళ పవన్ ను**

**అభినందించిన ఎంఈఓ, హెచ్ఎం లు**

*కామేపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:*

ఈసీఆర్ కార్యక్రమం అమలులో కామేపల్లి మండలాన్ని జిల్లాలోనే అగ్రగామిగా నిలు పుతామని మండల విద్యాశాఖ అధికారి గుగులోత్ వెంకట్ స్పష్టం చేశారు.కామేప ల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశంలోఈసీఆర్ మాడ్యూల్ ను ఆవిష్కరించారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రతిష్టాత్మకం ఈసీర్ (ఎవ్రీ చైల్డ్ రీడ్స్ ) కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపా రు.జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.శ్రీజ పర్యవే క్షి స్తున్నారని తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ ఈ సి ఆర్ లక్ష్య సాధనకు నిరంతరం పర్యవేక్షి స్తున్నట్లు తెలిపారు.జిల్లా ఉన్నతాధికారుల ఆదేశా ల మేరకు ఈ సి ఆర్ కార్యక్రమాన్ని జిల్లా లోనే కామేపల్లి మండలాన్ని ప్రథమ స్థా నంలో నిలపాలనే లక్ష్యంతో విజయవం తంగా నిర్వహించడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.ఈ మాడ్యూల్ ఈసీర్ తో పాటు ఎఫ్ ఎల్ ఎన్, ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమాలకు కూడా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఇంగ్లీషు నేర్చుకొనుటకు సులభముగా అర్థం చేసుకొని ఇంగ్లీషులో నైపుణ్యం సంపాదించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ సంద ర్భంగా మాడ్యూల్ ను తయారు చేసిన గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయులు తోటమళ్ళ పవన్ ను అభినందించారు.అదే విధం గా ఈ మాడ్యూల్ ను జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా ఆవిష్కరించడంలో ప్ర ముఖ పాత్ర పోషించిన పిఆర్టీయు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ మాడ్యూల్ ఈసీర్ , ఎఫ్ ఎల్ ఎన్, ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమా లకు అనుకూలంగా ఉండి, ఆంగ్లంపై పట్టు సాధించడానికి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.గోవింద్రాల కాంప్లెక్స్ హెచ్ఎం జంగం సత్యం మాట్లాడుతూ ఈ మాడ్యూల్ విద్యార్థులు సొంతంగా నేర్చుకునే విధంగానూ,ఉపాధ్యాయులు తెలుసుకునే విధంగానూ ఉపయోగప డుతుందని తెలిపారు.కామేపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం ఏ.శైల మాట్లాడుతూ అక్షరాలు, పదాలను అర్థం చేసుకునే విధంగానూపాఠ్యపుస్తకాలు, స్టోరీలు చదివే విధంగా ఉందని తెలిపారు.కొమ్మినేపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.జ్యోతి మాట్లాడు తూ ఈ మాడ్యూల్ విద్యార్థులు,ఉపాధ్యా యులను ఎంతగానో ఆకట్టుకుంటుందని స్వీయ అభ్యసనానికి అనువుగా ఉందని తెలిపారు.పొన్నెకల్లు హై స్కూల్ హెచ్ఎం కోటేశ్వరమ్మ మాట్లాడుతూ ఈ మాడ్యూల్ ఇంగ్లీష్ భాషను సొంతం గా నేర్చుకునే విధంగా ఉందని అన్నారు.మాడ్యూల్ రూపకర్త తోటళ్ళ పవన్ మాట్లాడుతూ మాడ్యూల్ తయారు చేయడానికి ఎంత గానో ప్రోత్సహించిన మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్ కు కృతజ్ఞతలు తెలి పారు.మాడ్యూల్ ఆవిష్కరణకు కృషి చేసి న గుడిపూడి శ్రీనివాసరావు కు ధన్యవా దములు తెలిపారు.మాడ్యూల్ పరిశీల నకు తోడ్పడిన తేజావత్ వెంకన్న,పుస్త కం తయారీలో,శీర్షిక ప్రకటనలో సహక రించిన సహోపాధ్యాయులు జర్పుల దేవా సింగ్,బాణోత్ శ్రీనివాసరావు కు కూడాకృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ముదిరెడ్డి మురళీధర్ రెడ్డి, జైభా,మార నారాయణ,లింగా నాయక్,మరికంటి శ్రీని వాసరావు,జక్కుల వెంకటేశ్వర్లు,గుగులో త్ దేవ్లా, గరిక లక్ష్మయ్య,మాలిక,రత్న కిరణ్, కుసుమ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## నూతన విద్యుత్ ఉపకేంద్రం, సౌర విద్యుత్ ఉత్పత్తి పనులు పరిశీలన

– విద్యుత్ ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్ కె.రాజు చౌహాన్

**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిరునోముల, బ్రాహ్మణపల్లి గ్రామాలలో గల నూతన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాల పనులను పరిశీలించి అనంతరం మండల కేంద్రంలో గల ఎస్సార్ కళ్యాణ మండపం నందు మంగళవారం నాడు టిజి ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్ కె.రాజు చౌహాన్ సూపర్డెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ , అసిస్టెంట్ ఇంజనీర్,సబ్ ఇంజినీర్లు, ఎన్పీడీసీఎల్ సిబ్బంది మరియు వెండర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన విద్యుత్ ఉప కేంద్రాలను మరియు సౌర విద్యుత్ ఉత్పత్తిని పనులు త్వరగా పూర్తి చేయాలని విద్యుత్ వ్యవస్థ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, సాంకేతిక అంశాలపై చర్చించడం, భద్రతా ప్రమాణాలు పాటించడం మరియు పనుల అమలును వేగవంతం చేయడం



వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.అన్ని సంబంధిత అధికారులు మరియు వెండర్లు సమన్వయంతో పనిచేసి, పనులను త్వరగా పూర్తి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ ఈ.శ్రీనివాసా చారి,డివిజనల్ ఇంజనీర్స్ ఎం ఆర్ టి బద్రు పవర్ , మధిర డివిజనల్ ఇంజనీర్ బి. శ్రీనివాసరావు,ఏ డీ ఈ బోనకల్ వైవీ ఆనంద్ కుమార్, ఏఈ టి. మనోహర్, సబ్ ఇంజనీర్లు మండల విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గౌతంపుర్ మసీదే కౌసర్‌లో ప్రముఖులకు సన్మానం...

రుద్రంపూర్, మార్చి 17 ప్రభాతవార్త:

మండలంలోని గౌతంపుర్ మసీదే కౌసర్ వద్ద పవిత్ర షబే ఖదర్ సందర్భంగా తరావీహ్ నమాజ్ నిర్వహించారు. అనంతరం ప్రముఖులకు పూలమాలలు, శాలువాలతో ఘన సన్మానం నిర్వహించారు. మొహమ్మద్ రిజ్వి, రహ్మాతు హుస్సేన్ సాబ్, మొహమ్మద్ ఇబ్రహీం సాబ్, మొహమ్మద్ దిల్దార్ ఖాన్, మొహమ్మద్ అబ్దుల్ హనీ సాబ్, మొహమ్మద్ అబ్దుల్ బసీం, మొహమ్మద్ అబ్దుల్ ఫయాజ్, మొహమ్మద్ సయ్యద్ అక్రమ్, మొహమ్మద్



అబ్దుల్ ఫయాజ్, అబ్దుల్ జావీద్ మహ్మూద్ ను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫరీద్ యార్ పాల్గొన్నారు.

## "కాపర్తి"ని పరామర్శించిన కొత్వాల

**పాల్వంచ, మార్చి 17 ప్రభాతవార్త:** ఇటీవల అనారోగ్యంతో భాదపడుతున్న కాంగ్రెస్ నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కాపర్తి వెంకటాచారి ని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మంగళవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ ప్రశాంతి నగర్ లోని ఆయన స్వగృహంలో కలుసుకుని పరామర్శించారు. కాపర్తి ఆరోగ్య, చికిత్సలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం మహిళలకు రంజాన్ తోఫాలు అందజేత

పాల్వంచ టౌన్, మార్చి 17 ప్రభాతవార్త:

ముస్లిం సోదరులకు నియమనిష్టలతో ఉపవాస దీక్షలు చేసే పవిత్ర మాసం రంజాన్ మాసం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. టీఎన్ఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్ఆర్ఐ తాండ్ర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మంగళవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్వాల తో పాటు ఆయన సతీమణి 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా లను అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.... రంజాన్ నెలలో ఉపవాసంతో పాటు ప్రార్ధనలు, ఖురాన్ పఠనం, దాన ధర్మ కార్యక్రమాలు



నిర్వహిస్తారన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవులు ఐకమత్యంతో గడుపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఆర్ ట్రస్ట్ నాయకులు నరాటి ప్రసాద్, తాండ్ర రాము, ముస్లిం నాయకులు సయ్యద్ యాకుబ్, షేక్ ఖాజామియా, సయ్యద్ కరీముల్లా, షేక్ యాకుబ్, షేక్ మొయినుద్దీన్, షేక్ మహబూబ్, షేక్ నజీర్, సాదిక్, చిన్నపండు తదితరులు పాల్గొన్నారు.

## ఎకోక్లబ్, నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యకలాపాలపై నివేదిక

పాల్వంచ, మార్చి 17 ప్రభాతవార్త:

పాల్వంచలోని అనుబోస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన పి.ఎం.ఎస్.ఆర్.ఐ ఎకో క్లబ్ , నేషనల్ గ్రీన్ కార్ప్స్, విద్యార్థులలో పర్యావరణ బాధ్యతను ప్రోత్సహించడానికి అనేక పర్యావరణ అనుకూల, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాయి. సుస్థిర పద్ధతులను మరియు సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఖివ్యర్థాల నుండి సంపదఖి ప్రదర్శన, పేపర్ క్రాఫ్ట్, వస్త్ర సంచుల తయారీ, విత్తన ఉండల తయారీ, సలాడ్లు మరియు చిరుధాన్యాల వంటకాల తయారీ, మట్టి విగ్రహాల తయారీపై వర్క్‌షాప్‌లు వంటి కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు ఒక ప్రకృతి శిబిరంలో చురుకుగా పాల్గొన్నారు, ఇది వారికి జీవవైవిధ్యాన్ని మరియు సహజ వనరులను పరిరక్షి ంచడం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి సహాయపడింది. వ్యర్థాల విభజన, రీసైక్లింగ్ మరియు శాస్త్రీయ పద్ధతిలో పారవేసే పద్ధతుల గురించి






విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఈ క్లబ్ ఒక వ్యర్థాల నిర్వహణ కేంద్రానికి సందర్శనను కూడా ఏర్పాటు చేసింది. క్యాంపస్‌లో ఒక ఎకో బజార్ నిర్వహించబడింది, ఇక్కడ విద్యార్థులు పర్యావరణ అనుకూల ఉత్పత్తులను మరియు సుస్థిరతకు సంబంధించిన వినూత్న ఆలోచనలను ప్రదర్శించారు. అదనంగా, పర్యావరణ సవాళ్లకు వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి విద్యార్థులను ప్రోత్సహించడానికి ఒక హ్యాకథాన్ పోటీని నిర్వహించారు. ఈ కార్యకలాపాలు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాయి. విద్యార్థులను వారి దైనందిన జీవితంలో పర్యావరణ అనుకూల అలవాట్లను అలవర్చుకోవడానికి ప్రేరేపించాయి.

## బడ్జెట్‌లో మహాలక్ష్మి, పెన్షన్ల పెంపునకు నిధులు కేటాయించాలి

కొత్తగూడెం టౌన్, మార్చి 17 ప్రభాతవార్త:



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మహాలక్ష్మి ్మ పథకానికి, పెంచిన సామాజిక పెన్షన్లకు తక్షణమే నిధులు కేటాయించి ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని 16వ డివిజన్ కార్పొరేటర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మునిగడప పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన మహిళా సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెన్షన్లు రూ. 4,000 చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటికీ అమలు చేయకపోవడంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మహిళలకు నెలకు రూ. 2,500 ఇచ్చే మహాలక్ష్మి ్మ పథకం కూడా హామీగానే మిగిలిపోయిందని విమర్శించారు. ఏడేళ్లుగా కొత్త పెన్షన్లు మంజూరు కాక పేదలు ఎదురుచూస్తున్నారని, ఈ బడ్జెట్‌లోనే నిధులు కేటాయించి పేదలను ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## రంజాన్ తోఫాల పంపిణీ

కొత్తగూడెం టౌన్, మార్చి 17 ప్రభాతవార్త:



తాండ్ర నారాయణరావు ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు సౌజన్యంతో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 10, 15, 19, 28, 29వ డివిజన్లలో రంజాన్ తోఫాలను పంపిణీ చేయడం జరిగినది. రెండు లక్షల రూపాయల ఖర్చుతో ఈ తోఫాల సామాగ్రి కిట్లను తయారు చేయడం జరిగినది. ఈ తోఫాలను టిఎన్ఆర్ ట్రస్ట్ సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు తాండ్ర బుచ్చిబాబు, కొదుమూరి పుల్లారావు మాట్లాడుతూ... గత ఐదు సంవత్సరాల నుండి టిఎన్ఆర్ ట్రస్ట్ పది సేవా కార్యక్రమాలు చేపడుతుందని కొత్తగూడెం ప్రాంతంలో కరోనా టైం లో నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని. ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ 19వ డివిజన్ కార్పొరేటర్ స్వప్న 28వ డివిజన్ కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి ్మ 29వ డివిజన్ కార్పొరేటర్ సాగర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర యాదవ్ కాంగ్రెస్ నాయకులు ఆకునూరి కనకరాజు కొమరయ్య వెజ్జాల శ్రీనివాస్ టిఎన్ఆర్ ట్రస్ట్ సభ్యులు తాండ్ర నాగబాబు ఇనుగంటి రాము నరాటి ప్రసాద్ కొదుమూరి పుల్లారావు తాండ్ర బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రెండేళ్లు పూర్తయినా... హామీల అమలెక్కడ ?

– హామీలను నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్..

– తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత

అన్నపురెడ్డిపల్లి,మార్చి 17,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలని. భారతీయ జనతా పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు డిమాండ్ చేశారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయలోని అధికారులకు బిజెపి పార్టీ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు జుబ్బురు రమేష్ నాయకత్వంలో వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని.రైతు భరోసా,మహిళలకు ప్రతినెల 2 వేలు 5 వందలు రూపాయలు ఇస్తామని. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి. ఉద్యోగ నోటిఫికేషన్లతో ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మపలికి... కళ్యాణ లక్ష్మి ్మ.షాదీముబారక్ పథకాల కింద తులం బంగారం ఇస్తామని.వృద్ధులు వితంతువులు వికలాంగుల పింఛన్లను పెంచుతామని. కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని. 420 హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెక్కిందని. రేవంత్ రెడ్డి పాలనలో రెండేళ్లు పూర్తయినప్పటికీ హామీల అమల్లో నీరుగారుస్తోందని. బిజెపి నాయకులు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు జఠంగి కృష్ణ ,బాల కిరణ్ శర్మ,నాగళ్ళ నరసింహారావు, సైదులు, వెంకటేశ్వరరావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బొగ్గు గనుల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- కొత్తగూడెంలోనే డైరెక్టర్(పా) ఉండాలి
- సింగరేణి కార్మికుల ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 17:** సింగరేణి సంస్థ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ పై శ్రద్ధ పెట్టడం లేదని, సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) కొత్తగూడెం లోనే ఉండాలని, సింగరేణి కార్మికుల ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం మూడు నెలలకు స్ట్రక్చర్ సమావేశం రెండు నెలలకు డైరెక్టర్ (పా) తో ప్రత్యేక సమావేశం నిర్వహించాలి, ఇప్పటివరకు అతిగతి లేదన్నారు. ఏండ్ల తరబడి సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. ప్రధాన సమస్యలపై యాజమాన్యం స్పందించినప్పటికీ పరిష్కార మార్గం లేదన్నారు. ప్రధానంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్ కు స్వాగతం పలుకుతున్నామని , కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుతోపాటు కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అన్ని ఏరియాలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. తక్షణమే మెడికల్ బోర్డు పెట్టాలని డిమాండ్ చేశారు, రాజకీయ జోక్యం వల్లనే సింగరేణి




సంస్థలో నష్టం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికుల సమస్యలపై ప్రత్యేక చొరవ చూపాల అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే యాబై ఒక వేల కోట్లను వెంటనే సింగరేణి సంస్థకు అందజేయాలన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం ఈనెల 18 నుంచి సేవ్ సింగరేణి పేరుతో జాతా కార్యక్రమాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు.ఈ నెల 30న కొత్తగూడెంలో హెడ్ ఆఫీస్ వద్ద ప్రధాన డిమాండ్లపై ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని యాజమాన్యం స్పందించకుంటే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె నోటీసును అందజేస్తామని అన్నారు. మణుగూరు ఏరియా పీకేసీ డిప్ సైడ్ బ్లాక్ సింగరేణికే కేటాయించాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మణుగూరు ఏరియా లో సింగరేణి కాలరీ స్ వర్కర్స్ యూనియన్( ఏఐటీయూసీ) గుర్తింపు కార్మిక సంఘం కేంద్ర కమిటీ పిలుపుమేరకు అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ల వద్ద అధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మేకల ఈశ్వర్ రావు, వైస్ ప్రెసిడెంట్, ఎం.వి.రాం నర్సయ్య, ఆఫీస్ బేరర్ లు ఆవుల నాగరాజు, ఆధర్ల సురేందర్, గోలి గంగాధర్ రావు, బి సురేందర్ రావు, ఎస్.కుమారస్వామి, మణుగూరు పట్టణ సిపిఐ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, తోట రమేష్ లు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు క్యాలెండర్లు పంపిణీ పట్ల హర్షం

**- మణుగూరు ఏరియా ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 17:**



పరాభవనామ సంవత్సర ఉగాది పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ఏరియా సింగరేణి కార్మికులకు 2026 సంవత్సరపు సింగరేణి క్యాలెండర్ పంపిణీ చేస్తుండడం పట్ల మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మంగళవారం విలేకరుల తో మాట్లాడారు. విధుల పట్ల అంకిత భావం, సింగరేణి సంస్థ పై అపారమైన అనుభవం, సంస్థ పై గౌరవం, వృత్తినే దైవంగా భావించే అత్యుత్తమ క్రమశిక్షణ గల నీతి, నిజాయతీ, పట్టుదల కలిగిన సీనియర్ ఐ ఏ ఎస్ అధికారి డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి సింగరేణి సంస్థకు చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రావడం అభినందనీయని అన్నారు. మణుగూరు ఏరియా టి బి జి కె యస్ తరుపున సింగరేణి చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కె దుమ్ముగూడెంలో వైద్య శిబిరం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కే దుమ్ముగూడెం గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ సుభాష్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు గ్రామంలో కిడ్నీ వ్యాధి ఉన్న బాధితుల దృష్ట్యా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ క్యాంపులో కిడ్నీ వ్యాధిగ్రస్తులను పరీక్షించి వారి ప్రస్తుత మరియు పూర్వ ఆరోగ్య చరిత్ర( హిస్టరీ) తెలుసుకొని తగు జాగ్రత్తలు పాటించాల్సిందిగా వైద్యాధికారి సూచించారు ముఖ్యంగా నొప్పి మరియు గ్యాస్ కి సంబంధించి ఇతర సాధారణ సమస్యలకు సంబంధించి దీర్ఘకాలం మందులు వాడకూడదని మద్యపానం ధూమపానం లాంటి అలవాట్ల కు దూరంగా ఉండమని ఆయన తెలిపారు బిపి షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులుకు కు సంబంధించిన చికిత్స క్రమంగా తీసుకోవాలని నిర్లక్ష్యం చేయవద్దని సరైన



నిద్ర కూడా కిడ్నీ ఆరోగ్యానికి అవసరమని హెల్త్ ఎడ్యుకేషన్ ఇచ్చారు ఈ వైద్య శిబిరంలో జ్వర పీడితులకు రక్త పరీక్షలు చేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నరియం రాజమ్మ కార్యదర్శి రోహిణి పలువురు వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎన్నారై సైదులు మృతి

**మధిర మార్చి 17 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ఇల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు విశ్రాంత ప్రొఫెసర్ ఎన్నారై సైదులు (75) మంగళవారం సాయంత్రం మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ నాయకులు కర్నాటి రామారావు సంగయ్య డేవిడ్ అద్దంకి రవికుమార్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు కుటుంబానికి సంతపాన్ని ప్రకటించారు.

# పర్ణశాలలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలో



2026 27 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామపంచాయతీ సాధారణ నిధులు రూ 8.50.000 లు చేపట్టబోవు పలు అభివృద్ధి పనులకు పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్ బాబు మంగళవారం ప్రారంభించారు పర్ణశాలలో జరగనున్న సీతారాముల కళ్యాణం పురస్కరించుకొని భక్తులకు పర్ణశాల గ్రామస్తులకు త్రాగు నీటి యద్దడి తలెత్తకుండా 3.5 లక్షల రూపాయల తో గ్రామ పంచాయతీ కార్యలయం నుండి ట్యాంక్ వరకు పైపు లైను పనులను శంకుస్థాపన చేసి సర్పంచ్ ప్రారంభించారు వేసవికాలం నీటి ఎద్దడిని అధిగమించేందుకు ముసలిమడుగు కనితి వారి గుంపు, సీతానగరం జయంతి కాలనీ, సీతానగరం తెల్లం వారి గుంపు, లక్ష్మీ నరసింహారావుపేట వ్యవసాయ



పొలాల వద్ద, పెద్ద బండి రేవు గ్రామం దబ్బా బాబురావు ఇంటి వద్ద చేతి పంపు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ వాగే ఖాదర్ బాబు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రం కలిగిన పర్ణశాలకి వేలాదిమంది భక్తులు అనేక ప్రాంతాల నుండి వస్తున్నందున నీటి సమస్య తలెత్తకుండా గ్రామపంచాయతీ నిధులు కేటాయించి ప్రత్యామ్నా య త్రాగునీటి ఏర్పాట్లు చేపడుతున్నట్లు గ్రామాలలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాగే శ్రీధర్ వార్డు సభ్యులు సిహెచ్ మిత్ర కురుసం ముత్యాలక్క పూనెం కవిత మట్ట సమ్మక్క జోగా వెంకటరమణ( బుజ్జి) మాజీ ఉపసర్పంచ్ సోయం నరసింహారావు నాయకులు గోసంగి కిరణ్ అప్పన సుధాకర్ సోయం పెద్ద నరసింహారావు పూనం నరసింహారావు పూనెం గోపాలకృష్ణ దబ్బా బాబురావు కొప్పుల నారాయణ ఈటె చిన్న శ్రీను మాజీ వార్డు సభ్యులు కొప్పుల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సోదరులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్ల పంపిణీ

– ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు

**బోనకల్, ప్రభాతవార్త :** మండల కేంద్రం రైతు వేదిక నందు తెలంగాణ ప్రభుత్వం రైతు సోదరులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా యాంత్రికరణ పరికరాలను మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు చేతుల మీదుగా అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం రైతు సోదరులకు అవసరమైన యాంత్రికరణ పరికరాలను రైతు సోదరుల అవసరాల మేరకు అందజేస్తుందని ఈ అవకాశాన్ని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరినారు ఈ పథకానికి నిధులు కేటాయిస్తున్నటువంటి ఆర్థిక శాఖ మంత్రివర్యులు మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క కి ఆయన కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు బోనకల్ గ్రామ సర్పంచ్ భానోత్ జ్యోతి ఉప సర్పంచ్ బానోతు కొండ వ్యవసాయ శాఖ ఏడి బోనకల్ మండల ఏవో మరియు ఏఈవోలు బోనకల్ మండల రైతు సోదరులు మొదలైన వారు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి: బిజెపి డిమాండ్

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు 420హామీలతో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని దుమ్ముగూడెం మండల బిజెపి అధ్యక్షుడు కంద్రపు త్రినాధ్ రెడ్డి ఆరోపించారు దుమ్ముగూడెం మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దారు మామిడి అశోక్ కుమార్ కు మంగళవారం ఒక వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా త్రినాద్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతు భరోసా ఇస్తామని రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేస్తామని ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లను పెంచుతామని మహిళలకు రూ 2500 ఇస్తామని కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకం కింద తులం బంగారం ఇస్తామని ఇలా 420 హామీలతో అధికారంలోకి వచ్చింద నీ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ హామీలను అమలుపరచడంలో పూర్తిగా విఫలమైందని ఆయన దియబట్టారు రెండు లక్షల రుణమాఫీ కోసం, రైతు భరోసా కోసం లక్షలాది మంది రైతులు ఎదురుచూసి ఎదురుచూసి కళ్ళు కాయల కాచాయే తప్ప రేవంత్ రెడ్డి హృదయం ఏమాత్రం కరగడం లేదనీ ఆరోపించారు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని కేవలం



కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని బిల్లుల కోసం పర్సంటేజ్ అడుగుతున్నారని ఇప్పటికే అనేక ఆరోపణలు వస్తున్నాయన్నారు ఏ పథకంలోనైనా నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదనీ అదేవిధంగా ప్రభుత్వ పాలన కూడా గాడి తప్పిందని ప్రజలు తమకు కావలసిన ధ్రువ పత్రాలను పొందడానికి నెలల తరబడి ఎదురుచూడవలసి వస్తుందని ఆయన ఆరోపించారు ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుందవరపు పవన్ మండల ఉపాధ్యక్షుడు కాగితాల త్రినాథ్ రెడ్డి మండల సెక్రెటరీ దేగల సురేష్ కుంజా సమత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన పెంపు అత్యంత అవసరం

**- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**



**కొత్తగూడెం, మార్చి 17 ప్రభాతవార్త:** అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఐడిఓసి కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అవగాహన సమావేశం నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. ఈ సమావేశంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ, న్యాయబద్ధమైన సేవలు, సరైన ధరలకు వస్తువులు అందే విధానాలపై విస్తృతంగా చర్చించారు. మార్చి 15న నిర్వహించే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం వినియోగదారుల హక్కుల పరిరక్షణ, న్యాయబద్ధమైన సేవలు, సరైన ధరలకు వస్తువులు అందే విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించడం అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలన ప్రజలలో చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువు లేదా సేవకు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, అందులో ఉన్న వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ఏవైనా లోపాలు, నాణ్యత సమస్యలు లేదా మోసపూరిత ఘటనలు ఎదురైనప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండటం ద్వారా మాత్రమే సురక్షితమైన కొనుగోలు సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు బాధ్యతాయుత వినియోగదారులుగా మారి, తమ హక్కులను కాపాడుకోవాలని, అలాగే ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు తన హక్కులను తెలుసుకొని, బాధ్యతాయుతంగా వస్తువులు మరియు సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మోసపూరిత లావాదేవీలను నివారించేందుకు వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు చేసే ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవడం తప్పనిసరి అని తెలిపారు. వినియోగదారులు ఎదుర్కొనే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా తగిన న్యాయం పొందవచ్చని, వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండటం ద్వారా సురక్షితమైన కొనుగోలు సాధ్యమవుతుందని అన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాపకొల్లు శివాలయం, మైసమ్మ తల్లి ఆలయాల హుండీల లెక్కింపు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 17:** మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో కొలువుదీరి ఉన్న కాకతీయుల కాలం నాటి చరిత్ర కలిగిన శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయం మరియు కోట మైసమ్మ తల్లి ఆలయాల్లో దేవాదాయ శాఖ ఈవో శేషయ్య ఆధ్వర్యంలో మంగళవారం హుండీల్లో కానుకల లెక్కింపు జరిగింది. శివాలయంలో 74 వేల 115 రూపాయలు, మైసమ్మ తల్లి ఆలయంలో 12 వేల 016 రూపాయలు భక్తులు కానుకగా సమర్పించారు. లెక్కింపు కార్యక్రమంలో ఈవోతో పాటు గ్రామపంచాయతీ సర్పంచ్ బాదావత్ రాంబాబు, ఉప సర్పంచ్ తోట రామారావు, ఆలయ అర్చకులు మధుకుమార్ శర్మ, సిబ్బంది శ్రీనివాసరావు ఉన్నారు.

# సీనియారిటీ క్రమంలోనే పారదర్శకంగా గ్యాస్ అందజేయాలి...

- నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు
- సూర్య గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్

**కొత్తగూడెం, మార్చి 17 ప్రభాతవార్త:**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి డి.వేణుగోపాల్ మంగళవారం సుజాతనగర్‌లోని ఎంఎస్ సూర్య గ్యాస్ ఏజెన్సీ గోదాం, కార్యాలయంను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాంలో ఉన్న ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, బుకింగ్, పంపిణీ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. తనిఖీ అనంతరం ఆయన మాట్లాడుతూ... వినియోగదారులకు ఎల్పీజీ రీఫిల్ సిలిండర్లను సీనియారిటీ క్రమంలోనే పారదర్శకంగా అందజేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరగకూడదని, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో గ్యాస్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. గ్యాస్ సరఫరాలో ఆలస్యం, అక్రమాలు, ఫిర్యాదులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో సంబంధిత విభాగాల అధికారులు, ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.